fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

26-2-2024 సోమవారం
సంపుటి: 30 సంచిక: 26
పేజీలు: 10+4 వెల: 6.50

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

epaper.vaartha.com

WWW.VAARTHA.COM



ఆదివారం అరేబియా సముద్రం అడుగున ద్వారక వద్ద ప్రత్యేక పూజలు చేసిన ప్రధాని మోడీ

## సముద్ర గర్భంలో మోడీ ప్రత్యేక పూజలు

నీటి అడుగున ద్వారక వద్ద సంపూర్ణమైన భక్తి అనుభూతిని పొందా: ప్రధాని

అరేబియా సముద్రంలో 300 అడుగుల లోతుకు మోడీ డైవింగ్

2లో

## గొర్రెల గోల్‌మాల్‌పై సిబిఐ దర్యాప్తు?

### కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా ప్రకటనతో ప్రకంపనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల పంపిణీ పథకం నిధుల గోల్‌మాల్ కొత్త మలుపు తిరిగింది. ఇప్పటి వరకు రెండు కోట్ల 10 లక్షల రూపాయల నిధుల గోల్‌మాల్ వెలుగు చూడగా దీనిపై ఎసిబి విచారిస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో కాగ్ నివేదికలో కూడా గొర్రెల పంపిణీ పథకంలో భారీగా నిధులు పక్కదారి పట్టాయని వెల్లడి కావడంతో మొత్తం వ్యవహారంపై ఏసీబి విచారణ చేపట్టింది. తెలంగాణ గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన కుంభకోణంపై కేంద్రం

>>2

## నేటి విచారణకు రాలేను

లిక్కర్ స్కాంలో సిబిఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

7లో

## రాష్ట్రానికి మళ్లీ అగ్రనేతల క్యూ!



### రేపు ప్రియాంక, 4న అమిత్‌షా రాక

### ఎంపి సీట్ల కసరత్తులో కాంగ్రెస్, బిజెపి

### నేడో, రేపో అభ్యర్థుల ఖరారు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** త్వరలో జరగబోయే 2024 లోక్‌సభ ఎన్నికల తేదీల ఖరారుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. లోక్‌సభ,పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ సర్వం సిద్ద చేసుకుంటోంది. మార్చి 2వ లేదా 3వ వారంలో పోలింగ్ తేదీలను ప్రకటించనుంది.ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా రాజకీయ పార్టీలుసన్నద్ధమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోఅధికారపక్ష,విపక్షాలు ఏకంగా అభ్యర్థులను ప్రకటించేస్తున్నాయి కూడా. తెలంగాణలో కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పోటా పోటీగా అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తును చేస్తున్నాయి. అసెంబ్లీఎన్నికల్లో ఓటమి దిగాలుతో ఉన్న బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల సన్నాహాక సమావేశాలలోనే మునిగిపోయింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాత్రం లోక్‌సభ ఎన్నికలకు సర్వం సిద్దం చేసుకుంది. అభ్యర్థుల వేటలో పడింది. బలమైన అభ్యర్థులను దింపేందుకు ఆచి తూచి అడుగులు వేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపుపై ధీమాతో ఉంది. అంతర్గత సర్వేలు చేయించుకుంటోంది.లోక్‌సభ ఎన్నికల కోసం వార్ రూమ్‌ను ఏర్పాటు చేసుకుంది. ఆశావాహుల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు తుది జాబితా రూపకల్పనకు కసరత్తు కూడా

>>7

## సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా

10.5 మె.వా సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి

7లో






# దేశంలోనే అత్యంత పొడవైన 'సుదర్శన సేతు'

## ద్వారకలో తీగలవంతెన ప్రారంభించిన ప్రధాని మోడీ



**ద్వారక, ఫిబ్రవరి 25:** దేశంలోనే అత్యంత పొడవయిన తీగల వంతెనను ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్‌లోని ద్వారకలో ప్రారంభించారు. 2.3 కిలోమీటర్ల పొడవున్న దీనికి సుదర్శన్‌సేతు అని పేరుపెట్టారు. ఇది ఓఖా ప్రాంతాన్ని బెట్ ద్వారకతో అనుసంధానిస్తుంది.ఆ ద్వారకాధీశ్ ఆలయ సందర్శనకు వచ్చే యాత్రీకులకు ఇది చాలాప్రయోజనకరంగా ఉంటుంది.ఆ మొత్తం 979 కోట్ల వ్యయంతో దీనిని నిరిమంచారు. 2017 అక్టోబరులో మోడీ ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపనచేసారు. మొత్తం 27.20 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసల్లో నిరిమంచిన ఈ బ్రిడ్జిపై 2.5 మీటర్ల వెడల్పు ఉన్న ఫుట్‌పాత్‌కూడా ఉంది. ద్వారక పట్టణానికి ఓఖా పోర్టు దాదాపు 30 కిలోమీటర్లదూరంలో ఉంది. ఇక్కడి బెట్ ద్వారక దీవిలో ఉన్న ద్వారకాధీశ్ ఆలయంలోప్రధాని పూజలుచేసారు.

**ఐదుఎయిమ్స్ ప్రారంభించినమోడీ**

దేశవ్యాప్తంగా ఒకేరోజు ఐదు అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థ ఆసుపత్రులను ప్రధానమంత్రి మోడీ జాతికి అంకితంచేసారు. ఇందులోభాగంగానే గుజరాత్‌లోని రాజ్‌కోట్; పంజాబ్‌లోని బఠిండా, ఉత్తరప్రదేశ్‌లోనిరాయ్‌బరేలీ, పశ్చిమబెంగాల్‌లోని కల్యాణి, ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి పట్టణాల్లో ఎయిమ్స్‌ను వర్చువల్‌గాప్రధానిప్రారంభించారు. స్వాతంత్య్రం వచ్చాక 50 ఏళ్లవరకూ దేశంలో ఒకే ఒక్క ఎయిమ్స్ ఉండేదని, అదికూడా ఢిల్లీలోనేని ఏడు ఎయిమ్స్‌కు మాత్రమే ఆమోదం వచ్చిందని కాని అవిపూర్తికాలేదని, ఈరోజు ఏడు కొత్తఎయిమ్స్‌కు ప్రారంభోత్సవం శంకుస్థాపనలుజరిగాయన్నారు. దేశాన్ని శరవేగంగా అభివృద్ధిచేస్తున్నామని చెప్పేందుకు ఇదే నిదర్శనమన్నారు.

### నీటి అడుగున ద్వారక వద్ద సంపూర్ణమైన భక్తి అనుభూతిని పొందా: ప్రధాని

### అరేబియా సముద్రంలో 300 అడుగుల లోతుకు మోడీ డైవింగ్

# సముద్ర గర్భంలో మోడీ ప్రత్యేక పూజలు

**ద్వారకా, ఫిబ్రవరి 25:** పురాతన ఆధ్యాత్మిక నగరం ద్వారకాను వీక్షించేందుకు ప్రధాని మోడీ స్కూబా డైవింగ్ చేశారు. సముద్ర గర్భాన నిక్షిప్తమైన ఆ మహానగరాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కొన్ని నెలల వ్యవధిలోనే అరేబియా సముద్రంలో ప్రధాని మోడీ మరోసారి డైవింగ్ చేశారు. ఆయన ఆదివారం హిందువుల పురాతన ఆధ్యాత్మిక నగరమైన ద్వారక వద్ద ప్రార్థనలు నిర్వహించారు.ఇందుకోసం ఆయన స్కూబా డైవింగ్ ద్వారా సముద్రజలాల్లోకి వెళ్లారు. ఒకప్పుడు శ్రీకృష్ణుడు ఈ నగరాన్ని పరిపాలించినట్లు హిందువులు బలంగా విశ్వసిస్తారు. బెట్ ద్వారకా ద్వీపం వద్ద ప్రధాని ఆదివారం స్కూబా డైవింగ్ చేశారు. ఇందుకు అవసరమైన పరికరాలను ధరించారు.అనంతరం నీటిలో దిగి పురాతననగరం అవశేషాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.తన అనుభవాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. 'సముద్ర గర్భాన ఉన్న ద్వారకలో పూజలు చేయడం ఒ దివ్యానుభవం. పురాతన యుగాల్లోని కాలాతీత భక్తికి అనుసంధానమైనట్లు అనుభూతిని పొందాను. శ్రీకృష్ణుడు అందరినీ ఆశీర్వదిస్తారు' అని పోస్టులో పేర్కొన్నారు. దీనికి ఆచిత్రాలను జతచేశారు. ప్రధాని కొన్ని నెలల క్రితం లక్షద్వీప్ వద్ద స్కూబా డైవింగ్ చేసిన విషయం విదితమే. భారత్‌లోని సప్త మోక్షదాయక నగరాల్లో ద్వారక ఒకటిగా సంప్రదాయం చెబుతోంది.పశ్చిమ సముద్రతీరంలో సౌరాష్ట్ర (నేటి గుజరాత్)లో ద్వారకా పట్టణముంది. దాన్ని 'ద్వారావతి' అనే పేరుతోనూ వ్యవహరించేవారు.అనేక ద్వారాలు ఉండటం వల్ల ఈపేరు వచ్చాయని భావిస్తున్నారు. ద్వారకలో నందన, చైత్రరథ, మిశ్రక,వైభ్రాజ అనే 4ఉద్యానవనాలుండేవి. వైష్ణవ సంప్రదాయంలోని 108 దివ్య దేశాల్లో ఇది ఒకటి. మహాభారతం సభా,శాంతి పర్వాల్లో ద్వారకను గురించి అనేక విషయాల ప్రస్తావన ఉంది. జరాసంధుడు అనే రాక్షసుడి దాడుల నుంచి రక్షణపొందేందుకు సురక్షితమైనప్రాంతం కావాలన్న శ్రీకృష్ణుడి కోరికపై విశ్వకర్మ ద్వారకను నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ సుందర నగరం అరేబియా సముద్రంలో మునగడంతో భక్తులెవరూ అక్కడికి వెళ్లలేకపోతున్నారు. ఈ ప్రాచీన నగరాన్నిభక్తులు వీక్షించేందుకు వీలుగా గుజరాత్ ప్రభుత్వం జలాంతర్గామి సేవలను ప్రారంభించింది. ఇందుకోసం ముంబయికి చెందిన ప్రభుత్వరంగ నౌకానిర్మాణ సంస్థ మజగావ్ డాక్ యార్డ్‌తో ఇటీవలఒప్పందం కుదుర్చుకుంది. ఈజలాంతర్గామికి 24మంది యాత్రికులను తీసుకెళ్లేసామర్థ్యంఉంది. పర్యాటకులతోపాటు ఇద్దరుపైలట్లు, ఇద్దరుడైవర్లు, టెక్నీషియన్, గైడ్ కూడాఉంటారు. ఇదిభక్తులను అరేబియా సముద్రంలో 300 అడుగుల దిగువకుతీసుకెళ్తుంది. అక్కడినుంచి పురాతన నగర శిథిలాలతోపాటు అరుదైన సముద్రజీవాలను చూడగలరు.

# రుణ మాఫీకై ఆర్బీఐతో చర్చలు

## ఎఫ్‌ఆర్‌బిఎంలో లేకుండా యత్నం

## వచ్చే నెలలో మాఫీకి ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రైతుల తీసుకున్న వ్యవసాయ రుణాలను త్వరితగతిన మాఫీ చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చర్చలు జరుపుతోంది. ప్రధానంగా రుణ మాఫీ నిమిత్తం బ్యాంకుల వద్ద తీసుకునే అప్పుల మొత్తం ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఆర్‌బిఎం) పరిధిలో రాకుండా ఉండేందుకు రిజర్వ్ బ్యాంకుతో చర్చలు జరుపుతోంది. రుణ మాఫీ నిమిత్తం బ్యాంకుల్లో తీసుకునే అప్పుల ప్రభావం వార్షిక బడ్జెట్‌పై పడకుండా ఉండేలా చూసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో పంట రుణాల మాఫీకి అవసరమైన నిధులను సమకూర్చుకునేందుకు ఇప్పటికే బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపింది. రుణ మాఫీకి అయ్యే మొత్తం సొమ్మును అప్పులుగా ఇచ్చేందుకు బ్యాంకులు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకూ ఉన్న ఉన్న రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మార్చి నెల మొదటి లేదా రెండో వారం నుండి ఈ ప్రక్రియను ప్రారంభించనుంది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ లోపుగానే పంట రుణాల మాఫీ ప్రక్రియను చేపట్టనుంది. ఇందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా బ్యాంకుల వద్ద అప్పులు తీసుకుని వాటితో రైతుల పంటల రుణాల మాఫీ చేసే దిశగా రిజర్వ్ బ్యాంకకు ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ విధంగా తీసుకునే అప్పుల నిమిత్తం బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వమే హామీగా ఉండనుంది. కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల్లో తీసుకొచ్చిన రుణాలనువాయిదాల పద్దతిలో తిరిగి చెల్లించనుంది. ఈవిధంగా తెచ్చినమొత్తం అప్పులను ఒకేసారి కాకుండా దఫదఫాలుగా బ్యాంకులకు ప్రత్యేక కార్పొరేషన్ తిరిగి జమ చేయనుంది. ఈ విధంగా రైతులకు మాఫీ చేయాల్సిన వ్యవసాయ రుణాలు 25 వేల కోట్ల రూపాయలు అయితే దీన్ని 50 నెలల పాటు నెలకు 500 కోట్ల రూపాయల వడ్డీతో కలిపి దాదాపు 575 కోట్ల రూపాయల వరకూ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతోంది.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:25/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 715256
2nd Prize Rs.7000/- 99360
3rd Prize Rs.3500/-
23623 39682 42511 49110 65376
65405 69234 85227 87750 94447
4th Prize Rs.200/-
1481 1605 1795 2497 2688 4632 5971
7378 8328 8789
5th Prize Rs.100/-
1998 2997 3923 4637 5275 7303 7402
7586 8006 8127
6th Prize Rs.50/-
0252 1581 2594 4731 6014 7421 9108
0349 1666 2709 4788 6017 7584 9242
0383 1699 2734 4817 6041 7664 9338
0540 1757 2825 4955 6148 7982 9605
0637 2094 2875 5134 6330 8194 9654
0710 2134 2961 5164 6473 8278 9711
0972 2144 3012 5336 6508 8371 9713
0988 2243 3193 5477 6564 8416 9895
1009 2253 3587 5478 6722 8503 9913
1014 2348 3887 5558 6840 8583 9969
1112 2380 4029 5668 6983 8625
1228 2417 4141 5847 7121 8795
1258 2498 4392 5853 7135 8818
1281 2551 4529 5880 7302 8975
1401 2577 4721 5946 7394 9066

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 813773
2nd Prize Rs.7000/- 17592
3rd Prize Rs.3500/-
04099 04594 13033 26395 35545
36121 42887 52830 82741 95220
4th Prize Rs.200/-
0089 1138 3148 3328 4600 5169 6035
6213 7602 9369
5th Prize Rs.100/-
0719 2379 4254 4463 4479 5855 6450
7436 8820 9969
6th Prize Rs.50/-
0032 1701 2907 4381 5939 7677 8807
0057 1775 3045 4423 6154 7704 9217
0335 1806 3194 4573 6163 7820 9232
0374 1909 3325 4701 6505 7965 9310
0432 1920 3385 4773 6589 8039 9374
0746 2073 3409 4806 6737 8196 9489
0960 2168 3621 4878 6753 8247 9611
1008 2423 3714 5003 6764 8248 9685
1077 2483 3735 5067 6788 8328 9697
1245 2492 3754 5164 6862 8504 9921
1378 2595 3768 5209 7148 8588
1435 2677 3909 5222 7311 8631
1598 2710 4119 5552 7356 8659
1631 2719 4276 5776 7411 8717
1676 2777 4316 5814 7578 8720

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:25/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 445497
2nd Prize Rs.7000/- 58651
3rd Prize Rs.3500/-
15956 21579 25438 42121 43097
72159 80891 92571 95638 99038
4th Prize Rs.200/-
0197 1330 1612 2354 4630 5814 8364
8394 8811 9726
5th Prize Rs.100/-
0638 1772 2519 4948 5733 5897 6283
7236 7734 9632
6th Prize Rs.50/-
0053 1564 2913 4306 5929 7305 9020
0202 1715 2915 4360 6087 7322 9141
0276 1796 3027 4364 6125 7607 9295
0293 1852 3056 4551 6192 7610 9380
0369 2135 3061 4649 6331 7685 9418
0475 2246 3102 4776 6483 7686 9447
0687 2316 3110 4856 6495 7804 9582
0918 2378 3184 4981 6515 7842 9757
1178 2395 3338 5212 6538 8001 9877
1200 2436 3428 5272 6638 8197 9909
1207 2462 3451 5440 6704 8382
1426 2569 3513 5441 6956 8414
1443 2598 3515 5588 7071 8604
1533 2690 3865 5798 7119 8646
1548 2691 3923 5873 7229 8954

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 264599
2nd Prize Rs.7000/- 07472
3rd Prize Rs.3500/-
01816 03607 09754 25206 32660
44368 48014 93908 96639 98784
4th Prize Rs.200/-
2263 2989 3314 5022 6586 7331 7350
7483 9525 9839
5th Prize Rs.100/-
0697 1251 1722 1830 2159 3555 6308
7097 9538 9625
6th Prize Rs.50/-
0006 2034 3878 4729 5920 7176 9093
0047 2136 3900 4732 5995 7304 9124
0223 2243 3938 4901 6052 7337 9191
0291 2437 4031 4957 6202 7772 9259
0300 2496 4195 5088 6335 8128 9288
0336 2575 4234 5242 6377 8136 9584
0705 2691 4244 5285 6385 8163 9610
0732 3326 4267 5410 6480 8260 9876
0930 3359 4325 5436 6572 8559 9893
1109 3398 4401 5439 6619 8611 9980
1138 3532 4435 5625 7001 8613
1150 3553 4447 5644 7054 8689
1545 3643 4495 5685 7121 8828
1870 3764 4573 5807 7145 8869
2018 3831 4589 5916 7167 8880

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:25/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 571965
2nd Prize Rs.7000/- 41377
3rd Prize Rs.3500/-
03185 06362 22616 28977 57590
58599 68466 71978 89198 92958
4th Prize Rs.200/-
1658 3495 4680 5140 6804 6813 7017
8366 8942 9877
5th Prize Rs.100/-
0196 0416 1309 1826 2288 3324 9164
9380 9450 9825
6th Prize Rs.50/-
0138 1823 2703 3991 5380 7972 9074
0252 1879 2840 4082 5391 8028 9200
0346 1892 2859 4150 5435 8065 9419
0348 1904 2921 4210 5752 8092 9671
0353 2025 2950 4352 6150 8174 9673
0411 2026 3066 4385 6197 8198 9693
0449 2184 3126 4418 6436 8271 9695
0593 2188 3344 4594 6650 8297 9802
0649 2202 3361 4643 6738 8390 9948
0698 2339 3417 4711 6821 8644 9998
0727 2370 3514 4742 7495 8679
1096 2415 3553 4926 7521 8785
1174 2577 3636 4998 7577 8930
1317 2581 3793 5270 7771 9008
1371 2676 3899 5325 7888 9047

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 135499
2nd Prize Rs.7000/- 48542
3rd Prize Rs.3500/-
11247 33138 40432 41052 48521
54672 63476 76743 88319 94418
4th Prize Rs.200/-
0348 1820 2098 2184 2359 3211 5019
5078 6781 8481
5th Prize Rs.100/-
0022 0151 1220 2383 3228 3564 4228
7116 7735 8903
6th Prize Rs.50/-
0068 1201 2416 4132 5771 6754 8448
0126 1283 2540 4316 5798 6804 8700
0212 1586 2558 4449 5820 7010 8961
0227 1665 2582 4465 5850 7077 9105
0266 1707 2688 4800 5969 7082 9135
0388 1735 2769 5085 6016 7156 9248
0423 1773 2928 5238 6100 7307 9439
0448 1926 2939 5267 6150 7404 9465
0602 1965 2994 5403 6226 7571 9946
0627 2078 3056 5453 6350 7623 9975
0769 2130 3077 5460 6364 7658
0856 2167 3290 5547 6551 7856
0878 2227 3489 5557 6636 7989
0901 2307 3672 5654 6669 8024
1028 2412 3990 5742 6696 8350

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:25/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 354327
2nd Prize Rs.7000/- 79957
3rd Prize Rs.3500/-
16239 27970 39084 39426 47169
49979 56974 58315 62062 79781
4th Prize Rs.200/-
2595 3945 4708 5664 6212 7095 8140
8277 8737 9844
5th Prize Rs.100/-
0915 3492 4388 4616 5372 6036 6939
7741 9522 9759
6th Prize Rs.50/-
0042 0953 2302 3924 5844 7526 9554
0082 1078 2477 4010 5866 7554 9565
0110 1288 2536 4213 5958 7673 9596
0166 1303 2708 4387 6078 7912 9598
0209 1401 3012 4753 6140 8107 9657
0284 1554 3114 4784 6173 8209 9835
0295 1565 3177 4977 6386 8470 9886
0338 1594 3313 5079 6441 8618 9898
0364 1713 3425 5155 6668 8696 9939
0369 1741 3518 5444 6783 8893 9958
0384 1757 3528 5457 7028 8955
0505 1873 3574 5642 7223 9077
0705 2085 3658 5751 7305 9315
0768 2109 3693 5776 7404 9488
0937 2284 3739 5828 7485 9537

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 965854
2nd Prize Rs.7000/- 53663
3rd Prize Rs.3500/-
10129 12955 15395 18835 33614
39860 51473 61238 70123 70227
4th Prize Rs.200/-
0066 4779 5041 6113 6596 7974 8492
9489 9608 9881
5th Prize Rs.100/-
1562 2027 2845 2883 3468 3755 4448
7156 7650 8346
6th Prize Rs.50/-
0007 1799 3296 4734 6127 7316 8259
0108 1804 3483 4833 6135 7327 8374
0200 1980 3575 4922 6241 7463 8635
0234 2145 3643 5080 6260 7477 8715
0250 2149 3652 5090 6309 7493 9359
0614 2294 3685 5104 6355 7552 9406
1282 2677 3849 5342 6367 7608 9481
1376 2960 4098 5426 6674 7717 9516
1398 2974 4122 5502 6685 7774 9672
1446 2991 4148 5592 6695 7786 9679
1467 3135 4434 5731 6725 7822
1581 3150 4437 5871 6763 7952
1609 3165 4456 5897 7030 8103
1715 3206 4489 5900 7097 8162
1775 3215 4596 6107 7312 8240

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:25/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 658985
2nd Prize Rs.7000/- 27897
3rd Prize Rs.3500/-
10003 12003 15068 36470 40170
52480 53432 57194 70668 78291
4th Prize Rs.200/-
1035 1626 1782 2434 3595 3961 4444
7959 7971 9258
5th Prize Rs.100/-
0619 3414 5838 6627 8121 8514 8602
8634 8678 9694
6th Prize Rs.50/-
0192 1934 3546 6110 7323 8490 9215
0328 2009 3601 6210 7433 8531 9286
0454 2098 3659 6247 7581 8547 9347
0734 2405 3830 6298 7912 8548 9449
0755 2536 4333 6301 7939 8578 9472
0828 2760 4580 6325 7949 8676 9541
0880 2802 4603 6356 7997 8732 9636
0905 2821 4664 6479 8015 8743 9754
1040 2856 4720 6503 8027 8854 9824
1353 2884 5023 6509 8067 8886 9937
1446 2994 5103 6656 8081 8898
1819 3003 5425 6817 8176 8963
1849 3020 5723 7024 8207 9033
1868 3218 5910 7104 8247 9089
1873 3457 6008 7306 8294 9096

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 934598
2nd Prize Rs.7000/- 56285
3rd Prize Rs.3500/-
13254 20027 35126 49358 63301
70816 73401 89940 92383 98000
4th Prize Rs.200/-
0066 0347 0875 0915 1324 2138 3141
3733 7396 7608
5th Prize Rs.100/-
0156 0674 3867 4393 5144 6270 6853
7319 8347 9663
6th Prize Rs.50/-
0031 0994 2668 5325 6272 7758 8991
0058 1151 2806 5448 6304 7816 9087
0335 1206 2905 5451 6416 7844 9335
0344 1349 3095 5522 6639 7926 9478
0353 1502 3308 5524 6704 7961 9489
0439 1512 3390 5589 6775 8031 9572
0536 1571 3646 5706 6805 8113 9631
0540 1621 3824 5883 6878 8306 9705
0566 1706 3831 5920 6910 8348 9805
0586 1761 4241 6011 7007 8362 9884
0613 2328 4517 6053 7080 8375
0899 2347 4977 6084 7231 8513
0977 2444 5057 6096 7359 8517
0978 2496 5251 6187 7440 8525
0991 2573 5289 6252 7630 8568

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:25/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 347926
2nd Prize Rs.7000/- 71610
3rd Prize Rs.3500/-
14980 25426 25876 36857 47336
58303 69178 69822 82162 82956
4th Prize Rs.200/-
0095 0912 1356 3975 4888 5588 5650
6411 7717 8260
5th Prize Rs.100/-
1771 1933 2150 2195 2824 5321 6699
7207 7714 9934
6th Prize Rs.50/-
0027 1522 2752 4493 6166 8013 9599
0094 1538 2979 4501 6200 8252 9611
0097 1739 2982 4613 6249 8317 9675
0119 1818 3076 4785 6373 8385 9786
0272 1951 3292 4845 6401 8483 9861
0644 1952 3511 4905 6802 8557 9869
0723 2108 3634 4943 6830 8589 9930
0737 2185 3711 4999 6848 8642 9952
0877 2254 3777 5159 7183 8706 9959
1141 2334 3976 5203 7348 8717 9981
1305 2511 4038 5325 7368 8779
1391 2573 4228 5352 7419 9228
1447 2618 4382 5582 7690 9280
1470 2648 4397 5625 7807 9518
1478 2714 4438 5930 7818 9521

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 824509
2nd Prize Rs.7000/- 46838
3rd Prize Rs.3500/-
13311 24856 35996 46125 57191
68315 68644 79683 81935 92729
4th Prize Rs.200/-
1522 3096 3167 3815 4649 5094 6756
6921 8024 9592
5th Prize Rs.100/-
0041 1426 4006 4757 4923 7079 7226
7621 9257 9737
6th Prize Rs.50/-
0055 2732 4063 5260 6601 7400 8584
0082 2978 4066 5406 6671 7434 8680
0557 3055 4082 5551 6689 7464 8698
0608 3139 4353 5640 6731 7574 8867
0926 3174 4492 5675 6769 7743 9089
1303 3440 4538 5761 6777 7883 9276
1312 3450 4565 5975 6795 7956 9420
1329 3471 4606 6015 6966 7975 9464
1388 3669 4756 6087 7118 8122 9537
1393 3755 4823 6127 7158 8173 9567
2177 3859 4840 6193 7173 8352
2203 3875 4893 6284 7195 8430
2336 3886 4924 6521 7341 8458
2402 3922 4937 6527 7352 8512
2692 4028 4962 6572 7383 8549

# తాగునీటి ఎద్దడిపై ప్రభుత్వ దృష్టి

## వేసవి దాహార్తి తీర్చే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ కార్యాచరణ

## నారాయణపూర్ నుంచి 3టిఎంసిల నీటికోసం కర్ణాటకకు లేఖ

## నాగార్జునసాగర్ నుంచి 11 టిఎంసిల కోసం కెఆర్‌ఎంబికి లేఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** తాగునీటి ఎద్దడి నివారణకు తెలంగాణ ప్రభుత్వందృష్టిని సారించింది. వేసవి దాహార్తి తీర్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణకు పూనుకోవడంతోపాటు నీటి వనరులను సమకూర్చుకోవడానికి తనవంతు ప్రయత్నాలు ప్రారంభించింది. మరోవైపు ఉమ్మడి ప్రాజెక్టుల నుంచి ఎడాపెడా నీటిని వినియోగించకుండా నియంత్రించేందుకు తెలంగాణ అధికారులను నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కర్నాటక నుంచి కనీసం 11 టిఎంసిల నీరు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. అందులో భాగంగా మొదట మూడు టిఎంసిల నీరు తక్షణ అవసరాల కోసం తీసుకోవాలని గుర్తించారు. ఇందుకోసం నారాయణపూర్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరుతూ కర్నాటకకు లేఖను రాయాలనుకుంటున్నారు. తెలంగాణ సర్కార్ కర్నాటక సర్కార్ తో నేరుగా సంప్రదింపులు కూడా జరుపాలని భావిస్తున్నది. నాగార్జునసాగర్ లో తెలంగాణకు ఏడు టిఎంసి నీటి వాటా వుంది,. హైదరాబాద్ తాగునీటి సరఫరాతో కలిపి 11 టింఎంసిల నీరు అవసరం అవుతుంది. దీని కోసం 510 అడుగుల దిగువ నుంచి అంటే 505 నుంచి నీటిని తీసుకొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కృష్ణానది యాజమాన్య బోర్డుకు లేఖను రాసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్దమైంది. మరోవైపు శ్రీశైలం ముచ్చుమర్రినుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని తీసుకోకుండా నియంత్రించాలని కెఆర్‌ఎంబిపై ఒత్తిడి పెంచే ప్రయత్నంచేస్తున్నారు.పాలేరు రిజర్వాయర్‌కు ఏప్రిల్‌లో నాగార్జున సాగర్ నుంచి 2.5టిఎంసిల నీరు విడుదల చేయాలని తద్వారా జూన్ వరకు సరిపోతాయని తెలంగాణ ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. స్థానికసంస్థలు పంచాయతీరాజ్, పురపాలకసంస్థలు నీటిపారుదలశాఖతో సమనవ్వయంతో పనిచేస్తే నీటి ఎద్దడి నివారణకు మార్గం సుగమం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గనిర్ధేశనం కూడా ఇప్పటివరకే చేశారు.



ఆదివారం ఆగ్రాలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్‌తో కలిసి పాల్గొన్న అఖిలేష్ యాదవ్

# గొర్రెల గోల్‌మాల్‌పై సిబిఐ దర్యాప్తు?

>> విచారణ చేపడుతుందని పశుసంవర్థక, మత్స్య,పాడి పరిశ్రమ శాఖల మంత్రి పురుషోత్తం రూపాలా చేసిన ప్రకటన సంచలనంరేపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గొర్రెల పథకం అమలు నిధుల గోల్‌మాల్‌పై ఎసిబి విచారిస్తున్న కేసును సిబిఐ విచారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసును సిబిఐ విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగుచూసే వీలుంది. బిఆర్‌ఎస్ ఏలుబడిలో అమలైన గొర్రెల పంపిణీ పథకంలో తాజాగా వెలుగుచూసిన అక్రమాలు పశు సంవర్థక శాఖ అధికారులతో పాటు దళారుల మెడకు ఉచ్చులా బిగుసుకుంటోంది. గొర్రెల పథకం నిధుల గోల్‌మాల్‌పై రెండు కేసులు నమోదయ్యాయి. ఈ మొత్తం వ్యవహారంపై సిఎం రేవంత్ రెడ్డి ఎసిబి విచారణకు ఆదేశించారు. గొర్రెల పథకం నిధుల గోల్‌మాల్‌పై ఎసిబి విచారణ చేబట్టి నాలుగు రోజుల క్రితం నలుగురు అధికారులను అరెస్టు చేసింది. దీంతో పాటు బాధితులను, గొర్రెలను అందుకున్న రైతులను విచారించింది. ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేసేందుకు ఎసిబి రెడీ అవుతున్న తరుణంలో కేంద్ర మంత్రి చేసిన ప్రకటన సంచలనం రేపింది. తెలంగాణలో బిఆర్‌ఎస్ ఏలుబడిలో అమలైన గొర్రెల పంపిణీ పథకం కోసం ఎన్‌సిడిసి నుంచి మొదటి విడతగా మూడున్నర వేల కోట్ల రూపాయల నిధులు కేంద్రం ఇచ్చినట్లు సమాచారం. ఆ నిధులు సక్రమంగా అమలు కాలేదని కేంద్రానికి సమాచారం అందింది. ఈ కేసును ఎసిబి విచారణ చేస్తున్నా కేంద్రం వాటాతో అమలైన పథకం దుర్వినియోగం అయితే దీనిపై విచారించే బాధ్యత కేంద్రంపై కూడా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ కేసును ఎసిబి నుంచి సిబిఐకి బదలాయించే అవకాశాలు కనిపిస్తున్నాయనే వార్తలు వస్తున్నాయి. ఈపథకం కోసం రాష్ట్రం నుంచి కూడా భారీగానే నిధుల విడుదల జరిగింది. అయితే కొందరు అక్రమార్కుల వల్ల పథకం సవ్యంగా అమలుకాలేదు. ఈ కేసును ఎసిబి నుంచి సిబిఐ టేకోవర్ చేయవచ్చా...? అనేదానిపైనా పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో సిబిఐ ప్రవేశంపై గతంలో బిఆర్‌ఎస్ సర్కారు నిషేధం విధించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఏ కేసును కూడా సిబిఐ విచారించేందుకు వీల్లేదు. నిషేధాన్ని రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఎత్తివేయలేదు. ఒకవేళ నిషేధాన్ని ఎత్తివేస్తే సిబిఐ విచారణకు అడ్డుచెప్పే అవకాశాలు వుండబోవని ప్రచారం జరుగుతోంది. గొర్రెల పంపిణీ పథకం నిధుల గోల్‌మాల్‌లో అన్ని విషయాలు వెలుగు చూడాలంటే లోతుగా విచారించాల్సి వుందని సర్కారు కూడా పలుమార్లు చెప్పడ ం గమనార్హం. అయితే సిబిఐ విచారణకు సర్కారు అంగీకరిస్తుందా? లేదా? అనేది తెలియరావడం లేదు. కాళేశ్వరం పథకంపై సిబిఐ విచారణకు తాముడెడీ అని బిజెపినాయకులు పలుమార్లుచెప్పినా దానికి రాష్ట్రసర్కారు అంగీకరించకుండా విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇప్పుడు గొర్రెల పంపిణీ పథకం గోల్‌మాల్‌పై సిబిఐ విచారణజరగాలంటే గతంలో ఈ సంస్థ ప్రవేశంపై వున్న నిషేధాన్ని సర్కారు తొలగించాల్సి వుంటుంది. ఈ నిషేధం తొలగిన తరువాతే గొర్రెల పంపిణీ పథకం గోల్ మాల్‌పై సిబిఐ విచారించేందుకు మార్గం సుగమమవుతుంది. ఒకవేళ దీనికి రాష్ట్ర సర్కారు అంగీకరించక పోతే కేంద్రం ఈడీని రంగంలో దించే వీలుందని కొందరు ని పుణులు చెబుతున్నారు. కేంద్రం అందించిన మూడున్నర వేల కోట్ల రూపాయల నిధులు పక్కదారి పట్టడంతో దీనిపై ఈడీ ద్వారా కేంద్రం విచారణ చేయించవచ్చని కొందరు అంటున్నారు. మొత్తం మీద గొర్రెల పంపిణీ పథకం నిధుల గోల్‌మాల్ వ్యవహారంపై ఓవైపు ఎసిబి విచారణ సాగుతుండగానే కేంద్ర మంత్రి రూపాలా చేసిన ప్రకటన ప్రకంపనలు రేపుతోంది.

## వారం - వర్జ్యం

తేది : 26-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
విదియ రా.11.17, ఉత్తర తె.4.30
వ.ఉ.9.31-11.20, దు.మ.12.52-1.39
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మనస్సును ప్రశాంతంగా ఉంచుకొనడానికి ప్రయత్నిస్తారు. రాజకీయంగా అనుకూలం.

**వృషభం :** మిత్రులు లేక బంధువులకు కొంత ధనాన్ని ఋణంగా ఇస్తారు. సభలలో పాల్గొంటారు.

**మిథునం :** కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలున్నాయి.

**కర్కాటకం :** సొంతవర్గాన్ని బలోపేతం చేసుకునే చర్యలను ముమ్మరం చేస్తారు.

**సింహం :** నిష్కారణమైన కలహాలను పరిష్కరించుకొనడానికి మౌనమే శరణ్యం.

**కన్య :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అండదండగా నిలుస్తాయి. వాహన యోగ సూచన.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగు చూస్తాయి. పేరు ప్రఖ్యాతలను కలిగి ఉంటారు.

**వృశ్చికం :** స్థిరాస్తుల తాలూకూ వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. సమావేశాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు :** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు కలిసి వస్తాయి. చెల్లింపులను సకాలంలో చెల్లిస్తారు.

**మకరం :** చాలా వరకు అనేక విషయాలు మీ కనుసన్నలలో నడుస్తున్నట్లుగా భావిస్తారు.

**కుంభం :** ఆవేశానికన్నా ఆలోచనకు ప్రాధాన్యతనిస్తారు. చాలా విషయాలలో నష్టపోతారు.

**మీనం :** ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా మసలుకుంటారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# 11 జిల్లాల్లో మహిళా హాస్టళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఎక్కువ మంది మహిళలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా తెలంగాణలో తొలి సారిగా జిల్లా మహిళాహాస్టళ్లు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర ప్రాయోజిత పథకం అయిన ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్(పిఎం ఉష) కింద మహిళల కోసం రాష్ట్రంలోని 11జిల్లా హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఇటవల కేంద్ర ప్రభుత్వ అధికారులతో జరిగిన ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని కరీంనగర్, కామారెడ్డి, హన్మకొండ, నల్లగొండ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, ఖమ్మం, సంగారెడ్డి, సిరిసిల్లా, మేడ్చల్ జిల్లాల్లో ఒక్కో మహిళా హాస్టళ్లను ప్రతిపాదించింది. 10 కోట్ల రూపాయల అంచనావ్యయంతో రానున్న ఒక్కో హాస్టళ్లలో దాదాపు 150 నుండి 200 మంది మహిళావిద్యార్థినులు ఉండేందుకు అవకాశం ఉంటుందని కేంద్ర అధికారవర్గాలు వెల్లడించాయి.

# కాంగ్రెస్‌లోకి తీగల కృష్ణారెడ్డి? అనితారెడ్డి?

## బిఆర్‌ఎస్‌కు రాజీనామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి25:** లోక్‌సభ ఎన్నికలకు ముందు గులాబీ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ నేతలు ఒకరికొకరు పార్టీని వీడుతున్నారు. తాజాగా మహేశ్వరం బాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి బిఆర్‌ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. వీరితో పాటు ఎంపిటీసీలు,సర్పంచులు కూడా రాజీనామా సమర్పించారు. ఈనెల 27న చేవెళ్లలో జరగబోయే సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తీగలకృష్ణారెడ్డి వెల్లడించారు. ప్రజాసంక్షేమం కోసం ఆ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు పిలుపు మేరకు 1983లో ప్రజాజీవితంలోకి వచ్చానని తీగలకృష్ణారెడ్డి తెలిపారు. గతంలో హుడా చైర్మన్‌గా,నగర మేయర్‌గా, ఎమ్మెల్యేగా పనిచేసినట్లు చెప్పారు. 2014లో బిఆర్‌ఎస్‌లో చేరిన తాను పార్టీ ప్రతిష్ట కోసం పని చేశానని, కొంత కాలంగా పార్టీ విధేయులను,కార్యకర్తలను విస్మరిస్తుండటంతో కలత చెంది రాజీనామా చేస్తున్నానని చెప్పారు. అదే కోవలో రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి కూడా తమ కార్యకర్తల మనోభావాలను ఏకీభవిస్తూ బిఆర్‌ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. మరోవైపు నాగర్‌కర్నూల్ బిఆర్‌ఎస్ లోక్‌సభన్నాహక సమావేశాలకు, ఆపార్టీ సిట్టింగ్ ఎంపీ రాములు హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. సమావేశ బ్యానర్లపై ఆయన ఫోటోలు ఉన్నా, ఆయనకు ఈ సమావేశాలకు సంబంధించిన ఆహ్వానం అందనట్లుగా తెలుస్తోంది. ఎంపీ రాములు పార్టీ మారతారనే ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# ప్రభుత్వంలో టిఎస్ఆర్టీసి విలీనం ఎప్పుడు?

## 'అపాయింటెడ్ డే' అమలు తేదీ ఇంకెప్పుడు?

## కొత్తగా 2,000 బస్సులు కొనుగోలు చేయాలి

## 2013 పిఆర్సీ బాండ్స్ పేమెంట్ చెల్లించాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి బిఆర్ఎస్ నేత హరీశ్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** టిఎస్ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే తేదీని ప్రకటించాలని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారంనాడు సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కార్మికులు,ఉద్యోగుల భద్రత,సంస్థ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు వీలుగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిందని లేఖలో పేర్కొన్నారు. ఆర్టీసి విలీన బిల్లు కొన్ని వివరణలు కోరుతూ గవర్నర్ తమిళిసై తొలుత ఆమోదించలేదని, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వడంతో ఆమోదం తెలిపిన విషయాన్ని లేఖలో హరీశ్‌రావు గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అప్పట్లో అపాయింటెడ్ డేను ప్రకటించలేక పోయామని అన్నారు. కొత్త ప్రభుత్వం ఈ బిల్లును అమలు చేసే రోజును ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఆర్టీసి విలీనం ఊసెత్తలేదని పేర్కొన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించిన రోజే విలీనానికి సంబంధించిన జీవో విడుదల చేస్తారని కార్మికులు భావించారని అన్నారు. కానీ మహిళలకు ఉచిత బస్ సర్వీసులు ప్రారంభించిన తర్వాత కండక్టర్లు,డ్రైవర్లకు పని భారం పెరిగిందని తెలిపారు. సిబ్బందిపై పని భారం కూడా పెద్ద మొత్తంలో పెరిగిందని లేఖలో హరీశ్‌రావు వెల్లడించారు. వారి సేవను గుర్తించి వెంటనే విలీన తేదీని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

ఇక బస్సుల్లో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకొని మరో 2000 బస్సులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 2013లో జారీ చేసిన పిఆర్సీ బాండ్స్‌కు పేమెంట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. బాండ్స్‌కు అనుగుణంగా నగదు చెల్లింపులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. గతంలో టిఎస్ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అసెంబ్లీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ బిల్లును గవర్నర్‌కు పంపగా కొన్ని వివరాలపై పూర్తి సమాచారం,వివరణ ఇవ్వాలని తమిళిసై సౌందరరాజన్ బిల్లును తిరిగి వెనుకకు పంపారు. ఆ తర్వాత ప్రభుత్వం బిల్లుపై పూర్తి వివరణ ఇవ్వడంతో ఆమె గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సర్కార్ మారడంతో ఆర్టీసి ప్రభుత్వ విలీన అంశం ముందుకు సాగడం లేదు.



ఢిల్లీలో పట్టుబడిన రసాయన డ్రగ్స్

# ఢిల్లీలో రూ.2వేల కోట్ల రసాయన డ్రగ్స్ పట్టివేత

## సూత్రధారి తమిళ నిర్మాత.. ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో రెండు వేల కోట్ల రూపాయల విలువచేసే రసాయన డ్రగ్స్ పట్టుబడింది. ఢిల్లీ పోలీసులు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) అధికారులు ఆదివారం నాడు సంయుక్తంగా దాడిచేసి ఈ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు నేరగాళ్లు పట్టుబడగా దీనికంతటికీ సూత్రధారి తమిళ సినీ నిర్మాత ఒకతను వున్నాడని ఢిల్లీ పోలీసులు మీడియాకు తెలిపారు. ఈ రాకెట్ భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లో విస్తరించి వున్నట్లు తేలింది.

ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. నిషిద్ధ సూడోపెడ్రిన్‌కు విదేశాల్లో మంచి డిమాండ్ వుంది. మెథాంపెటమిన: తయారీలో దీనిని వాడుతారు. ఆస్ట్రేలి యా, మలేషియా, న్యూజీలాండ్‌లలో ఈ డ్రగ్స్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. ఆ దేశాలలో దీని ధర కిలో కోటీ 50 లక్షల రూపాయల పైమాటే. ఈ రెండు దేశాలకు ఢిల్లీ నుంచి సూడోపెడ్రిన్ తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎన్‌సిబి, ఢిల్లీ పోలీసులు నిఘా వుంచారు. సూడోపెడ్రిన్‌ను హెల్త్ మిక్స్ పౌడర్, కొబ్బరి సంబం ధిత ఆహార వస్తువులలో కలిపి ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లకు తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఢిల్లీలోని దారాపూర్‌లో గల ఓ గోదా ముపై ఢిల్లీ, ఎన్‌సిబి పోలీసులు సంయుక్తంగా దాడిచేశారు. ఈ సందర్భంగా 50 కిలోల సూడోపెడ్రిన్‌ను ఆస్ట్రేలియా, న్యూజీ లాండ్‌ల దేశాలకు జల మార్గంలో తరలిం చేందుకు సిద్ధం చేయగా దానిని పట్టుకున్నారు. డ్రగ్స్‌తో పాటు ముగ్గురు నేరగాళ్లు పట్టుబడ్డారు. దీని వెనుక వున్న తమిళ సినీ నిర్మాతను పట్టుకునేందుకు ఢిల్లీ పోలీసు లతో పాటు ఎన్‌సిబి అధికారులు దేశ వ్యాప్తంగా సోదాలు చేబ్టారు. మరోవైపు ఈ ముఠా ఇప్పటి వరకు 3500 కిలోల సూడోపెడ్రిన్‌ను ఈ మూడు దేశాలకు స్మగ్లింగ్ చేసినట్లు ఎన్‌సిబి గుర్తించింది. దీని విలువ మూడున్నర వేల కోట్ల రూపాయలుగా నిర్ధారణ అయ్యింది.

# తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌ను ప్రభుత్వం నియమించింది. సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ రెడ్డికి ఈ అవకాశం కల్పించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆదివారం ప్రత్యేక కార్యదర్శి ఎం హన్మంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు వెలువడిన తేదీ నుండి రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కేబినెట్ ర్యాంక్ హోదా పొందుతారు. గతంలో ఆయన విశాలాంధ్ర పత్రికకు సంపాదకులుగా పనిచేశారు. ప్రస్తుతం ప్రజాపక్షం పత్రికకు ఎడిటర్‌గా ఉన్నారు. ఇప్పటి వరకు అల్లం నారాయణ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన స్థానంలో కె.శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు చేపడతారు. ఆయన గతంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) సెక్రటరీ జనరల్‌గా పనిచేశారు.

# బిజెపి, బిఆర్ఎస్, ఆర్ఎస్ఎస్, సిద్ధాంతాలు లేని పార్టీలు

## సెక్యులర్‌కు కట్టుబడి ఉన్నది కాంగ్రెస్‌పార్టీ మాత్రమే

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్‌చాట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** బిజెపి,బిఆర్ఎస్,ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు లేని పార్టీలు,కేంద్రమంత్రి రాష్ట్రబిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎంపి సంజయ్ సిద్ధాంతాలు వల్లెవేస్తూ విలువలేని మాటలు చెప్పువుంటారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.గాంధీభవన్‌లో చిట్‌చాట్ చేస్తూ సెక్యూలర్ పార్టీకేవలం కాంగ్రెస్ అని రాహుల్‌గాంధీ సెక్యూలర్ సిద్ధాంతాలకు కట్టుబడిన మనిషి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఓట్లు చీల్చేందుక బిజెపి కవితను అరెస్టు చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

బిఆర్ఎస్‌తో బిజెపికి లోపాయికారి ఒప్పొందం ఉందని ఆయన అన్నారు, వాళ్ళకు సిద్ధాంతాలు లేవు రెండు పార్టీలు కొత్త నాటకం కు తెరలేపాయని ఆరోపించారు.

కవితను అరెస్టు చేస్తే సానుభూతి వస్తుందని ఓట్లు డైవర్ట్‌చేయవ్వని వారు భావిస్తున్నారు., కవిత అరెస్టుదాకపోయి ఆగింది బండి సంజయ్ విలువలేదని దీనితో తేలింది,. బిఆర్ఎస్ బిజెపి పొత్తువుంటే చెప్పుతో కొట్టండి అనే మాటాకు విలువలేదని అదొకడ్రామా అని ఆయన అన్నారు.

# రాష్ట్రంలోని 17 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## ఖమ్మం ఎంపి స్థానం నాకే కేటాయిస్తారు

## బిజెపితో బీఆర్ఎస్ లోపాయికారి పొత్తు

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమకుమార్

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వివిధ స్థాయిల్లో నాయకుడిగా, జాతీయ స్థాయిలో పలు రాష్ట్రాల్లో ఎన్నికల ఇన్చార్జిగా, ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత భావి ప్రధాని రాహుల్ గాంధీ చెప్పినట్లు బీఆర్ఎస్ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీతో ప్రత్యక్షంగానో, లేకపోతే లోపాయికారి పొత్తుతోనే ఎన్నికల బరిలోకి దిగబోతుందని ఆయన చెప్పారు.

**మేనిఫెస్టోను కాంగ్రెస్ ప్రమాణపత్రంగా భావిస్తుంది**

ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ ప్రమాణ పత్రంగా భావిస్తుందని, అందులో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నూరు శాతం నెరవేరుస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అధినేత్రి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం నూరు శాతం అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే రెండు హామీలు అమలు అవుతుండగా, ఈనెల 27 నుంచి మరో రెండు హామీలు అమల్లోకి రాబోతున్నాయని ఆయన పేర్కొన్నారు. హామీలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను గెలిచిన తర్వాత తాము అంతగా పట్టించుకోమని, సాక్షాత్తు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక సందర్భంలో చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి పౌరుడు ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారని, సంత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటలు సుష్క వాగ్దానాలుగా మిగిలిపోయా యని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే అది కచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఢిల్లీ ఎర్రకోటపై ఇండియా కూటమి జెండా ఈసారి ఎగరడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**అధికారంలో ప్రజలతో కలిసి పనిచేసే సిఎం**

ఫామ్‌హౌస్‌లో ఉండి పరిపాలన చేసే సీఎం ఇంటికి వెళ్లారని ఇప్పుడు ప్రజలతో కలిసి నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే సీఎం అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు కోసం గత ప్రభుత్వం పట్టుదలతో పని చేయలేదని ఆయన

కానీ బీజేపీ దృష్టిలో ఎన్నికల మేనిఫెస్టో అంటే ఓటర్లకు న విమ్మించటానికి చెప్పే సుష్క

ఆరోపించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ ఉద్యమించి విశాఖ ఉక్కును తెచ్చుకుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆ ప్రాంతంలో వేలాది ఉద్యోగాలు వచ్చాయన్నారు. అదేవిధంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన హామీ నెరవేరేలాగా పోరాడితే ఈ



ప్రాంతంలో వేలాది ఉద్యోగాలు వచ్చి అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.

**ఖమ్మం ఎంపి టికెట్ వస్తుందని విశ్వాసం**

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం నుంచి ఎంపీ స్థానానికి తాను పోటీ చేసేందుకు అధిష్టానం అవకాశం కల్పిస్తుందని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిల్లో తాను పనిచేశానని, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా తనకు అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించానని, విద్యార్థి దశ నుంచి ఖమ్మం నుంచి తనకు ఎంతో అనుబంధం ఉందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన జిల్లా స్థాయి నాయకుల నుంచి మండల స్థాయి నాయకుల వరకు తనతో మంచి అనుబంధం ఉందని కుసుమ కుమార్ చెప్పారు.

# సైబర్‌క్రైం పోలీసులకు ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో తనను కించ పరిచేలా పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సిటీ సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశా రు. తన గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, మానసికంగానూ వేధిస్తున్నారని ఆమె తెలిపారు. తనను సోషల్ మీడియా ద్వారా ఇబ్బందిపెడుతున్న వారిలో నటి శ్రీరెడ్డితోపాటు వర్ర రవీందర్‌రెడ్డితోపాటు మరికొందరు ఉన్నారని షర్మిల తెలిపారు. వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కాగా షర్మిల ఫిర్యాదుపై స్పందించిన సైబర్‌క్రైం పోలీసులు ఎనిమిది మందిపై కేసులు నమోదుచేసి విచారణ చేబట్టారు.

# ఛత్తీస్‌గఢ్ కాంకేర్‌లో ఎదురుకాల్పులు

## ముగ్గురు మావోయిస్టులు మృతి

**చర్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లో కాంకేర్ జిల్లా కోయలిబెడ అటవి ప్రాంతంలో ఆదివారం మావోయిస్టులకు పోలీసు బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

కోయలిబెడ అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారని ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టిన భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు వారిపై కాల్పులు జరిపారు. ప్రతిగా భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగారు. ఇరువురి మధ్య కొద్దిసేపు పరస్పర కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన బలగాలకు ముగ్గురు మావోయిస్టు మృతదేహాలు లభ్యం అయ్యాయి. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న బలగాలు పారిపోయిన మావోల కోసం గాలింపు చర్యలు జరుపుతున్నారు. ఎన్ కౌంటర్ విషయాన్ని కాంకేర్ ఎస్పీ కళ్యాణ్ అలెసెల దృవీకరించారు.

# పోలీసు శాఖలో కీలక విభాగాలకు మళ్లీ బాస్‌లుగా ఐజిలు, డిఐజిలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో కీలక విభాగాలకు మరోసారి ఐజి, డిఐజిలు బాస్‌లుగా నియమితులయ్యారు. ఇందులో సిటీ పోలీసు వి భాగం గురించి ముందుగా చెప్పుకోవాలి. నగర పోలీసు విభాగంలో ఇప్పుడు అదనపు డిజి హోదాలో వున్న కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తరువాత అదనపు పోలీ సు కమిషనర్లుగా అదనపు డిజి ర్యాంకులో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్ వున్నారు. దీని తరువాత ఐజి ర్యాంకులో ట్రాఫిక్ విభాగం అ దనపు పోలీసు కమిషనర్‌గా విశ్వప్రసాద్ వున్నారు. శనివారం వరకు సిటీ పోలీసు విభాగంలో అదనపు డిజి ర్యాంకులో ఇద్దరు సీనియర్ ఐపిఎస్ అధికారులు, ఐజి ర్యా ంకులో ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి వుండేవారు. అయితే శనివారం రాత్రి ఐపిఎస్‌లకు సర్కారు పదోన్నతులు ఇచ్చిన తరువాత ఐజి ర్యాంకులో మరో ఇద్దరు అధికా రులు చేరారు. సిసిఎస్, సిట్ విభాగం జాయింట్ కమిషనర్‌గా వున్న ఏ.వి రంగనాథ్, సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్ జాయింట్ కమిషనర్‌గా వున్న సత్యనారాయణ లు డిఐజి నుంచి ఐజి హోదా అందుకున్నారు. ఇదే సమయంలో వీరిద్దరు ఇప్పుడున్న స్థానాల్లోనే

## ఆయా విభాగాలు కూడా అప్‌గ్రేడ్

పనిచేసే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సిటీ పోలీసు విభాగ ంలో అదనపు డిజి ర్యాంకు అధికారులు ఇద్దరు, ఐజి ర్యాంకు అధికారులు ముగ్గురు వున్నట్లయ్యింది. ఇదే సమయంలో వీరి పోస్టులు కూడా అప్‌గ్రేడ్ అయి ఐజిల స్థా యికి చేరాయి. గతంలో కూడా ఇలాంటివి జరిగాయి. సిటీ పోలీసు విభాగం విషయం అలావుంచితే ఎస్ఐబి డిఐజిగా వున్న సుమతి ఐజిగా పదోన్నతి పొందంతో పాటు ఆమెను అక్కడే కొనసాగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఎస్ఐబి విభాగం కూడా డిఐజి స్థాయి నుంచి ఐజి స్థాయికి అప్‌గ్రేడ్ అయ్యింది. దీంతో పాటు రామగుం డం కమిషనర్‌గా వున్న శ్రీనివాసులు డిఐజి నుంచి ఐజిగా పదోన్నతి పొందారు. దీంతో రామగుండం కమిషనరేట్ కూడా డిఐజి నుంచి ఐజి స్థాయికి అప్‌గ్రేడ్ అయ్యింది . రాష్ట్రంలో సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ తరువాత రామగుండం కమిషనరేట్‌లో మాత్రమే ఐజి స్థాయి అధికారి వున్నారు. ఇక బల్దియా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పిగా వున్న న్యాలకొండ ప్రకాష్ రెడ్డి డిఐజిగా పదోన్నతి పొందడంతో ఆ పోస్టు కూడా అప్‌గ్రేడ్ అయ్యింది. ఈ పోస్టులతోపాటు పోలీసు సంక్షేమం, క్రీడల విభాగం ఐజిగా వున్న స్టీపెన్ రవీంద్ర ఐజి అదనపు డిజిగా పదోన్నతి పొందడంతో ఆ పోస్టు కూడా అప్‌గ్రేడ్ అయ్యింది.

# అడవిలో పోలీసుల అష్టకష్టాలు!

## మాటేరు వాగులో నీళ్లు తాగుతూ భక్తుడు దుర్మరణం

## మృతదేహాన్ని 5 కి.మీ కావడిలో పెట్టుకుని మోసుకొచ్చిన పోలీసులు

## సిసిఎస్ ఎస్ఐ శ్రీనివాస్‌కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ప్రశంసలు

**మేడారం, ప్రభాతవార్త :** మేడారం సమీపంలోని అడవుల్లో పోలీసులు అష్టకష్టాలు పడిగిన సంఘటన రాష్ట్రంలోనే సంచలనం కలిగించింది. వివరాలలోకి వెళితే .. హైద్రాబాద్‌కు చెందిన భక్తుడు మేడారం దైవదర్శనానికి వచ్చాడు. ఊరట్టం సమీపంలోని చెట్ల కింద మకాం వేశారు. కుటుంబసభ్యులు దైవదర్శనానికి వెళ్ళారు. ఈ క్రమంలో రోహిత్ అనే యువకుడు అడవిలో కాలినడకన వెళ్ళాడు. మాటేరు వాగులోని సమీపానికి రాగానే అతడికి దాహం వేసింది. వాగులో కూర్చొని నీళ్ళు తాగుతుండగా స్పృహ తప్పి పడిపోయాడు. ఈ విషయం వెలుగులోకి రాలేదు. అడవిలోకి పశువుల మేత కోసం వెళ్ళిన పశువుల కాపరులు గమనించారు. పోలీసు స్టేషన్‌లో విషయం తెలిపారు. ములుగు



సీసీఎస్ సీఐ హుంగుల శ్రీనివాస్, తాడ్వాయి ఎస్సై ఎనుగంటి శ్రీకాంత్‌రెడ్డి తమ బలగాలతో ఊరట్టం సమీపంలోని అడవులకు వెళ్ళారు. 5 కిలోమీటర్లు కాలినడకన వెళ్లడంతో లోతుగా ప్రవహిస్తున్న మాటేరు వాగు కనిపించింది. వాగులో గాలింపు చేయగా బోర్ల పడి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని కావడిలో కట్టుకుని వాగు దాటారు. భుజాలపై మోసుకుని అడవిలో కాలినడకన ఇబ్బందులు పడుతూ ఊరట్టం చేరుకున్నారు. అక్కడి నుండి వాహనంలో పస్ర చేర్చారు. కుటుంబసభ్యులు గమనించి తమ వ్యక్తినే అని ధృవీకరించారు. మృతదేహాన్ని ఏటూరునాగారం పోస్టుమార్టం కోసం సామాజిక ఆసుపత్రికి పంపించారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో జిల్లా వ్యాప్తంగా దావనంలో వ్యాపించింది. ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో పర్యటిస్తున్న శిశు సంక్షేమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి వెళ్ళింది. పోలీసుల సేవలు మరువలేనివని, అంతేకాకుండా ఒక మృతదేహం కోసం అడవిలో గాలించి గుర్తించి కావడిలో మోసుకు రావడం చరిత్రలో ఎన్నడూ జరగలేనిదని పోలీసుల సేవలు హృదయవిధారకరంగా ఉన్నాయని అభినందించారు. అంతేకాకుండా ములుగు, తాడ్వాయి పోలీసుల సేవలు ఎప్పటికి కూడా కష్టసాధ్యంగా ఉంటాయన్నారు. కుండపోత వర్షం కురుస్తున్నప్పటికి పస్ర, తాడ్వాయి మధ్యలో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనంలో అక్కడికి చేరుకుని రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. అదేక్రమంలో ఊరట్టం వాగులో చనిపోయిన వ్యక్తిని కావడిలో మోసుకుని కుటుంబసభ్యులకు అప్పగించడం ఎంతో గొప్పదనమని అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సైతం, ఐటిడిఏ పీవో అంకిత్‌లు పోలీసుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆర్మీ రమేష్, పూజారి, రమేష్, మోరె సాంబయ్య, రవికుమార్, కిషోర్, పస్ర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన బిఆర్ఎస్

## బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## దీపాదాస్ మున్షీ సమక్షంలో డిప్యూటీ మేయర్ దంపతులు కాంగ్రెస్‌లో చేరిక



**హైదరాబాద్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాల పునాదులపై ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని అధికారం పొందాక ఉద్యమకారులను బిఆర్ఎస్ విస్మరించిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎల్‌సి మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నంప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ సమక్షంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, ఆమె భర్త బిఆర్ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ శోభన్‌రెడ్డి మరో ఆరుగురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ సంస్థాగతంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని దేశంలో లౌకిక శక్తుల బలోపేతం కోసం శ్రీలత శోభన్ రెడ్డిలు చేస్తున్నకృషికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. టిఆర్ఎస్‌లో 24 సంవత్సరాలు పనిచేస్తే వీరికి పదవులు ఇవ్వలేదని ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారికి పదవులు ఇచ్చారని ఉద్యమకారులను ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో అవమానాలకు గురిచేసిందని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్‌లో జరుగుతున్న అవమానాలను భరించలేకనే కాంగ్రెస్‌పార్టీలోకి వారు వచ్చారని ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌లో ప్రతినాయకుడికి సముచిత గౌరవం లభిస్తుందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం కోసం మా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు . డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో ఉద్యమకారులకు సరైన గుర్తింపులేదని సరైన న్యాయం కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు.కాంగ్రెస్ లోకి చేరగానే అత్తగారి ఇంటి నుంచి తల్లిగారి ఇంటికి వచ్చినట్లు అయిందని ఆమె అన్నారు. 2000సంత్సరంలో నేను బిఆర్ఎస్‌లో చేరానని ఆమె తెలిపారు.బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ మోతె శోభన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గ్రెటర్‌హైదరాబాద్‌లో మాతో మొదలైందని మాతోనే దాని మనుగడ ముగుస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు రానున్నరోజులలో రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటేనే ఉద్యమకారులకు గౌరవం లభిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామాలు ఆయన నెరవేరుస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఉద్యమకారులను కాదని ధనబలం ఉన్న నేతలను ప్రోత్సహించారని దుయ్యబట్టారు.

వార్త


అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.

-వోల్టేర్

# యుద్ధం అందరికీ అరిష్టమే!

ఏళ్లు గడుస్తున్నా ఐరోపా ఖండంలో రెండు దేశాల మధ్య రగిలిన చిచ్చుఆరడంలేదు. సరిగ్గా నేటికి రెండేళ్లు పూర్తయిన ఈ మారణ హోమంలో సాధించిందంటూ ఏదీలేదు. కానీ యుద్ధంఆగదు. దమనకాండకు ఫుల్‌స్టాప్ అంటూ లేదు. అదే తీరులో కొనసాగుతోంది. అదేయుద్ధం ఇప్పటికీ సాగుతోంది. యుద్ధంతో సాధించిందేమిటి? ఎవరు లాభపడ్డారు. ఎవరికి ఎంతమేర నష్టం వాటిల్లింది అనేకారణాలు అవలోకిస్తే సాధించింది మాత్రం కనిపించదు. ఎంతో అభివృద్ధి పథంలో నడిచిన ఉక్రెయిన్ ఇప్పుడు మరుభూమిని తలపిస్తోంది. ఆదేశంలో ఏ మూలకు వెళ్లినా క్షిపణిదాడుల్లో ధ్వంసం అయిన శిథిలభవనాలే కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్ పైయుద్ధం ప్రకటించినప్పటి నుంచి గడచిన రెండేళ్లలో రష్యాలో జరిగిన పరిణామాలు పుతిన్‌కు పట్టుపెరిగిందనే తెలుస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం నుంచి పుతిన్ వైఖరిలో కూడా మార్పు కనిపించింది. పాశ్చాత్య వ్యతిరేకవైఖరి మరింత బలపడుతున్నది. తనకు ఎదురునిలిచిన వ్యవస్థలను తొక్కేయడం అనేది పుతిన్‌కు అలవాటుగామారింది. ఈ యుద్ధంతో నష్టపోయింది మాత్రం ఉక్రెయిన్ అని నిస్సందేహంగా చెప్పాలి. ఒకవిధంగా ఇప్పుడు ఉక్రెయిన్ పరిస్థితిని చూస్తే మరణశయ్యపై చేరినట్లు తెలుస్తోంది. ఇరువైపులా భారీ నష్టాలు చవిచూసాయి. ఉక్రెయిన్‌లో రష్యా చేసిన విధ్వంసం చూస్తే కొన్ని లక్షలకోట్లు వ్యయం చేసినా పునరుద్ధరించడం కష్టం అని స్పష్టం అవుతోంది. పాత రష్యా కూటమిని ఏకీకృతం చేసే లక్ష్యంతో ఉన్న పుతిన్ పాత సామ్రాజ్యం సాధించుకునే తపనలోనే ఉన్నారు. అందులో భాగంగానే 2014లో ఉక్రెయిన్ అంతర్భాగంగా ఉన్న క్రిమియాను దండయాత్రతో స్వాధీనం చేసుకుంది. డాన్‌బాస్‌లో మొట్టమొదటిసారి రష్యా సైన్యం జోక్యం చేసుకుంది. వాస్తవానికి ఉక్రెయిన్‌పై దండయాత్రను రష్యాలోనే విపక్షం గళమెత్తింది. యుద్ధం వద్దని కూడా నినాదాలు చేసింది. ఎక్కడా విపక్షవాణి వినిపించకుండా చేయడంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తనలక్ష్యాలు సాధించుకోగలిగారు. ఇంటా బయటా కూడా తనకు శత్రువులు కనిపించకూడదన్న లక్ష్యంతో పనిచేసినట్లుగానే ఇటీవలి పరిణామాలు స్పష్టంచేసాయి. అసలు ఉక్రెయిన్‌పై యుద్ధం దేనికి? అన్న ప్రశ్నలు వస్తుంటే కేవలం నాటో సభ్యత్వం కోరిందన్న కారణంగానే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించిందా? లేక ఉక్రెయిన్‌పై ఎందుకంత కక్షకట్టిందిఅంటే ఒకప్పుడు కూటమిలో ఉన్నకాలంలో అతిపెద్ద అణువిద్యుత్ కర్మాగారం ఉక్రెయిన్‌లోనే ఉంది. దీనికితోడు వనరుల దృష్ట్యాకూడా ఇతర దేశాలతోపోలిస్తే ఉక్రెయిన్ ఎంతో మెరుగుపడింది. ఈసంపద ఒకప్పుడు రష్యా ఆధీనంలో ఉండేది. అటువంటిది స్వతంత్ర ప్రతిపత్తి కావాలని పట్టుబట్టడం, కూటమి దేశాలు చీలిపోయిన తర్వాత ఉక్రెయిన్ మొదటిసారిగా స్వతంత్ర దేశంగా ప్రకటించుకోవడం వంటి పరిణామాలే రష్యా పుతిన్‌కు మింగుడు పడనివిగా ఉన్నాయి. వాస్తవానికి 59శాతం మంది రష్యన్లు ఐరోపా కూటమిలోనే రష్యాఉండాలని కోరుతున్నారు. ప్రపంచ శాంతికి నాటో, రష్యా ముప్పు ఎంతమాత్రం లేదని కూడా ప్రజల నాడి తెలియజేసింది. అయినా కూడా సామ్రాజ్య విస్తరణకోసమే అన్నట్లుగా పుతిన్ ఈదండయాత్రను కొనసాగించారు. ఉక్రెయిన్‌తోపాటు, ఫిన్‌ల్యాండ్, ఎస్తోనియా, లాత్వియా, బెలారస్, నార్వే, ఉక్రెయిన్ దేశాలు సరిహద్దులుగా ఉన్నాయి. వీటికితోడు ఒకప్పటి కూటమి దేశాలు కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలుకూడా ఉన్నాయి. ఉత్తరకొరియా, చైనా, మంగోలియాలతోకూడా పుతిన్ దేశానికి సరిహద్దులు ఉన్నాయి. ఈ సరిహద్దులను పరిరక్షించుకోవడం ఇప్పుడు ఈ దేశాలకు పుతిన్‌వైఖరి వల్ల సమస్యాత్మకంగా మారుతున్నదనే చెప్పాలి. నాటో విస్తరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్న పుతిన్ ఉక్రెయిన్ సభ్యదేశంగా చేరితే నాటో స్థావరాలన్నీ అక్కడకు మారతాయన్న భావన ఆయనలో బలంగా నాటుకుంది. అదే జరిగితే రష్యాకు పెనుముప్పు తప్పదని, ప్రత్యేకించి తనకు భద్రత కూడా సవాల్‌గా మారుతుందని భావించినందువల్లనే ముందు ఉక్రెయిన్‌నే లక్ష్యంగా చేసుకుని రెండేళ్లుగా యుద్ధం కొనసాగిస్తున్నారు. కొందరు అంతర్జాతీయ పరిశీలకుల అంచనాలనుచూస్తే ఆశ్చర్యకర అంశాలు బయటపడుతున్నాయి. పుతిన్‌లో అధికార దాహం పెరిగిందని చెపుతున్నారు. ఒకప్పుడు ఉక్రెయిన్ సార్వభౌమ స్వతంత్ర దేశమని తన భద్రత నిర్ణయాలు సొంతంగానే తీసుకుంటుందని చెప్పిన పుతిన్ ఇప్పుడు ఎంతమాత్రం కాదని, రష్యాలో అంతర్భాగమని ప్రకటించడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. ఒకనాడు సోవియట్ యూనియన్ ప్రపంచంలో రెండో సూపర్‌పవర్‌గా కొనసాగింది. అలాంటి రష్యా ఇప్పుడు అధికార దాహం, సామ్రాజ్య విస్తరణకాంక్షతో రగిలిపోతోందని అంతర్జాతీయ నిపుణులు చెపుతున్న భాష్యం కూడా కాదనలేం. ఇందుకు ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా కొనసాగిస్తున్న యుద్ధమే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పాలి. పాశ్చాత్య దేశాల్లో ఉన్న బలహీనతలు, కవ్వింపు చర్యలతో ఇప్పుడు పుతిన్‌లో అహం పెరగడానికి కారణాలని కూడా పుతిన్ మిత్రులే చెపుతున్నారు. ఒకప్పుడు నాటోకు పూర్తి సహకారం ఇస్తామని చెప్పిన పుతిన్‌కు ఇప్పుడు నాటో ఒక పెద్ద ముప్పు అని చెప్పడం వింతగా ఉందని నాటోకూటమి నేతల విశ్లేషణలను పరిగణనలోనికి తీసుకుంటేఅగ్రరాజ్యంగా రష్యాను తీర్చిదిద్దాలన్న ఏకైక కాంక్ష ఒక్కటే పుతిన్‌కు ఉన్నట్లు స్పష్టంఅవుతోంది. వీటన్నింటినీ నిశితంగా పరిశీలిస్తే యుద్ధకాంక్ష బలపడటం, పాత రష్యా యూనియన్‌ను కొనసాగించాలన్న తపన పుతిన్‌లో కనిపిస్తున్నాయి. అదే జరిగితే మళ్లీ యూరోపియన్ యూనియన్‌కు భద్రత ముప్పు, నాటో కూటమికి సైతం సవాళ్లు తప్పవని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

సమాజానికి సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



అంబేద్కర్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న మందుబాబుల ఆగడాలు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతిమించిపోతూఉన్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యంమత్తులో వాహనాలు నడపొద్దనిఅధికారులుహెచ్చరిస్తూనేఉన్నారు. అయినా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నామో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీతాగుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో రాత్రిపూట తాగిసీసాలు పగులగొడుతున్నారు. పాఠశాలల వాతావరణంకలుషితం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలోని మద్యంషాపులవద్ద ఉంది. అధికారులు స్పందించి మద్యం షాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పర్యాటకాన్ని అభివృద్ధి చేయండి

తెలంగాణ రాష్ట్రరాజధానిహైదరాబాద్ నగరంఎంతో మంది నవాబులు, రాజులు పరిపాలించిన చారిత్రకనేపథ్యం కలిగిన నగరం మన భాగ్యనగరం. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండకోట, పబ్లిక్‌గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలాఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. దేవాలయాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇంకా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి పర్యాటక అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి.

- ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### అతిక్రమిస్తున్న రూల్స్

ట్రాఫిక్ రూల్స్ చాలా మంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లుపెట్టేసిచేతులు దులుపేసుకుంటున్నారు. ముఖ్యంగా మాల్స్ దగ్గర పార్కింగ్ వరెస్ట్‌గా తయారైంది.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

### మానవత్వమే మనిషి కులం

వందలఏళ్ల క్రితం ఆదిమానవుడి ఆకారం నుండి మనిషిగా రూపాంతరం చెందిన తర్వాత నాడు కళ్లతోనూ, నోటితోనే భావాన్ని పలికించిన మనిషికి ఏ భాషా, ఏ కులం తెలియదు. ఏ మాయామర్మం తెలియదు. కొంచెం కొంచెం ఏదో ఒక భాషను పలకడం మొదలయ్యాక మనసుల్లోని భావాలకు బాహ్యరూపమిచ్చి ముందుగా జంతువులకు, మనుషులకు తర్వాత ఆడ, మగ, తేడాలతో మొదలై ఒక్కొక్కరు పొట్టకూటికోసం ఒక్కో పని చేసుకుంటూ వృత్తిపరంగా వివిధ పేర్లతో పిలవడినవే కులాలైతే, వాటి మూలాలు మరచి సంస్కారాన్ని విడిచి ఎవరికి వారే గొప్పగా చెప్పుకుని ఎదుటివారిని తక్కువగా చూసే సంస్కృతి విషబీజాలు నాటుకుని, మొక్కలుగా మానులుగా వేళ్లానుకుంది. ఇది కొంతవరకు బాగానే అందరికీ సాధ్యం కాకపోయినా తనకులాన్ని, మతాన్నిఎంత ఉన్నతంగా భావిస్తారో ఇంకో కులాన్ని మతాన్నికూడా అంతే ఉన్నతంగా భావించి మానవత్వమే మతమనుకుంటే ప్రపంచమంతా వసుధైక కుటుంబం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### మొక్కలు పెంచాలి

ఆదాయ వనరులుగా పల్లెప్రకృతివనాలను తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలి. కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద పండ్ల మొక్కలు పెంచి వాటిని ఆదాయ వనరుగా మార్చాలి. అంతేకాదు ఇప్పటికే పెంచిన కొనోకార్పస్ చెట్లను తొలగించి వాటిస్థానంలో గ్రామ పంచాయతీకి ఉపయోగపడే వేప చింత ఎర్ర చెందనం మొక్కలు పెంచాలి. ఇలా చేయడం మూలంగా ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయతీలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ దిశగా అడుగులు పడాలి.

-భారత అవినాష్, జనగామ

### ఉచిత కరెంటు అందరికి అందాలి

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమపార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. తద్వారా మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలి.

-కె. శ్రీనివాస్, జనగామ


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సహేతుకమైన పన్నుల విధానం అవసరం

**కోటీశ్వరుల పై ఒకే ఒక్కమారు మూడుశాతం పన్నువేస్తే ఐదు సంవత్సరాల పాటు హెల్త్‌మిషన్‌ను నిరాఘాటంగానిర్వహించవచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధులు కొరత వుండ దు. 2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20శాతం పన్నువేస్తే రూ.1.79 లక్షలు కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథమిక పాఠశాల టీచర్లలో 50లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వవచ్చు. పేరుమోసిన బడా కంపెనీలపై ఒకటి, రెండుశాతం పన్నువేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించవచ్చునని రకరకాల మార్గాలను ఆక్స్ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడం లేదు.**

**పి.సతీష్**

దేశంలో వసూలు అయ్యే పన్నుల శాతం అంతకంతకూ పెరుగుతోందని, 2022-23లో దేశ ప్రత్యక్ష పన్నుల స్థూల వసూళ్లు రూ.19.72 లక్షల కోట్లకు చేరుకున్నాయని, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుందని పాలకపక్ష పెద్దలు ఊదరగొడుతున్నారు. అయితే, వసూళ్లలో ప్రత్యక్ష పన్నుల కన్నా పరోక్ష పన్నుల వాటా ఎక్కువగా ఉంటోందనేది తిరుగులేని వాస్తవం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతి నెలా జి.ఎస్‌టీ వసూళ్ల మొత్తం వివరాలు తెలియ జేస్తూ ట్వీట్‌లు పెడుతున్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న పన్ను విధానాల వల్ల దేశంలో నెలకు సగటున రూ.1,60,000 కోట్లు జిఎస్‌టి వసూళ్లు అవుతున్నాయని, ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వ ఘనతగా అభివర్ణిస్తున్నారు. పరోక్ష పన్నుల వసూళ్లను లోతుగా పరిశీలిస్తే అనేక వాస్తవాలు మనకు తెలుస్తాయి. కేంద్రం వసూలు చేస్తున్న పరోక్ష పన్నులు 2020-21 నుంచి 50% పెరిగాయి. అంటే పరోక్ష పన్నులు పెరగడం అంటే, సామాన్యుల నడ్డి విరవడమే. ఇటీవలి సంవత్సరాలలో పరోక్ష పన్నులు పెరుగుతున్నందున మొత్తం పన్నుల వాటాలో ప్రత్యక్ష పన్నుల వాటా క్షీణత కనబడుతుంది. పరోక్ష పన్నులు పెరగడం అంటే, ప్రజలు చేసే వ్యయం పెరిగిందని, కనుక ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని అనుకోవాలని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. కానీ, ఇది సత్యదూరం. నిజానికి పరోక్ష పన్నులు పెరగడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ తింటాయి. ఏదైనా ఉత్పత్తిని కొనుగోలు చేస్తే, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా, పరోక్ష పన్నులు ప్రతి ఒక్కరూ చెల్లించవలసి ఉంటుంది. పేద, ధనికులు ఇద్దరూ ఒకే రేటుతో చెల్లిస్తారు. ప్రత్యేక్ష పన్నులు అంత్యంత ప్రగతిశీల పన్ను విధానాలుగా పరిగణించబడతాయి. ఎందుకంటే అవి ప్రజల ఆదాయస్థాయిలను బట్టి ఉంటాయి. సాధారణంగా, ఆదాయం పెరిగిన పన్ను చెల్లింపుదారులు అధిక రేటుతో చెల్లిస్తారు. జీఎస్టీ వల్ల పేదలు, సంపన్నుల కంటే ఎక్కువ పన్ను చెల్లిస్తారు. పరోక్ష పన్నుల వసూళ్ల ఇబ్బడిముబ్బడిగా పెరగడం దేనికి సంకేతం? ప్రజలపై పడుతున్న భారాలకి ఇది నిదర్శనం కాదా అని ప్రజానుకూల ఆర్థికవేత్తలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పరోక్ష పన్నుల మోత మోగిపోతోంది. ఒక రొట్టె తిని ఆకలి తీర్చుకునే బిచ్చగాడు సైతం ఈపన్నుల భారంనుండి తప్పించుకోలేకపోతున్నాడు. మనదేశంలో వసూలు అయ్యే ప్రత్యక్ష పన్నుల వాటా క్రమేపీ తగ్గిపోతోంది. 2013-14లో మన దేశం మొత్తం పన్నుల్లో 56.32% వాటాగా ఉన్న ప్రత్యక్ష పన్నులు 2020-21లో 46.84%కి, 2019-20లో 52.42%కి, 2018-19లో 54.83కి తగ్గాయి. 2022-23లో ఇది 54.62 గా ఉంది. ఒక అధ్యయనం ప్రకారం 5సంవత్సరాలలో, వ్యక్తుల నుండి ప్రభుత్వ పన్ను వసూళ్లు 26%, కార్పొరేట్ల నుండి 24% మాత్రమే. 2018- 19, 2022-23 మధ్య భారతదేశంలో వ్యక్తిగత పన్ను వసూళ్లు 76% పెరిగాయి. కానీ వసూలు చేసిన పన్నులో కార్పొరేట్ వాటా కేవలం 24.45 మాత్రమే ఉంది. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్‌తోసహా వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 2018-19 లో రూ.4,73,173 కోట్లుగా ఉన్నాయి. ఇది 2022-23లో రూ.8,33, 307కోట్లకు పెరిగిందనిసెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెని ఉటంకిస్తూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు గత ఐదేళ్ల నుండి ఏ మాత్రం ఉపశమనం ఇవ్వట్లేదు. మరోవైపు కార్పొరేట్‌లకు పన్నుతగ్గింపుతోబాటు, వారు బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలు కూడా(దాదాపు రూ15లక్షల కోట్లు) ఈ 10ఏళ్లలో మాఫీచేశాయి. ప్రత్యక్ష పన్నుల భారం మధ్య తరగతి ప్రజల నడ్డివిరుస్తోంది. ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు చూస్తే, కార్పొరేట్‌ల కన్నా వ్యక్తిగత పన్నుకట్టే వారి పన్నుల శాతం




పెరుగుతోందని మనకు అర్థంఅవుతోంది. 2013-24 సంవత్సరంలో కార్పొరేట్ టాక్స్ రూపంలో రూ.9.23 లక్షల కోట్లు వసూలు అవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇది దేశ జిడిపిలో 3.11%గా ఉంది. అదే సమయంలో వ్యక్తిగత ఆదాయపు పన్ను కట్టేవారి నుంచి రూ.10.22 లక్షలకోట్లు వసూలు అవుతాయని అంచనా. ఇది దేశ జిడిపిలో 3.45% ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ టాక్స్‌ద్వారా రూ.10.43లక్షల కోట్లు, వ్యక్తిగత పన్ను ఆదాయం ద్వారా రూ.11.56లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని అర్థం ఏమిటి? కార్పొరేట్ కంపెనీలు నష్టాల్లోఉన్నాయా, లేదా తక్కువ లాభాలు ఆర్జిస్తున్నాయా? వివరాల్లోకి వెళ్తే వాస్తవాలు దిగ్భ్రాంతి గొలుపుతున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వారి నివేదిక ప్రకారం 2018-19నుండి 2012-22 మధ్యలో 35,000 కంపెనీల పన్నులు చెల్లించక ముందు లాభాలు 144%పెరిగితే, పన్ను చెల్లించాక లాభాలు 244% పెరిగాయి. సెప్టెంబర్, 2019 నుంచి కార్పొరేట్ పన్ను 22%నికి తగ్గించడం (కొన్నిస్టార్‌అప్, ఇతర కంపెనీలకు 15% మాత్రమే)దీనికి ప్రధాన కారణం. ఈ మధ్య కాలంలో లిస్టింగ్ అయిన 5000 కంపెనీల వివరాలు 2018-19 నుండి 2022-23 మధ్యకాలంలో పరిశీలిస్తే, పన్ను చెల్లింపు ముందు ఆ కంపెనీల లాభాలు 128%పెరిగితే, పన్ను చెల్లించాక లాభాలు 186% పెరిగాయి. కార్పొరేట్ టాక్స్ చెల్లింపులు మాత్రంకేవలం 35% పెరిగింది. దీనర్థం కార్పొరేట్ కంపెనీలు లాభాలు జుర్రుకుంటున్నా, పన్నుల చెల్లింపు (15%నుంచి 22%) సాధారణ స్థాయిలో ఉంది. మధ్య తరగతి ప్రజల ఆదాయంలో 31.2 ఆదాయపు పన్ను (సర్చార్జితో సహా) ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఇంతకనిష్ట స్థాయిలో కార్పొరేట్ పన్నులు వసూలు చేస్తున్నా, ఈకార్పొరేట్ కంపెనీలు ఏడాపెడా లాభాలు అప్పనంగా వెనకేస్తున్నారు తప్ప, ఉద్యోగ, ఉపాధి కల్పన ఏమాత్రం చేయడంలేదు. ఇది ఆందోళనకరం. సామాన్య మధ్యతరగతి పై ధరాభారం కొనసాగుతున్నా, ద్రవ్యోల్బణం నివారణకు ఎలాంటి నివారణ చర్యలులేవు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే పరిస్థితి ఉన్నా, దాన్నుంచి సామాన్యులకు ఊరట నిచ్చే ఎలాంటి చర్యను బడ్జెట్‌లో ప్రతిపాదించలేదు. ధరల స్థిరీకరణ నిధి ప్రస్తావన లేదు. అసంఘటిత రంగ కార్మికుల రక్షణకు, కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ఎలాంటి కేటాయింపులు లేవు. వీటన్నింటి మూలంగా దేశంలో ఆదాయఅసమానతలు ప్రజ్వరిల్లుతున్నాయి. ఆర్‌బిఐ తాజాగా నిర్వహించిన వినియోగదారుల సర్వే90% భారతీయులు రూ.25వేల కంటే తక్కువ సంపాదిస్తున్నారని, వారి జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయని పేర్కొంది. 32 కోట్ల మంది కార్మికులు రోజులకు 375 కనీస వేతనం కూడా పొందడం లేదు. 52% కార్మికుల స్వయం ఉపాధిలో ఉన్నారు. వీరిలో మెజారిటీ వీధుల్లో అమ్ముకునే చిన్నచిన్న వ్యాపారులు, కూరగాయలు అమ్ముకునే వారు. వీరికి ఎటువంటి సామాజిక భద్రత లేదు. మొత్తం కార్మికులలో 9.7% కార్మికులు మాత్రమే శాశ్వత స్వభావం ఉన్న ఉద్యోగాలలో ఉన్నారు. మొత్తంగా చూస్తే 93% కార్మికులకు ఎటువంటి సామాజిక భద్రత లేదు. దేశంలోని వంద మంది సంపన్నుల దగ్గరి రూ.60లక్షల కోట్లు పైబడి పోగడి ఉంది. అందులో ఎగువున వున్న పది మంది శత కోటీశ్వరుల దగ్గర రూ.27.52 లక్షల కోట్లు పోగుబడ్డాయి. కోటీశ్వరుల పై ఒకే ఒక్కమారు మూడుశాతం పన్నువేస్తే ఐదు సంవత్సరాల పాటు హెల్త్‌మిషన్‌ను నిరాఘాటంగా నిర్వహించవచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధులు కొరత వుండదు. 2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20 శాతం పన్నువేస్తే రూ. 1.79 లక్షలు కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథ మిక పాఠశాల టీచర్లలో 50 లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వవచ్చు. పేరుమోసిన బడా కంపెనీలపై ఒకటి, రెండుశాతం పన్ను వేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించవచ్చునని రకరకాల మార్గాలను ఆక్స్ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడంలేదు. సంపద కేంద్రీకృతం కాకుండా చూడాలంటే, సహేతుకమైన పన్నుల విధానం అమలు తప్పనిసరి అవుతుంది. ●

# భద్రతా మండలిని సంస్కరించాలి

**కనుమ ఎల్లారెడ్డి**

ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలిలో ఎప్పటి నుంచో ఐదు దేశాలకే శాశ్వత హోదాఉంది. ఆరవ దేశం చేరికపై భారత్ పేరు అప్పుడప్పుడు వినిపించినా అదంతా ఓనాటకం. శాశ్వతహోదా ఉన్న దేశాలు అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ మొదలగు దేశాలు ఏనాడైనా సమష్టిగా కూర్చొని మాటలాడుకున్నట్లు ఎక్కడా కనిపించదు. ఉట్టిగానే భారత్‌కు శాశ్వత హోదా ఇవ్వడం సముచితం అని ఆయాదేశాలు పలుకుతున్నా అది నెరవేరేది కాదు. చైనా ఏనాడు కూడా భారత్‌కు మద్దతు ఇవ్వదు. భారత్‌కు ఆరవ దేశంగా అవకాశం ఇవ్వదు. పైగా అడ్డుపుల్ల వేస్తుంది. అన్ని దేశాలు ఒకవేళ ఒప్పుకున్నా తనకున్న వీటో అధికారంతో తోసిపుచ్చుతుంది. అందుకే ఆయా రాజ్యాలు ఏక సమావేశం కావడం లేదు. ఇదంతా వీటో పవర్ తెస్తున్న చిక్కు. ముందు వీటో పవర్ రద్దు చేయాలి. ఈ పవర్‌రద్దు చేయాలి అంటే అదిఅగ్ర దేశంతోసహా అన్ని రాజ్యాలు పూనుకోవాలి. దానికి అవి సుముఖంగా ఉండవు. భద్రతా మండలిలో తలవని తలంపుగా భారత్ శాశ్వత హోదాలో చేరితే అటుచైనా, ఇటుపాక్ తాళలేవు. భారత్ చేరికను అవి ఎట్టి పరిస్థితుల్లో చేరానివ్వవు. ఇక్కడ పాక్‌కు ఆ అధికారం లేకపోయినా నక్కజిత్తులతో అది శాశ్వత రాజ్యాలతో రాయబారం నడుపుతుంది. ఫ్రాన్స్ దేశం భారత్‌కు సంపూర్ణ మద్దతు అంటుంది. కాని ఆచరణలో అది జరగదు. రష్యా అయితే ఒకే మాట మీద నిలబడుతుంది. భారత్‌కు అన్ని హంగులు, లక్షణాలు ఉన్నాయి అని చెబుతుంది. ఇలా నాలుగు శాశ్వత రాజ్యాలు చెప్పకనే చెబుతాయి. కాని చైనా మాట వరుసకు కూడా భారత్ పేరు ఎత్తదు. ఆరవ దేశంగా భారత్‌యే కాక సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, జర్మనీ ఇత్యాది దేశాలు కూడా భద్రతా మండలిలో శాశ్వత హోదాలో చేరాలి అని ఉవ్విళ్లూరుతున్నాయి. కాని అది నెరవేరే లక్ష్యం కనుచూపు మేరలోకనిపించడం లేదు. అసలు ఏ దేశాన్ని కూడా చేర్చుకోవాలని అనే ధ్యాస కూడా లేదు. మాదే జరగాలి. మేము మాత్రమే ఉండాలి అనే ధోరణి కనిపిస్తోంది. సంస్కరణలు ఎన్నో చేస్తున్నాయి. అటువంటప్పుడు భద్రతా మండలిలో ఎందుకు సంస్కరణలు తేలేకపోతున్నారు. శాశ్వత హోదాగల దేశాలు ఆలోచించాలి. ఊహు అటువంటివి ఆయా దేశాలు ఆలోచించవు. వివిధ దేశాల శిఖరాగ్ర సమావేశాలలో భద్రతా మండలిని సంస్కరిస్తాం అని ఊదరగొడుతుంటాయి. అప్పుడు మాత్రమే భారత్ పేరు గుర్తువస్తుంది. తర్వాత ఆ ఊసే ఉండదు. ఆ రాజ్యాలు వివిధ రాజకీయాలతోను, కార్యకలాపాలతోను మునిగి ఉంటాయి. వాస్తవంగా చొరవ తీసుకోవాలి. అంటే అమెరికానే ముందడుగు వేయాలి. క్యాలెంటరు ఇయర్‌లో భద్రతామండలి సమావేశం కేవలం శాశ్వత సభ్యదేశాలే పాల్గొనాలి అని ఒకతారీఖు కేటాయించాలి. ఆ సభ్య దేశాల సమావేశంలో ఒక ఆచరణాత్మక నిర్ణయాన్ని ఉమ్మడిగా ప్రకటించాలి. వీటో అధికారం రద్దు చేయాలి. ఒకవేళ సమావేశానికి ఏ దేశమైనా హాజరు కాకపోతే తొలగించి మరో దేశాన్ని చేర్చుకునే అంశాన్ని పరిశీలించాలి. ఇదంతా పారదర్శకంగా జరగాలి. సభ్య దేశాలు అన్ని ఒక మాటకు కట్టుబడిఉండాలి. అప్పుడు కాని భద్రతా మండలిలో ఆరవ దేశంకాదు. మరిన్ని దేశాలు చేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే భద్రతా మండలిలో సంస్కరణలు జరగవు. అంతా ఎండమావే. విస్తరణ అనే మాట ఉండదు. ●

# ఉక్కు ఉద్యమానికి ముగింపు లేదా?

**రామ కిష్టయ్య సంగన భట్ల**

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెరలేచి మూడేళ్లు అయింది. విశాఖపట్టణంలో ఉక్కుపరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుడి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృతరావు, పత్తి శేషయ్యలాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970 లో దానం చేశారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10 వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.3897.28 కోట్లఅంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తికావడానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సిఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై, ఫలితంగా 80నుండి 1983 వరకు విశాఖ ఉక్కుకర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్-కో సమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై జరిగింది. 1982 ఫిబ్రవరి రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ ఉండి విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్‌స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగం ఉక్కు తయారీదారు. ఇది, విశాఖపట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9వేల కోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటిసారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతర సంస్థలపై ఆధారపడటంతో 1998-



2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమలా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మికసంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్రప్రభుత్వం దిగివచ్చి ఎక్కువ వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారతదేశంలో తీరప్రాంతలో ఉన్న ఉక్కు కర్మాగారం 3.6ఎంటిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3 ఎం.టికి పంపించే రూ.8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిపాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం భారదేశం, ఆసియా మైనర్‌లలోనే అతిపెద్దది. సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19మహమ్మారి, మార్కెట్ తిరోగమన కారణాల వల్లే 7.3మిలియన్ టన్నుల ఉత్పత్తిసామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడం వల్ల యేటా విశాఖ స్టీల్ సుమారు మూడువేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటాస్టీల్, స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడిసరుకు సమకూర్పులేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధారపడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరోరెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్ర ప్రవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణత్యాగంతో పోరాడి సాధించకున్న విశాఖ ఉక్కుసంస్థ నేడు ప్రవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. 'విశాఖ ఉక్కువ ఆంధ్రప్రదేశ్ ప్రజలహక్కు' అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్‌ఆర్సీపీతో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటి (జెఎసి)పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్రప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిలపక్ష సమావేశాలు, కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికి ఉధృతంఅవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని మూడేళ్లు పూర్తి అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ నిర్ణయం మానుకోవాలి. ●

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
26-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 26 పేజీలు: 10+4 వెల: 6.50




# సీట్లసర్దుబాటులో మమతతోనే మడతపేచీ



## అసోం, మేఘాలయ ఆఫర్ ఇస్తున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాదిపార్టీలతో సీట్ల సర్దుబాటుచేసుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇపుడు పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో సీట్ల సర్దుబాటు శిరోభారం కానున్నది. సమస్యలు, చిక్కులు సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్నినెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇండియా బ్లాక్ తన ప్రచారాన్ని బిజెపిని కట్టడిచేసేందుకు నిర్ణయించుకుంది. సీట్ల సర్దుబాటుపరంగా బెంగాల్‌లో మమతా బెనర్జీ టిఎంసి దిగిరావడం లేదు. ఎన్నికల్లో సోలోగానే వెళతామని ఇప్పటికే సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. మరోవైపు అస్సాం, మేఘాలయల్లోకూడా కొన్నిస్థానాలి స్తామని ఆఫర్ ఇస్తున్నా టిఎంసి పట్టించుకోడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్‌పరంగాచూస్తే చీఫ్ అధిర్‌రంజన్‌చౌదరి పదిస్థానాలు కావాలని కోరుతుంటే టిఎంసి మాత్రం కేవలం రెండే రెండుస్థానాలకు ఆఫర్‌ఇచ్చింది.

కాంగ్రెస్ పార్టీ తమ ప్రతిపాదనలన్నింటినీ తిరస్కరించిందని అందువల్లనే మేం సోలోగా వెళుతున్నామని బెనర్జీ వెల్లడించిన వెంటనే కాంగ్రెస్ చీఫ్ అధిర్‌రంజన్‌చౌదరి మమతా బెనర్జీ పచ్చి అవకాశవాది అంటూ ధ్వజమెత్తారు. ఈరెండుపార్టీలు బెంగాల్‌లో ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాయి. దీనికితోడు అధిర్‌రంజన్ టిఎంసీని మరోసారి ఇరుకునపెడుతూ ఆపార్టీలోనే అంతర్గతంగా కాంగ్రెస్‌తో వెళ్లాలా వద్దా అని సతమతం అవుతున్నారని విమర్శించారు. వారు సందిగ్ధంలో ఉన్నారని, అధికారికంగా కూటమి ముగిసిందని కూడా చెప్పలేకపోతున్నారని, పార్టీలో ఒక వర్గం సోలోగానే వెళ్లాలని డిమాండ్‌చేస్తోందని, ఇండియా కూటమి కాకుండా వెళ్లాలని చెపుతున్నారని అయితే బెంగాల్‌లోని మైనార్టీల ఓట్లు వారికి దక్కవని అధిర్ అన్నారు. మరో వర్గం కాంగ్రెస్‌తో జతకలవాలని, కూటమితోను కలిసి వెళ్లాలనికోరుతుంటూ మూడో వర్గం ఎటూచెప్ప లేని స్థితిలో ఉందన్నారు. కూటమికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే మోడీప్రభుత్వం ఈడీ, సిబిఐ లను తమపైకి ఎక్కుపెడుతుందన్న భయాలు వ్యక్తంచేస్తున్నారని అందువల్లనే టిఎంసి సీట్ల సర్దుబాటుకు రాలేకపోతున్నదన్నారు. వీటన్నింటి క్రమంలో మమతా బెనర్జీ రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో పాల్గొనలేదు. ఇందుకోసం ఇపుడు హడావిడిగా అయినా ఉమ్మడిప్రచారం కొనసాగించాలని ప్రముఖులు సూచిస్తున్నారు.

ఇక మహారాష్ట్రలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. మహావికాస్ అగాడి, కాంగ్రెస్, శివసేన, శరద్ పవార్ ఎన్సీపీలతో చర్చలు తుదిదశలో ఉన్నాయి. ప్రతిష్టంభన తొలగించేందుకు రాహుల్ ఒకసారి థాకరేతో మాట్లాడారని సమాచారం. ముంబయిలో ఆరు లోక్‌షభ స్థానాలు అంటే ముంబయి సౌత్‌సెంట్రల్; ముంబయి నార్త్ సెంట్రల్, ముంబయి నార్త్‌వెస్ట్ స్థానాల్లో పోటీకి కోరుతోంది.

థాకరే 18 లోక్‌సభస్థానాల్లో పోటీచేయాలని వాటిలోముంబయి, ముంబయి సౌత్, ముంబయి నార్త్‌వెస్ట్, ముంబయి నార్త్ ఈస్ట్, ముంబయి సౌత్ సెంట్రల్ స్థానాలున్నాయి. ఇద్దరు నాయకులు గంటకుపైగా చర్చలుజరిపి ఈ అనిశ్చితిని తొలగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ నుంచి ముగ్గురు సీనియర్ నాయకులు మిలింద్ దియోరా, అశోక్‌చవాన్, బాబా సిద్ధికీలు పార్టీని వీడి వెళ్లిపోయారు. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్ మాట్లాడుతూ ఎలాంటి అసమ్మతి కూటమివైపునుంచి లేదని, వివాదాలుకూడా లేవని ఎంవిఎ మిత్రపక్షాలు సజావుగా కొనసాగిస్తున్నాయన్నారు. సమన్వయం లేకపోవడంవల్ల అధికారంలోని మహాయుతికే దిక్కుతోచడం లేదన్నారు.



# మూడునెలలపాటు మన్‌కీబాత్‌కు విరామం

## మార్చిలోనే ఎన్నికల నోటిఫికేషన్ సంకేతాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** సార్వత్రిక ఎన్నికలకు కోడ్ అమలులోకి రానున్న క్రమంలో మూడునెలల పాటు మన్‌కీబాత్ కార్యక్రమం ఉండదని ప్రధానిమోడీ వెల్లడించారు. మార్చినెలలోనే లోక్‌సభకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నట్లు ప్రధాని సంకేతాలిచ్చారు.ప్రతినెలా చివరి ఆది వారం దేశప్రజలనుద్దేశించి చేసే ప్రధాని రేడియో ప్రసంగం మన్‌కీబాత్ ఎంతోప్రజాదరణ పొందింది. వచ్చే రెండుమూడునెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమానికి మూడునెలలపాటు విరామం ఇస్తున్నట్లు ప్రధానిమోడీ వెల్లడించారు. తాజాగా 110వ ఎపిసోడ్‌లోప్రసంగించిన ఆయన గతంలో మాదిరిగానే ఈమార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకూ నిర్వహించిన 110 ఎపిసోడ్‌లుప్రభుత్వంతో ఎటువంటిప్రమేయం లేకుండా నిర్వహించామని, దేశ సామూహికశక్తి విజయానికి ఈప్రసారం అంకితమని మోడీ అన్నారు. ఇదిప్రజల కార్యక్రమమని ప్రజలకోసం ప్రజలచే రూపుదిద్దుకుందన్నారు. తదుపరి నిర్వహించేది 111వ ఎపిసోడ్ అని ఈ సంఖ్యకు విశిష్టత ఉందన్నారు. ఇంతకంటే గొప్ప విషయం ఏముంటుందన్నారు. ఇదిలాఉంటే 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోకూడా మన్‌కీబాత్ కార్యక్రమానికి విరామం ఇచ్చారు.

## బాణా సంచా ఫ్యాక్టరీలో పేలుడు ఎనిమిది మందిమృతి


లక్నో, ఫిబ్రవరి 25: రాష్ట్రంలోని కౌశాంబి జిల్లాలోని ఒక బాణాసంచాఫ్యాక్టరీలో సంభవించిన భారీ పేలుడులో ఎనిమిది మంది వ్యక్తులుమరణించారు. మరికొంతమంది తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి అగ్నిప్రమాదానికి గలకారణాలను అన్వేషిస్తున్నారు. ఇప్పటివరకూ ఫ్యాక్టరీలో చిక్కుకున్న పది మంది బాధితులను బయటికి తెచ్చారు. వీరిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

# జోడోన్యాయ్‌యాత్రలో రాహుల్‌తో నడిచిన అఖిలేష్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అగ్రామీదుగా వెళుతున్న యాత్రలో రాహుల్‌తోపాటు అఖిలేష్‌కూడా పాల్గొన్నారు. సమాజ్‌వాదిపార్టీ, కాంగ్రెస్ పార్టీలమధ్య సీట్ల పంపకాలపరంగా నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు ప్రియాంక గాంధీ రంగంలోకి దిగడంతో మొత్తం సీట్లు ఖరారు కాగలిగాయని నేతలు చెపుతున్నారు. ఈక్రమంలోనే అఖిలేష్ రాహుల్ జోడోయాత్రలో పాల్గొన్నారని అంచనా. పశ్చిమవైపునుంచి తూర్పునకు సాగించిన జోడోయాత్రతో ప్రతిపక్షాలన్నీ ఇపుడు ఒకే వేదికపైకి రాగలవన్న అంచనాతో ఉన్నారు. టిఎంసి చీఫ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ర్యాలీకి దూరంగా ఉన్నారు. ఆమె రాష్ట్రంలో జరిగినప్పటినుంచి కూడా ఆమె దూరంగానే వ్యవహరించారు. సీట్ల పంపకాల సందర్భంగా నెలకొన్న అభిప్రాయభేధాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. బెంగాల్‌లో తమకు ఎదురైన అనుభవంనుంచి బయటపడేందుకు కాంగ్రెస్ పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌కు అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లోకూడా కొన్ని స్థానాలు ఇచ్చేందుకు ఆఫర్ ఇచ్చింది. ఈ రాష్ట్రాల్లో టిఎంసి ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. కొన్ని చోట్ల కాంగ్రెస్‌ప్రతిపక్షంగా నిలిచింది. అఖిలేష్ యాదవ్‌ను కలుసుకోవడం ద్వారా ప్రియాంక గాంధీ వాద్రా జరిపిన విస్తృత చర్చలవల్లనే యుపిలో 17 స్థానాలకు కాంగ్రెస్ పోటీచేయనున్నట్లు తేలింది. ప్రతిగా కాంగ్రెస్ ఒక స్థానం మధ్యప్రదేశ్‌లోఎస్పీకి ఇస్తుంది. రాష్ట్రయూనిట్‌చీఫ్ కమల్‌నాథ్ ఉన్న స్థానాన్ని ఎస్పీకి ఇస్తోంది. యుపిలో కూడా రాయ్‌బరేలి, అమేథి వంటిస్థానాలతోపాటు వారణాసి స్థానంనుంచి కూడా కాంగ్రెస్ పోటీలో ఉంటుంది. ఇతర స్థానాల పరంగాచూస్తే కాన్పూర్‌నగర్; ఫతేపూర్‌సిక్రీ, బన్స్గాంవ్, షహారన్‌పూర్; ప్రయాగరాజ్; మహారాజ్‌గంజ్; అమ్రోహా, ఝాన్సీ, బులంద్‌షహర్, ఘజియాబాద్; మథురా, సీతాపూర్, బారాబంకి, డియోరియా స్థానాల్లో కాంగ్రెస్ పోటీలో ఉంటుంది. గత ఎన్నికల్లో బిజెపి 80 స్థానాల్లో 71స్థానాలు గెలిచింది. మిత్రపక్షం అప్నాదళ్ రెండుస్థానాల్లో గెలిచింది. 2019లో బిజెపి ఓట్లశాతం కూడా పెరిగింది. సంఖ్యాపరంగా స్థానాలు తగ్గాయి. పార్టీ 62 స్థానాల్లో గెలిచింది. సమాజ్‌వాదిపార్టీ ఐదుస్థానాలుగెలిచింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ పదిస్థానాల్లో గెలతిస్తే కాంగ్రెస్ కేవలం రాయ్ బరేలినుంచి మాత్రమే గెలిచింది.


# హౌతీలపై సంకీర్ణ సేనలు మళ్లీ వైమానిక దాడులు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారులు దాడులను ఆపకపోవడంతో సంకీర్ణ సేనలు నాలుగోసారి వైమానిక దాడులను చేపట్టాయి. ఈ విషయాన్ని పెంటగాన్ ధ్రువీకరించింది. అమెరికా, యుకె యుద్ధవిమానాలు మొత్తం ఎనిమిది ప్రదేశాల్లోని 18 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ముఖ్యంగా ఆయుధ నిల్వలు ఉన్న గోదాములు, డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, రాడార్లు, తిరుగుబాటుదారులు ఉపయోగించే హెలికాప్టర్‌ను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. మరోవైపు యుకె కూడా ఈ దాడులను ధ్రువీకరించింది. 'కచ్చితమైన గురితో చేసిన ఈ దాడులు హౌతీల సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. వారు ప్రపంచ వాణిజ్యాన్ని ఇబ్బంది పెట్టాలని చూడటమే కాకుండా.. అమాయకపు మెరైన్ల ప్రాణాలకు ప్రమాదంగా పరిణమించారు. నవంబరు నుంచి వాణిజ్య నౌకలపై 45 దాడులు చేశారు. తాజా దాడులకు ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, డెన్మార్క్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్ సహకరించాయి' అని పెంటగాన్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ మాట్లాడుతూ.. 'హౌతీలపై చర్యలకు అమెరికా ఏమాత్రం వెనుకాడదు. ప్రజలు ప్రాణాలను, స్వేచ్ఛా నౌకాయానం కొనసాగించి వాణిజ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకొంటుంది' అని అన్నారు. మరోవైపు హూతీలు తాజాగా అమెరికా పతాకంతో వెళుతున్న ఎంబి ట్రోన్ అనే చమురు ట్యాంకర్‌పై దాడి చేశారు. గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో ఈ దాడి జరిగింది. హౌతీ ప్రతినిధి యాహ్యా సారెయా ఆదివారం మాట్లాడుతూ.. 'పాలస్తీనాకు మద్దతుగా నౌకా మార్గంపై మా దాడులు కొనసాగుతాయి' అని పేర్కొన్నాడు.

అదే ప్రాంతంలో ఇటీవల ఓ క్షిపణి దాడి తర్వాత మంటల్లో చిక్కుకున్న ఒక వాణిజ్య నౌకకు భారత యుద్ధ నౌక సాయం అందించింది. బ్రిటన్‌కు చెందిన ఎంవి ఐలాండర్ అనే ఆ నౌకపైకి ఈ నెల 22న హూతీ మిలిటెంట్లు రెండు నౌకా విధ్వంసక బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించారు. ఆ నౌక నుంచి వచ్చిన అత్యవసర సందేశానికి మన నౌకాదళం స్పందించింది. ఆ ప్రాంతంలో మోహరించిన భారత డిస్ట్రాయర్ యుద్ధనౌక వెంటనే ఎంవి ఐలాండర్ వద్దకు చేరుకుంది. తొలుత నౌకలోకి చేరుకున్న నేవీ వైద్య బృందం.. గాయపడిన సిబ్బందికి చికిత్స అందించింది. అనంతరం పేలుడు పదార్థాల నిపుణులు పరిశీలనలు చేపట్టారు.

# సమాధిలోనే దైవసన్నిధిచేరిన ఆచార్యచంద్రశేఖర్‌జీ



**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఆధ్యాత్మిక జైనమతగురువు ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ సజీవంగా సమాధిలోకి వెళ్లారు. సల్లేఖ్‌నా పేరిట చేసే ఈ ఆచార సాంప్రదాయంలో జైనగురువు స్వచ్ఛందంగా సమాధిలోకి వెళ్లి తుదిశ్వాస విడిచేందవరకూ దీక్ష నిర్వహిస్తారు. ఈ ప్రక్రియనే జైన మతస్తులు ఆధ్యాత్మిక స్వచ్ఛతగా చెపుతుంటారు. ఛత్తీస్‌ఘర్‌లోని రాజ్‌నందన్‌గాంవ్ జిల్లా చంద్రగిరితీర్థ్ క్షేత్రంలో ఆచార్య సల్లేఖ్‌నా తీసుకున్నట్లు మఠం ప్రకటన వెలువరించింది. ఉదయం 2.35 గంటలకు సమాధుల్లోకి వెళ్లారని గడచిన మూడురోజులుగా సల్లేఖ్‌నా కొనసాగిస్తున్నారని దీనివల్ల స్వచ్ఛదంగానే తుదిశ్వాస విడిచేందుకు దీక్ష తీసుకుంటారన్నారు. ఆహారం, కనీసం ద్రవపదార్థాలు కూడా తీసుకోలేదనని జైన మతంప్రకటనలో వివరించింది. వాస్తవానికి మహరాజ్ గడచిన ఆరునెలలుగా డోంగార్‌ఘర్‌లోనే బసచేసారని, గత కొన్నిరోజులుగా అస్వస్థులయ్యారని మతంప్రతినిధులు చెప్పారు. గడచిన మూడురోజులనుంచే దీక్షనుప్రారంభించారని అన్నారు. ఆదివారంరోజే భారీ ప్రదర్శనగా అంతిమయాత్రను నిర్వహించి తుదిక్రతువులు కూడా పూర్తిచేసారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధానిమోడీ డోంగార్‌ఘర్ తీర్థ్ సందర్శించి ఆచార్య ఆశీస్సులు తీసుకున్నారు. ఆచార్య దైవసన్నిధికి చేరుకున్నారన్న సమాచారంతో ప్రధానిమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి కూడా ఆచార్య మహామునిరాజ్ సమాధిలో దైవసన్నిధికి వెళ్లారని, దేశానికి ప్రత్యేకంగా జైనమతానికి ఆధ్యాత్మికతను చాటిచెప్పిన మహనీయుడని అన్నారు.

# ఐఎన్‌ఎల్డీ చీఫ్ నాఫేసింగ్‌రాథీ కాల్చివేత

**ఛండీఘర్, ఫిబ్రవరి 25:** హర్యానాలో ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్ రాష్ట్ర చీఫ్ నాఫేసింగ్ రాథీని గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. పార్టీ సీనియర్‌నేతల సమాచారం ప్రకారం జజ్జర్ జిల్లాలో రాథీ తన ఎస్‌యువి వెళుతున్న సమయంలోనే సమీపంలోకి వచ్చిన గుర్తుతెలీని దుండగులు అతి దగ్గరనుంచి కాల్పులు జరిపి హతమార్చారని చెపుతున్నారు. జజ్జర్‌లోని బహదూర్‌ఘర్ పట్టణంలో ఈసంఘటన చోటుచేసుకుంది. ఐఎన్‌ఎల్డీ నేత అభయ్ చౌతాలా తమ నాయకుడు రాథీని దుండగులు కాల్చి చంపారని పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాథీకి సరైనభద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని, ఆతనికి ప్రాణ హాని ఉందని ముందునుంచే పలుపర్యాయాలు హెచ్చరించినా పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్‌చేసారు.



# డ్రైవర్‌లేకుండానే 70 కిలోమీటర్లు వెళ్లిన గూడ్స్ రైలు

**పఠాన్‌కోట్, ఫిబ్రవరి 25:** పంజాబ్‌లోని పఠాన్ కోట్‌ప్రాంతంలో డ్రైవర్‌లేకుండానే ఒకగూడ్స్ రైలు 70 కిలోమీటర్లు దూరంప్రయాణించి అందరినీ భయాందోళనలకు గురిచేసింది. డ్రైవర్ పఠాన్‌కోట్ స్టేషన్‌లో హాల్ట్ ఇచ్చేసమయంలో హ్యాండ్‌బ్రేక్ వేయడాన్ని మరిచిపోవడం వల్లనే ఇలా జరిగిందని రైల్వే అధికారులు చెపుతున్నారు. దీనితో ట్రాక్‌పై రైలు ముందుకు పోయిందని చెపుతున్నారు. రాళ్లను తీసుకెళుతున్న గూడ్స్ రైలు వంద కిలోమీటర్ల వేగంతో ఐదు స్టేషన్లను దాటి వెళ్లిపోయింది. చివరకు ఉచిబస్సీ స్టేషన్‌లో ఆగింది. రైల్వే అధికారి ఒకరు ట్రాక్‌లపై పెద్దపెద్ద దుంగలు, ఇసుకబస్తాలు వేయడంతో ఆపగలిగామని చెపుతున్నారు.

ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం లేదని రైల్వే వెల్లడించింది. 53 వ్యాగన్లు ఉన్న రైలు పంజాబ్ నుంచిజమ్ముకు వెళ్లాల్సి ఉంది. సోషల్ మీడియాలో ఈరైలు వేగంగా వెళుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. భవిష్యత్తులో ఇలాంటి ముప్పు ఎదురుకాకుండా ఉండేందుకు భద్రతా లోపాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంఘటనకు అసలు కారణం ఏమిటన్నది ప్రస్తుతం ఆరా తీస్తున్నారు. ఈఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు జమ్ము డివిజినల్‌ట్రాఫిక్ మేనేజర్ ప్రతీక్ శ్రీవాస్తవ తెలిపారు.



# అరుణాచల్‌లో నలుగురు ఎమ్మెల్యేలు బిజెపిలోకి జంప్

## ఇద్దరు కాంగ్రెస్, మరో ఇద్దరు ఎన్పీపీ

**ఇటానగర్, ఫిబ్రవరి 25:** అధికారంలో అరుణాచల్‌ప్రదేశ్ బిజెపికి మరింత బూస్టప్ వచ్చింది. సంఖ్యాపరంగా బలం మరింత పెరిగింది. నలుగురు ఎమ్మెల్యేలు పార్టీలో చేరారు. ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్, మరో ఇద్దరుఎన్పీపీనుంచి బిజెపిలో చేరినట్లుప్రకటించారు. ఇపుడు అసెంబ్లీలో సంఖ్యాపరంగా బిజెపికి 56 మంది ఎమ్మెల్యేలున్నట్లు బిజెపి వెల్లడించింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో మరికొన్ని నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అలాగే లోక్‌సభ ఎన్నికలు కూడా జరగనున్న తరుణంలో ఎమ్మెల్యేలు ఒక్కసారిగా బిజెపిలోకి జంపింగ్‌చేయడంతో బిజెపి హర్షం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నినాంగ్ ఎరింగ్; వాంగ్లిన్ లోవానడాంగ్, ఎన్‌పిపి లెజిస్లేటర్లు ముచ్చుమిత్తి, గోకార్ బసర్‌లు బిజెపిలో చేరారు. ముఖ్యమంత్రి పెమా ఖండు ఆధ్వర్యంలోనే రాజధాని ఇటానగర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీరంతా కాషాయకండువా కప్పుకున్నారు.

అస్సాం మంత్రి బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి అశోక్‌సింఘాల్ కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 60 స్థానాలున్న అరుణాచల్ అసెంబ్లీలో బిజెపికి ఇపుడు 56 స్థానాలవరకూ పెరిగాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన బిజెపి ఈ ఈశాన్యరాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టేందుకు సిద్ధం అవుతోంది. ఆనాటి ఎన్నికల్లో 41స్థానాలు గెలిచింది.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిదే గెలుపు.. మళ్లీ మోడీనే ప్రధాని




బిజెపి విజయ సంకల్పయాత్ర సభలో మాట్లాడుతున్న ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్

## తెలంగాణలో 17 ఎంపి స్థానాలు కమలానివే

## ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్

**భద్రాచలం, ప్రభాతవార్త :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బిజెపి గెలుపు తథ్యమని మళ్లీ ప్రధానిగా నరేంద్రమోడీ ఉంటారని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన బిజెపి విజయసంకల్పయాత్రలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పవిత్రపుణ్యస్థలం భద్రాచలం శ్రీసీతారామచంద్రులు నడయాడిన స్థలానికి సీతమ్మతల్లి జన్మించిన గడ్డ నుండి ముఖ్యమంత్రిగా, గిరిజన బిడ్డను వచ్చానని ఆయన అన్నారు. ఛత్తీస్‌గఢ్ నుండి ఆదివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ స్కూల్ మైదానంలో హెలిప్యాడ్ వద్ద దిగగా బీజేపీ శ్రేణులు స్వాగతం పలికారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్‌కు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చకస్వాములు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకస్వాములు ముఖ్యమంత్రికి వరివట్టం కట్టిన అనంతరం బలిపీఠం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం శ్రీలక్ష్మీతాయారమ్మ అమ్మవారిని, ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకస్వాములు స్వామి వారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఈవో రమాదేవి స్వామి వారి పట్టువస్త్రాలు, శ్రీసీతా రామచంద్రస్వామి వారి జ్ఞాపికను అందించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ అధ్యక్షతన జరుగుతున్న బీజేపీ విజయసంకల్ప యాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ఆది నుండి కంకణబద్ధుడినై ఉన్నానని అన్నారు. ఆదివాసీ బిడ్డనైన నన్ను ముఖ్యమంత్రిగా చేయడం, రాష్ట్రపతిగా ఆదివాసీ బిడ్డ ద్రౌపదిముర్మును చేయడం భారతీయ జనతా పార్టీకే సాధ్యమని అన్నారు. నిరుపేదలకు అనేక పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల ఆర్థికాభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలలో బీజేపీ జెండా ఎగురవేసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదిస్తే, మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీనే అవుతారని అన్నారు. భద్రాచలం శ్రీసీతారాములచంద్రుల దయతో బీజేపీ విజయసంకల్ప యాత్రను భద్రాచలం నుండి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా కామారెడ్డి శాసనసభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ .. అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ ఉంటే అక్కడే బీజేపీ ఉన్నట్లేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేది లేదు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చేది లేదని జోస్యం చెప్పారు.

# ఎమ్మెల్యే లాస్యనందిత కుటుంబాన్ని ఆదుకుంటాం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ భరోసా

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మృతి చెం దిన లాస్య నందిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తెలిపారు. ఈ నెల 23న రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందగా ఆదివారం కార్ఖాన గృహలక్ష్మి కాలనీలో నివాసం ఉంటున్న లాస్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే లాస్య రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం విస్మయానికి గురి చేసిందన్నారు. ప్రమాదం జరిగిన రోజున తాను విదేశాల పర్యటనలో ఉండటం వల్ల రాలేక పోయామన్నారు. లాస్యను గత 10 రోజుల నుంచి ప్రమాదాలు వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఆమె తండ్రి మాజీ ఎమ్మెల్యే సాయన్న గత సంవత్సరం ఫిబ్రవరి 19న చనిపోయారు. ఒక సంవత్సరంలోనే తండ్రి చనిపోవడంతో పాటు కూతురు లాస్య చనిపోవడం బాధకరమన్నారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అదే విధంగా కంటోన్మెంట్ బిఆర్ఎస్ కార్యకర్తలకు, లాస్య కుటుంబానికి తమ పార్టీ అండగా ఎల్లప్పుడు ఉంటుందని తల్లి గీతకు, అక్కలు నమ్రత, నివేదితలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం క్రిష్ణా రావ్, అర్టీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాధం, నళిని కిరణ్, అనితా ప్రభాకర్, లోకనాధం, శ్యామ్‌కుమార్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్లు గజ్జెల నాగేశ్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, నారాయణ, పెంట శ్రీహరి, కిరణ్, భాస్కర్ ముదిరాజ్, రావుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే లాస్యనందిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తదితరులు

# సేవాభావ విధులతో మేడారం జాతర సక్సెస్

## టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ప్రశాంతంగా ముగిసింది. లక్షలాది మంది భక్తులు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. తిరిగి క్షేమంగా తమ సొంతూళ్లకు చేరుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ మేడారం జాతరకు వచ్చిన భక్తులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు భక్తులకు అసౌకర్యం కలిగించకుండా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను జాతరలో సిబ్బంది విజయవంతంగా అమలు చేశారనీ, ప్రతీ ఒక్కరూ సేవాభావంతో విధులు నిర్వర్తించి ఉన్నతస్థాయి వృత్తి నైపుణ్యాన్ని కనబరిచారని ప్రశంసించారు. తమ ప్రయాణ సమయంలో భక్తులు టీఎస్ఆర్టీసీ సిబ్బందికి ఎంతగానో సహకరించారనీ, పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ప్రజా రవాణా వ్యవస్థను ఆదరిస్తున్నామని మరోసారి నిరూపించారన్నారు. మేడారం మహా జాతరలో టీఎస్ఆర్టీసీ సేవలను వినియోగించుకుని సిబ్బందికి సహకరించిన భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా సజ్జన్నార్ పేర్కొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఆర్టీసి కార్మికుల ఎదురుచూపులు

## పెండింగ్‌లో సిసిఎస్ నిధులు, పిఎఫ్ బకాయిలు

## ఆర్టీసి విలీనం ప్రక్రియ ఊసెత్తని ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ప్రజా రవాణా వ్యవస్థలో కీలకంగా పని చేసే వేల మంది ఆర్టీసీ కార్మికులు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రకటించిన ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది. మరోవైపు కార్మికులకు రావాల్సిన సీసీఎస్ నిధులు రాకపోవడంతో పాటు పీఎఫ్ బకాయిలు, పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన నిధులు కలిపి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం దాదాపు రూ. 5 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. వీటికి తోడు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు వంటివి సైతం ప్రభుత్వం ఎప్పుడు విడుదల చేస్తుందో అని ఆర్టీసీ కార్మికులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలిసారిగా రవాణా శాఖపై ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఆర్థిక పరిస్థితిపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ భేటీలో తమ కీలక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆర్టీసీ కార్మికులు ఆశించారు. కానీ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 2013 వేతన సవరణ ఒప్పందం బాండ్లు రూ.300 కోట్ల నిధులను మాత్రమే విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కాగా, ఆర్టీసీ కార్మికులకు చివరగా 2013కు సంబంధించిన వేతన సవరణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మాత్రమే జరిగింది. 2014 నుంచి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించలేదు. ఆర్టీసీలో ప్రతీ నాలుగేళ్లకోసారి వేతన ఒప్పందం జరిగేలా యామాజన్యం గతంలో కార్మిక సంఘాలతో ఒప్పందం చేసుకుంది. ఆమేరకు 2017, 2021లలో పీఆర్సీలు అమలు చేయాల్సి ఉందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఆర్టీసీలో ఉద్యోగులు, కార్మికులు కలిసి ఉద్యోగుల పొదుపు పరపతి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. పొదుపు చేసిన సొమ్మును ఆర్థిక ఇబ్బందులతో సంస్థ వాడుకోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. నిధుల్లేక దాదాపు 6784 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో 3656 మంది ఏకంగా సభ్యత్వాన్నే రద్దు చేసుకున్నారు. ఇదిలా ఉండగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఆర్టీసీలో అసలు ఉద్యోగ నియామకాలే జరుగలేదు. ఆర్టీసీ వాడుకున్న సీసీఎస్ డబ్బులు వడ్డీతో కలిపి రూ.1127 కోట్లు, పీఎఫ్ బకాయిలు రూ.1450 కోట్లు, ఎస్ఆర్‌బిసి రూ.580, ఎస్బీటీ రూ.158 కోట్లు, 2014 నుంచి 23 వరకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు రూ.900 కోట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.100 కోట్లు కలిపి మిగతా నిధులను సైతం వెంటనే చెల్లించాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

# విద్యార్థుల ఫీజు బకాయిలు రూ. 5వేల కోట్ల చెల్లించాలి

## ప్రభుత్వానికి ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ చదువుతున్న విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 5 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని 14 బిసి సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో వివిధ కోర్సులు చదువుతున్న బిసి, ఈబిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజుల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని జాతీయ బిసి సంక్షేమం సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బిసి సంఘాల నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, సి.రాజేందర్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిలను ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని తీవ్రంగా వత్తిడి చేస్తున్నారని, కొన్ని కళాశాలల యాజమాన్యాలు క్లాసుల నుంచి బయటకు పంపుతున్నాయని ఆదివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు.

కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని, దీంతో వారు ఇతర ఉన్నత కోర్సులు చదవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజుల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రచయితలకు స్వీయనియంత్రణ అవసరం

## సమర్థ పాలనలో వారి పాత్ర కీలకం

## సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో రచయి తలు కీలక పాత్రను పోషించారని, తెలంగాణ వచ్చాక ఇంకా చేయాల్సిన పనులు అనేకం ఉన్నాయని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూరి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి చెప్పారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ రచయితల వేదిక 8వ వార్షికోత్స సభలో ఆయన ప్రసంగించారు. పాలకుల తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రచయితల పాత్రను పోషించాలన్నారు. తెలంగాణ సాహిత్యం ఎటువైపు వెళుతుందని, రచయితలకు స్వీయ నియంత్రణ అవసరమని సూచించారు. ప్రముఖ కవి డా.అందేశ్రీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన జయజయహే తెలంగాణ గీతం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చిందని, కాని కెసిఆర్ ప్రభుత్వం పదేళ్ళపాటు అణిచి వేసిందని పరోక్షంగా ఆరోపించారు. కొత్త ప్రభుత్వం తన గీతానికి అధికారికంగా హోదా కల్పించినప్పటికి తెలంగాణ ప్రజలు తన పుస్తకాలను భుజాల మీద వేసుకుని పంచిన కీర్తి గొప్పదన్నారు. తన గీతానికి అత్యంత ప్రాముఖ్యత కల్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, కేబినెట్ మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు, వేదిక అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి, జుకంటి జగన్నాథం, నాగభూషణం, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, జూపాక సుభద్ర, డా.సంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలు సంఘటితమై రాజ్యాధికారం సాధించాలి

## బిసి మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** బిసిలు సంఘటిమై రాజ్యాధికారంలో సమానవాటాను సాధించాలని రాష్ట్రరవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆయన బిసి మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటవ తేదినుంచి బిసి సంక్షేమ సంఘం హిందూ బిసి మహాసభ ఏఐఒబిసి జెఎసి ఆధ్వర్వర్యంలో పండుగ సాయన్న జన్మస్థానమైన మిర్గాన్‌పల్లె నుంచి సర్ధార్‌పాన్న గౌడ్ జన్మస్థానమైన కిలాషాపూర్ వరకు నిర్వహిస్తున్న మహాపాదయాత్ర విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.,ఎంఎల్‌సి మహేశ్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిసిలు కాంగ్రెస్ పార్టీ పాలనలో నే అభివృద్ధి చెందారని లోక్‌సభ ఎన్నికలలో మరింత ఎక్కువ ఓట్లశాతంతో 15 ఎంపి సీట్లు గెలిపించాలని రాహుల్‌ను ప్రధానమంత్రిని చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బత్తుల సిద్దేశ్వర్, చింతలగారి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి,

## ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్‌రెడ్డి



అలంకరించిన రథంపై కొలువుదీరిన స్వామివారు

**దేవరకద్ర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం ఆదివారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్రఘట్టానికి జిల్లా నుండే కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి భక్తులు మన్యంకొండకు తరలివచ్చారు. దాదాపు లక్షమంది భక్తులు ఈ ఉత్సవానికి వచ్చారని దేవస్థానం అధికారుల అంచనా. ఈ సందర్భంగా మన్యంకొండ గిరులు హరినామస్మరణతో మార్మోగాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 19న ప్రారంభం కాగా, ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. స్వామివారిని మెట్లమార్గం గుండా శోభాయమానంగా అలంకరించిన గరుడ వాహనంపై పెద్దఊరేగింపుతో హరినామస్మరణాలు, బ్యాండు మేళం, సన్నాయి వాయిద్యాల మధ్య తేరుమైదానానికి తీసుకువచ్చి వివిధ రకాలపూలతో సర్వాంగసుందరాంగా అలంకరించిన రథంపై ఉంచి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా రథం ముందు కుంభంపోసి ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్‌తోపాటు అళహరి రామకృష్ణ, ఇఒ శ్రీనివాస రాజులు, ప్రధానపూజారులు రాజేశ్, నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ రవినాయకర్ పూజలు**

రథోత్సవానికి జిల్లా ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రవినాయక్, ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో వారు పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారి మహామంగళ హారతిని ఎమ్మెల్యే స్వయంగా దర్శనం కోసం భక్తులకు చూపించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. భక్తుల దైవనామస్మరణతో మన్యంకొండ తేరుమైదానం మారుమోగింది. దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు చేసి ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనానికి బారులుతీరారు. దీంతో దేవస్థానం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది.

# రైతురుణమాఫీ ఎక్కడ?

## కరెంట్ కోతలు.. నీటి గోసలేనా మార్పు

## రాష్ట్రాన్ని కాపాడేది బిఆర్ఎస్సే

## కెసిఆర్‌ను ప్రేమించేవారు లక్షల్లో..

## పార్లమెంట్ ఎన్నికల్లో 100 స్పీడుతో దూసుకొస్తాం : మాజీమంత్రి కెటిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** కేసీఆర్ తెలంగాణ తెచ్చిన ముఖ్యమంత్రిగా చరిత్రలో శాశ్వతంగా గెలిచారని, రాష్ట్రానికి ముఖ్యమంత్రులు వస్తారు, పోతారు కానీ తెలంగాణ తెచ్చిన ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లో ఉంటారన్నది రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలని, కేసీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీని 100మీటర్ల లోతులో బొంద పెడుతామని, నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, నీకంటే పెద్ద తీస్మార్‌ఖాన్లకే ఆ పని కాలేదని, బుడ్డర్‌ఖాన్ నువ్వెంత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 60రోజుల్లో రైతులను అరిగోస పెడుతుందని దుయ్యబట్టారు. ఎన్నికల హామీలో ఇచ్చిన రూ.2లక్షల రైతు రుణమాఫీ ఏమైందని, నిత్యం కరెంట్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. కరెంట్ కోతలు, తాగునీటి గోసలేనా మార్పు అంటే అని ప్రశ్నించారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతోపాటు, అచ్చంపేట పట్టణంలోని నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు.

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ ఎక్కడ అమలైందని, డిసెంబర్ 9న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని నేటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని ఆరోపించారు. ముందే రేవంత్‌రెడ్డిని సీఎం చేస్తారంటే 30సీట్లకు మించి కాంగ్రెస్ గెలవకపోతుండే అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన 6గ్యారెంటీల అమలు సాధ్యమేనా, గృహజ్యోతి 200యూనిట్ల ఉచిత విద్యుత్, కుటుంబంలో ఇద్దరికి పెన్షన్, గృహలక్ష్మి పథకం క్రింద రూ.2500 కోసం 1.67కోట్ల లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో 1.24కోట్ల గ్యాస్ లబ్ధిదారులతో పాటు కోటికి పైగా ఉన్న మీటర్ల లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారని, 100 రోజుల్లో 6గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజల పక్షాన ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నారు. ఇంట్లో వాహనాలు, విలువైన వస్తువులు ఉంటే 6 గ్యారెంటీ పథకాలకు అనర్హులని, తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి మాత్రమే పథకాలు అందుతాయని ప్రజలను భయభ్రాంతులకు కాంగ్రెస్ పార్టీ గురి చేస్తుందన్నారు. గెలిచాక పథకాల అమలుకు ఆంక్షలు విధించడం హేయమైనచర్య అని ఆయన అభివర్ణించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు పెంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దని, కాంగ్రెస్ దాడులను ప్రతిదాడులతో ఎదుర్కొందామని కేటీఆర్ భరోసా కల్పించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 100 స్పీడుతో దూసుకెళ్దామన్నారు.




నాగర్‌కర్నూల్ సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్

# రాష్ట్రంలో పలుచోట్ల కురిసిన వర్షం

## 7 జిల్లాలకు అలర్ట్ జారీ


**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో చెదురు మదురు నుండి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని నారాయణ్‌పేట్, సిరిసిల్ల, పెద్దపల్లి, ఆసిఫాబాద్ తదితర జిల్లాలో అక్కడక్కడా వానలు పడ్డాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా నారాయణ్‌పేట్‌లో 20 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. అలాగే జగిత్యాల జిల్లాలోని పెగడపల్లిలో 10 మిల్లీ మీటర్లు, సిరిసిల్లాలోని యల్లారెడ్డిపేట్, వేములలో 10 మిల్లీ మీటర్లు, పెద్దపల్లిలో 10 మిల్లీ మీటర్లు, ఇదే జిల్లా ఎలగాదిలో 10 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్ జిల్లా సిరిపట్రులో 10 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వర్షాలు పడే చాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రధానంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రధానంగా ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో జల్లులకు అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడే వీలుందని వెల్లడించింది.

# సంచార జాతుల వివరాలను కులగణన సర్వేలో నమోదు చేయాలి

## రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు

## ప్రభుత్వానికి మేథోమధన సభ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార జాతులను గుర్తించి నిరాశ్రాయులుగా ఉన్న వారిని కుల సర్వేలో వివరాలను నమోదు చేయాలని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకులాభరణం కృష్ణమోహన్‌రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖైరతాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్యభవన్ హాల్‌లో భారతీయ ఒబిసి సమాఖ్య ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక కులసర్వేపై మేధోమధనం పేరిట చర్చా వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకులాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రధాన వక్తగా మాజీ చైర్మన్ బి.ఎస్.రాములు పాల్గొని మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక కుల సర్వే తీర్మానంపై ప్రభుత్వానికి ధన్యవాదాలన్నారు. సంచార జాతుల వారి సామాజిక ఆర్థిక కుల సర్వేలో వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఆధునిక, సాంకేతిక టూల్స్‌లో డిజిటలైజేషన్ పద్ధతిని అవలంబించాలని కోరారు. వారి వివరాలను ప్రధాన సర్వర్‌లో నిక్షిప్తం చేయాలని కోరారు. త్వరలో బిసి సంఘాల, కుల ప్రతినిధుల సమావేశ నిర్వహణకు నిర్ణయం తీసుకుంటున్నట్లు వారు చెప్పారు. సంచార జాతుల వారు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వార లబ్ధి అందుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదార్ కార్డులకు కూడ కనీస అర్హత లేని వారు, ఓటర్ జాబితాలో కూడా పేర్లను నమోదుకు నోచుకోనివారు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. బ్రతుకు తెరువు నిమిత్తం వలసలతో వీలైన ప్రదేశాలల్లో తాత్కాలిక పాకలు, గుడిసెలు, డేరాల కింద ఎలాంటి వసతులు లేకుండా సంచారాలు నివసించడం జరుగుతుం దన్నారు. ఇలాంటి వారి వివరాలను ప్రత్యేకంగా సేకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అప్పుడే కుల సర్వేతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఇలాంటి సర్వేలను తమిళనాడు, చత్తీస్‌ఘడ్, భీహార్, ఏపీ,తో పాటు పలు రాష్ట్రాల్లో సర్వే చేసిందని గుర్తు చేశారు. అదే తరహాల్లో ఇక్కడ కూడా కుల సర్వే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అప్పుడే ఇదొక చారిత్రాత్మక ప్రక్రియగా నిలుస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సమన్వయకర్తగా భార తీయ ఓబీసీ సమాఖ్య అధ్యక్షుడు కె.కోటేశ్వర రావుతోపాటు పలువురు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకులాభరణం కృష్ణమోహన్‌రావు

# ఎపిలో ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత

## ఘనస్వాగతం పలికిన ముంగండ ప్రజలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ముంగండ గ్రామంలో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని కోనసీమలోని అత్యద్భుత ఆలయంగా పునం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో అర్చకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముత్యాలమ్మ అమ్మవారి దయ ముంగండ గ్రామస్థులపైన అలాగే ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల పైన ఖచ్చితంగా ఉంటుందని రెండు రాష్ట్రాలు అమ్మవారి దయ వల్ల అభివృద్ధి చెందుతాయని కవిత అన్నారు. ముంగండ గ్రామం ఎంతో ఘన చరిత్ర కలిగిన గ్రామమని కవిత చెప్పారు.

# నేటి విచారణకు రాలేనన్న కవిత

## లిక్కర్ స్కాంలో సిబిఐకి లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సోమవారం నాటి సిబిఐ విచారణకు రాలేనని బిఆర్ఎస్ ఎంఎల్ సి కవిత వెల్లడించారు. ఈ మేరకు సిబిఐ అధికారులకు కవిత ఆదివారం నాడు లేఖ రాశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు వుండడంతో సిబిఐ విచారణకు హాజరు కావడం లేదని, కావాలంటే వర్చువల్‌గా విచారిస్తే వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తానని ఆమె తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సోమవారం నాడు ఢిల్లీలో జరగాల్సిన సిబిఐ విచారణకు బిఆర్ఎస్ ఎంఎల్‌సి, మాజీ సిఎం కెసిఆర్ తనయ కవిత హాజరు కావడం లేదు. ఈ కేసులో సిబిఐతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు మూడేసిసార్లు కవితను విచారించడం తెలిసిందే. తాజాగా గత జనవరి నెలలో ఈడీ మరోసారి కవిత కు తాఖీదులు జారీచేయగా దీనిపై ఆమె సుప్రీం కోర్టులో సవాల్ చేశారు.

దీనిపై ఈ నెల 28వ తేదీన సుప్రీం కోర్టు ప్రత్యేకంగా విచారణ చేయనుంది. అయినప్పటికీ ఈడీ పలుమార్లు కవితకు సమన్లు జారీచేసి విచారణకు రావాలని కోరారు. కాగా ఈడీ నోటీసుల వ్యవహారం ఇలావుంటే సిబిఐ అధికారులు ఈనెల 23వ తేదీన కవితకు మరోసారి నోటీసులు ఇచ్చి ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు రావాలని కోరారు. సిబిఐ విచారణకు కవిత హాజరైతే ఆమెను వెంటనే అరెస్టు చేస్తారని ఢిల్లీలో ప్రచారం జ రిగింది. కవితతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం సిబిఐ అరెస్టు చేయనుందని వార్తలు వెలువడుతున్నాయి. సిబిఐ నోటీసులపై రెండు రోజుల పాటు మౌనంగా వున్న కవిత తాజాగా ఆ విభాగం అధికారులకు లేఖ రాస్తూ సోమవారం నాటి విచారణకు తాను హాజరు కావడం లేదని తెలిపారు. ఈడీ జారీచేసిన నో టీసులకు సంబంధించి తన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగానే సిబిఐ తనకు ఎలా నోటీసు ఇస్తుందని ఆ లేఖలో కవిత ప్రశ్నించారు. గతంలో సిబిఐ తనకు 160 సెక్షన్ కింద ఇచ్చిన నోటీసులు, తాజాగా 41 (ఎ) కింద జారీచేసిన తాఖీదులు పరస్పరం విరుద్ధంగా వున్నాయని ఆమె తెలిపారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎ న్నికల షెడ్యూల్ నేపథ్యంలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలకు తాను హాజరు కావాల్సి వున్నందున సిబిఐ విచారణకు రాలేనని ఆమె తెలిపారు. లిక్కర్ స్కాంలో సిబిఐ తనపై చేస్తున్న అభియోగాలలో అన్నీ అవాస్తవాలే వున్నాయని కవిత తెలిపారు. తనకు నోటీసులు నిలిపి వేయడం లేదా రద్దు చేయడం వంటి అంశాలను సిబిఐ పరిశీలించాలని, అలాకాకుంటే కనీసం వర్చువల్‌గా విచారించాలని కవిత కోరారు.

# తెలంగాణ గురుకుల టిజిటి ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** ఎంతో మంది అభ్యర్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న తెలంగాణ సంక్షేమ గురుకులాల్లో టీజీటీ ఉద్యోగ పరీక్షల ఫలితాలు వచ్చేశాయి. ఆదివారం సాయంత్రం ఈ ఫలితాలను గురుకుల విద్యాసంస్థల నియామక బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. గురుకులాల్లో 4,020 పోస్టులు ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు గతేడాది ఆగస్టులో రాత పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో ధృవీకరణ పత్రాల పరిశీలనకు ఎంపిక చేసింది. ఈ మేరకు ప్రొవిజినల్ సెలెక్షన్ జాబితాలను విడుదల చేసింది. ప్రొవిజినల్ జాబితాలో ఉన్న హాల్‌టికెట్ నంబర్ కలిగిన అభ్యర్థులకు ఫిబ్రవరి 27,28 తేదీల్లో హైదరాబాద్‌లో ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించింది.

## నిమ్స్‌లో స్టాఫ్‌నర్సు(కాంట్రాక్టు) పోస్టుల తుదిజాబితా విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** కాంట్రాక్టు స్టాఫ్‌నర్సు పోస్టుల ఫైనల్ లిస్టును నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) ఆసుపత్రి విడుదల చేసింది. ఇందుకోసం జనవరిలో నోటిఫికేషన్ ఇవ్వగా.... మొత్తం 300 మందిని ఎంపిక చేసింది. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు మార్చి 4లోపు నిమ్స్‌లోని పాత ఓపీ బ్లాక్‌లోని తొలి అంతస్తులో హెచ్ఆర్1 సెక్షన్‌లో రిపోర్టు చేయాలని ఎగ్జిక్యూటీవ్ రిజిస్ట్రార్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను నిమ్స్ వెబ్‌సైట్ ఉంచింది.

# కాంగ్రెస్ అంటేనే అవినీతి, దోపిడీ

**రూ.12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన కాంగ్రెస్**

**రేవంత్‌రెడ్డి సైతం బెయిల్‌పై ఉన్నారు**

**బిఆర్ఎస్ పార్టీ ఫాంహౌస్‌కే పరిమితం**

**రామ దూతగా నరేంద్రమోడీ వచ్చారు**

**విజయ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



గజ్వేల్‌లో విజయ సంకల్పయాత్రలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** దేశంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి, దోపిడీ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రూ.12 లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం గజ్వేల్‌లో జరిగిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడి పరిపాలన ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కొనసాగిస్తున్నారని మరోసారి నరేంద్రమోడి 400 సీట్లతో ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఐదు యాత్రలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రమంతా తిరిగి మోడి పరిపాలన రైతులకు, ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని, 17 స్థానాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కును కల్పించారని, ఆలోచించి ఆత్మసాక్షిగా ఓటు వేయాలన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ దేశంలో 40 సీట్లకు పరిమితం అవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గెలిచిందని, ప్రజల నమ్మకంమీద గెలువలేదని, కెసిఆర్ పీడ విరుగడ కావాలని, కుటుంబ పాలనకు స్వస్తి చెప్పాలనే ఉద్దేశ్యంతో విధిలేక కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. మూడోసారి మోడి గెలుపుతో రాహుల్‌గాంధీ దేశం విడిచి వెళ్ళిపోవడం తప్పదన్నారు. దేశంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రతి గ్రామంలో ప్రతి పనిలో మోడి నిధులు ఉన్నాయని గుర్తుచేశారు. దేశంలో 11 కోట్ల టాయిలెట్స్ కట్టించారని, కరోనా సమయంలో సైతం కరోనాను విజయవంతంగా ఎదుర్కొని దేశ ప్రజలకు అండగా నిలిచారన్నారు. 370 ఆర్టికల్‌ను రద్దుచేసిన ఘనత మోడిదే అన్నారు. కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపిన ఏకైక నాయకుడు మోడి కాదా అన్నారు. 500 సంవత్సరాలుగా మన రామున్ని, గుడిని ధ్వంసం చేసి పక్కన టెంట్‌లో ఉంచినా ఎవరూ పట్టించుకోలేదని, రామునికి దూతగా నరేంద్రమోడి వచ్చారని, 140 కోట్ల ప్రజల ఆంక్షలకు అనుగుణంగా రామ మందిరం నిర్మించారన్నారు. అనంతరం సిరిపూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ అసెంబ్లీలో 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నామని, అసెంబ్లీని అష్టదిగ్బంధంచేసి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వాన్ని ప్రశ్నించే దమ్ము లేదని, వారందరూ కాళేశ్వరం అవినీతిలో మునిగితేలుతున్నారని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే దమ్ము బిజెపికే ఉందన్నారు. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందని, రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. బిఆర్ఎస్‌కు ఓటు వేసినా ఏమి లాభంలేదని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కేంద్రంలో పార్టీ రాదని, బిజెపికి ఓటు వేస్తే ప్రధానిగా మరోసారి నరేంద్రమోడి కావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ కొత్త నాటకానికి తెరలేపుతుందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనని, ఎవరికి ఓటు వేసినా ఏమీ లాభంలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు ధరం గురువారెడ్డి, బిజెపి లీగల్‌సెల్ నాయకుడు నలగామ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్, సురేష్, మనోహర్‌యాదవ్, ఉప్పల మధుసూదన్, పేర్ల శ్రీనివాస్, కుడిక్యాల రాములు, నాగుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు రూ.1కోటి ప్రమాద బీమా

**ఇందిరమ్మ రాజ్యంలో గొప్ప కానుక**

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**




**కొత్తగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యంలో సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం పథకాన్ని గొప్ప కానుకగా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రానికి తలమానిక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లాభాల పంటను తప్పనిసరిగా కార్మికులకు పంచుతామని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిని, కార్మికుల సంక్షేమాన్ని గత 10 సంవత్సరాలుగా విస్మరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం, సింగరేణి సంస్థలో ఉద్యోగులు తగ్గడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణమన్నారు. సంక్షేమ రాజ్యంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగ అవకాశాలు, జీవన పరిస్థితులు మెరుగవ్వడానికి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. ఇందిరామ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించే బాధ్యతతో పనిచేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో ఇక ముందు శ్రమ దోపిడిని ఉపేక్షించడం జరగదన్నారు. సీఎల్పీ లీడర్‌గా నేను అనేకమార్లు అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించినప్పటికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిన ఫలితంగా కార్మికులకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మినిమం వేజెస్‌పై రివ్యూ మొదలుపెట్టాం, సీఎల్పీ లీడర్‌గా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా అనేక బొగ్గు బావులను సందర్శించినప్పుడు సింగరేణి సంస్థలో పనిచేసే రెగ్యులర్ కార్మికుడు వాచ్‌మెన్ రూ46వేలు వేతనం పొందుతుండగా, ప్రైవేట్ ఏజెన్సీలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ కార్మికుడు రూ.11,500 మాత్రమే వేతనం పొందుతున్నట్లు తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ తయారీపై కొత్త పాలసీ తయారు చేయాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, త్వరలోనే నూతన పాలసీని ప్రకటిస్తామని వెల్లడిస్తున్నామని, సింగరేణి సంస్థలోని ఓపెన్ కాస్ట్ ప్రాంతాల్లో ఉన్న జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్, ఓబీలపై సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నాం, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి పెద్ద ఎత్తున సింగరేణి సంస్థ కాలరీస్ లిమిటెడ్ తయారు చేసిన ప్రణాళికల వల్ల సంస్థకు అదనపు ఆదాయం రావడంతో పాటు ఆ సంస్థ కొత్త వరవడిలోకి దూసుకెళ్తుందని పేర్కొన్నారు. భారీ, మధ్యాతరహార సాగునీటి ప్రజాఎక్టు, మెయిన్ కెనాల్స్ బండ్స్‌పై సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు ఈ ప్రభుత్వం తయారు చేస్తుందని, ఎస్ఆర్ఎస్‌పీ నాగార్జునసాగర్, శ్రీశైలం జలశయాల్లో ఫంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రత్యేక ఫోకస్ పెట్టామని అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ .. ప్రపంచం మొత్తం విద్యుత్ రంగంపై ఆధారపడిందని, విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా ఉన్నటువంటి ప్రకృతి ప్రసాదించే సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా కాలుష్య నివారణ ఉంటుందని ఆయన తెలిపారు. దీనిపై దృష్టి సారించాల్సిందిగా ఉపముఖ్యమంత్రిని కోరారు.

అదేవిధంగా చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ .. 134 సంవత్సరాల క్రితం మన భద్రాద్రి జిల్లాలోని బొగ్గుట్టగా పిలవబడే ఇల్లందు ప్రాంతంలో మొదలైన సింగరేణి ప్రగతి ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతుందని, తెలంగాణ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని, సింగరేణి తల్లి చల్లని చూపుతో కుగ్రామాలుగా ఉన్న కార్మిక క్షేత్రాలు నేడు పట్టనాలు, మున్సిపాలిటీలుగా, జిల్లా కేంద్రాలుగా, నగరాలుగా అభివృద్ధి చెందాయని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, సిరామిక్స్, ఫార్మా తదితర 2వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షాలాది మంది ఉపాధికి బాటలు వేస్తోందని చెప్పారు. రాష్ట్ర విద్యుత్ వినియోగంలో 12 శాతం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 65 వేల మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేసి రాష్ట్ర ఇంధన అవసరాలకు తనవంతు తోడ్పాటును అందించాం. సింగరేణి థర్మల్ కేంద్రం పనితీరును గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్ర మార్క సింగరేణిపై నిర్వహించిన తొలి సమీక్ష సమావేశంలోనే మరో 800 మెగావాట్ల ప్లాంటును కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా ప్లాంట్ ఏర్పాటుకు టెండర్ ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణం సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో సోలార్ రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా ప్లాంట్లను నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్య, అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినా రాయణ, పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ గెలుపు

## తొలి ఓవర్‌లోనే గుజరాత్‌కు భారీ షాక్

**బెంగళూరు, ఫిబ్రవరి 25:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో ముంబయి ఇండియన్స్ వరుసగా రెండో విజయం నమోదుచేసింది. డబ్ల్యుపిఎల్ 2024 రెండోసీజన్‌లోభాగంగా గుజరాత్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ తొమ్మిది వికెట్ల నష్టానికి 126 పరుగులకు పరిమితం అయింది. అనంతరం లక్ష్యఛేదనలో ముంబయి ఐదు వికెట్లను నష్టపోయి 18.1 ఓవర్లలోనే 129 పరుగులుచేసి టార్గెట్‌ఛేదించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 46పరుగులుచేసి చివరివరకూ క్రీజులోనే ఉండి జట్టును గెలతిపించింది. అమేలియా కెర్31, నాట్ స్కివర్‌బ్రంట్ 22పరుగులతో రాణించారు. యస్తికాభాటియా ఏడు, హీలే మ్యాథ్యూస్ ఏడు, పూజావస్త్రాకర్ ఒకే ఒక్కపరుగుచేసి విఫలం అయ్యారు. గుజరాత్ బౌలర్లు తనూజా కన్వార్ రెండు, లీ తహుహు, కాథరిన్‌బ్రైస్ చెరోవికెట్ తీసారు. ఈవిజయంతో ముంబయి నాలుగు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకొచ్చింది.

ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును అమేలియా కెర్‌సొంతంచేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు తొలతి ఓ వర్‌లోనే ఎదురుదెబ్బ తగిలింది. వేదా కృష్ణమూర్తి పరుగులు లేకుండానే క్రీజునున వీడింది. షబ్నిమ్ ఇస్మాయిల్ 18/3 తనవరుస ఓవర్లలో వేదతోపాటు హర్లీన్ డియోల్‌ను ఎల్బీచేసింది. ఫోయిబ్‌తో కలిసి కెప్టెన్ బెన్‌మూనీ 24 ఇన్నింగ్స్ చక్కబెట్టేప్రయత్నంచేసింది. మరోసారి ముంబయి బౌలర్లు రాణించి స్వల్ప వ్యవధుల్లో వికెట్లుతీసారు. అమేలియా కెర్ 17 పరుగులకు నాలుగు వికెట్లు తీసింది. దీనితో ఒకదశలో గుజరాత్ 78/7స్కోరుతో నిలిచింది. ఆ సమయంలో జట్టుస్కోరు వందయినా దాటుతుందా అన్న అనుమానాలు లేచాయి. కానీ కాథరిన్ బ్రౌస్25, తనూజా కాన్వార్ 28, ఎనిమిదో వికెట్‌కు 48 పరుగులుజోడించారు. దీంతో గుజరాత్ 126/9పరుగులతో ఒక మాదిరి స్కోరు నమోదుచేయగలిగింది.

# శ్రీలంక కెప్టెన్ హసరంగపై ఐసిసి వేటు!




**కొలంబో, ఫిబ్రవరి 25 :** శ్రీలంక టి20 కెప్టెన్ వనిందు హసరంగాపై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి రెండుమ్యాచ్‌ల నిషేధం విధించింది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన చివరి టి20లో అంపైర్ లిండన్ హన్నిబల్‌పై వ్యతిరేక వ్యాఖ్యలుచేసినందుకు ఈనిర్ణయం ప్రకటించింది. ఐసిసి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి అంపైర్‌ను వ్యక్తిగతంగా దూషించినందుకు మ్యాచ్‌ఫీజులో 50శాతం కోతతోపాటు రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని హసరంగాపై విధిస్తున్నట్లు తెలతిపింది. దీనితో వచ్చేనెలలో బంగ్లాదేశ్‌తోజరిగే మొదటి రెండు టి20 మ్యాచ్‌లకు హసరంగా దూరం కానున్నాడు. ఆఫ్ఘన్‌తో జరిగిన మూడో టి20 మ్యాచ్‌లో శ్రీలంకకు 3 బంతుల్లో 11పరుగులుకావాలి. అదేసమయంలో ఆఫ్ఘన్ బౌలర్ వఫాదర్ వేసిన బంతి బ్యాటర్ కమిందు మెండిస్ నడుముకంటే ఎత్తులో వెళ్లింది. లెగ్ అంపైర్‌గా ఉన్న హన్నిబల్ దాన్ని నోబాల్‌గాప్రకటించలేదు. ఈమ్యాచ్‌లో 3 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి పాలయింది. మ్యాచ్ అనంతరం హసరంగ మాట్లాడుతూ బంతి బ్యాటర్ నడుముకంటే ఎత్తుగా వెళ్లింది. అంపైర్ దాన్ని గమనించలేకపోతే ఆతడు క్రికెట్‌కు పనికిరాడు. వేరేపనిచూసుకోడంమ ంచిది అంటూ ఘాటుగా వ్యాఖ్యానించాడు. ఇదే మ్యాచ్‌లో ఆఫ్ఘన్ బ్యాటర్ రెహ్మానుల్లా గుర్బాజ్‌పైకూడా వేటుపడింది. అంపైర్‌సూచనలు పాటించకుండా ఫీల్డ్‌లో పదేపదే బ్యాట్‌గ్రిప్ మార్చుకోవడంతో ఆతని మ్యాచ్‌ఫీజునుంచి 15 శాతం ఐసిసి కోత విధించింది.

# వివిపి వాహనాల డ్రైవర్లకు పరీక్షలు

## లాస్యనందిత ఘటన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** వీఐపీ వాహనాల డ్రైవర్లకు డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అనుమానాస్పద మృతి నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఇతర వీఐపీల డ్రైవర్లకు డ్రైవింగ్ పరీక్షలను నిర్వహించనుంది. ఇటీవల వీఐపీలకు సంబంధించిన ప్రమాదాలు కొన్ని ప్రాణాంతకంగా మారడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పటాన్‌చెరు ఓఆర్ఆర్‌పై ఎమ్మెల్యే లాస్య నందిత కారుడు డ్రైవర్ అతి వేగంతో కారును నడిపిన కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. దీంతో వీఐపీ కార్లు నడిపే డ్రైవర్లందరికీ రవాణా శాఖ డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించనుంది. ఈమేరకు వీఐపీలందరికీ సహకరించాలని కోరుతూ ప్రభుత్వం త్వరలోనే లేఖలు పంపనుంది.

# రాష్ట్రానికి మళ్లీ అగ్రనేతల క్యూ!


>> పూర్తి చేసింది. జాబితా ఖరారు కాకముందే మహబూబ్‌నగర్‌లో ఎంపీగా పోటీకి మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి పేరును పిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును ఏకంగా బహిరంగ సభలోనే ఖరారు చేశారు. నాగర్‌కర్నూల్ టిక్కెట్ కోసం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఉన్న మాజీ ఎంపీ మల్లు రవి ఏకంగా తన పదవికి రాజీనామా చేశారు. మరో 16 స్థానాల టిక్కెట్లలో పదింటిపై ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ వాటిని ఖరారు చేయకుండా పెండింగ్‌లో పెట్టారు. మిగతా ఆరు స్థానాలపై ఢిల్లీలో పెద్దలు కసరత్తు చేస్తున్నారు. రెండు,మూడు రోజుల్లో రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి జాబితాపై తుది రూపం ఇవ్వనున్నారు. ఈనెల 27న చేవెళ్లలో మరో రెండు పథకాలు(ఉచిత విద్యుత్,రూ.500కే గ్యాస్ సిలిండర్) ప్రారంభించేందుకు నిర్వహించే సభకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ హాజరవుతున్నారు. ఈ సభ ద్వారా లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది.

కాగా, మరోవైపు బిజెపి కూడా వేగంగానే అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి చేస్తోంది. మూడు రోజుల క్రితం అభ్యర్థుల ఎంపికపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో ఢిల్లీలో రాష్ట్ర బిజెపి పెద్దలు సమావేశమయ్యారు. దీనికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి కీలక నేత ఎంపీ బండి సంజయ్ తదితరులు వెళ్లారు. తెలంగాణలో బిజెపి పెద్దలు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి సంకల్ప యాత్ర నిర్వహిస్తూనే ఒక రకంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మార్చి 4న ఈ యాత్ర ముగియనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే సంకల్ప యాత్ర ముగింపు సభకు బిజెపి అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. పార్లమెంట్ ఎన్నికలను తెలంగాణ బిజెపి ముఖ్యనేతలు సీరియస్‌గా తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోడీ ప్రభావంతో సత్తా చాటుకునేందుకు వ్యూహ రచన చేసింది. తాజాగా తెలంగాణలో ఆరు స్థానాలకు బిజెపి అభ్యర్థులను ఖరారు చేసినట్లు సమాచారం. నలుగురు సిట్టింగ్‌ల్లో ముగ్గురికి మళ్లీ టికెట్ ఇచ్చింది. సికింద్రాబాద్-కిషన్‌రెడ్డి, కరీంనగర్-బండి సంజయ్, నిజామాబాద్-అర్వింద్,చెవెళ్ల-కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఖమ్మం-డాక్టర్ వెంకటేశ్వరరావు, భువనగిరి-బూర నర్సయ్యగౌడ్‌లను అభ్యర్థులుగా ఖరారు చేసినట్లు సమాచారం, మరోవైపు మహబూబ్‌నగర్ నుంచి డికె అరుణ, జితేందర్‌రెడ్డి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇద్దరిలో ఒకరి పేరును నాయకత్వం ఖరారు చేసే అవకాశం ఉంది. మల్కాజిగిరి,జహీరాబాద్ నియోజకవర్గాలకు ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. మల్కాజగిరి నుంచి పోటీ చేసేందుకు ఈటల రాజేందర్ ఆసక్తి చూపుతుండగా, జాతీయ నేతల్లో మురళీధర్‌రావు పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ప్రైవేటు విద్యా సంస్థల అధిపతి మల్క కొమురయ్య పేరును కూడా పార్టీ నాయకత్వం పరిశీలిస్తుందని ప్రచారం జరుగుతోంది. కాగా, తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసేందుకు బిజెపి మొగ్గుచూపుతోంది. బిఆర్ఎస్‌తో పొత్తు లేదని స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బిజెపికి సానుకూలత పెరిగిందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా దేశంలో మోడీ ఉండాలనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

# ఇంగ్లండ్‌పై పట్టు బిగించిన భారత్

## 192 పరుగులు టార్గెట్ ఇచ్చిన ఇంగ్లండ్

## మరో 152 పరుగులు సాధించాల్సిన భారత్



**రాంచి, ఫిబ్రవరి 25 :** ఇంగ్లండ్‌తోజరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత్ పట్టుబిగించింది. పర్యాటక ఇంగ్లండ్ జట్టును తక్కువ పరుగులకే కట్టడిచేసిన టీమిండియా టార్గెట్‌వైపు శరవేగంగా దూసుకుపోయింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్య ఛేదనలోమ ఊడోరోజు ఆటముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 40 పరుగులుచేసింది. క్రీజ్‌లో రోహిత్‌శర్మ 24, యశస్విజైస్వాల్ 16 పరుగులతో ఉన్నారు. టీమిండియా విజయానికి ఇంకా 152 పరుగులు అవసరం. మరో రెండురోజులు సమయం ఉన్నందున గెలవడం పెద్ద కష్టమేం కాదు కానీ నాలుగోరోజు తొలిసెషన్‌లో కాసేపు ఇంగ్లండ్ బౌలర్లను అడ్డుకుంటే విజయం తేలిక అవుతుంది. భారత స్పిన్నర్లు ఈమ్యాచ్‌లో చెలరేగారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 145పరుగులకే ఆలౌట్‌చేసారు. రవిచంద్రన్ అశ్విన్ 51 పరుగులిచ్చి ఐదు వికెట్లు, కుల్దీప్ యాదవ్ 22పరుగులతో నాలుగు వికెట్లు, రవీంద్రజడేజా 56 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసారు. జాక్‌క్రాలే 60 పరుగులుచేసి అర్థశతకం సాధిస్తే జానీ బెయిర్‌స్టో 30 పరుగులు, బెన్‌ఫోక్స్ 17పరుగులతో పర్వాలేదని పించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 46 పరుగు లతోకలిపి భారత్‌ముందు ఇంగ్లండ్ 206 పరుగులు లక్ష్యం విధించింది. తొలి ఇన్నింగ్స్‌లో పర్యాటక జట్టు 353 పరుగులుచేయగా టీమిండియా 307 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ 219/7 స్కోరుతో ఆటను ప్రారంభించిన భారత్‌ను కుల్‌దీప్ 28, ధ్రువ్‌జురైల్ 90పరుగులతో జట్టును ఆదుకుంది. ఇద్దరు ఎనిమిదో వికెట్‌కు 76 పరుగులు తెచ్చారు. కుల్దీప్ ఔట్ అయినప్పటికీ ఆకాశ్‌దీప్ తొమ్మిదిపరుగులతో ధృవ్ టీమిండియాస్కోరు 300ప ్లస్‌కు దాటేసింది. సెంచరీకి పదిపరుగుల దూరంలో టామ్ హర్ట్‌లీ బౌలింగ్‌లో బౌల్డ్ కావడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది. యశస్విజైస్వాల్ 73, శుభ్‌మన్‌గిల్ 38 పర్వాలేదనిపించారు. షోయబ్‌బషీర్ 119/5 వికెట్ల ప్రదర్శనచేసాడు. టామ్‌హర్ట్‌లీ మూడుజేమ్స్ ఆండర్సన్ రెండు వికెట్లుతీసారు. భారత్ 88 పరుగులజోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. మూడోరోజుటీబ్రేక్ తర్వాత ఇంగ్లండ్ ఐదు వికెట్లను కోల్పోయింది. 120/5 స్కోరుతో మూడో సెషన్‌ప్రారంభించిన ఇంగ్లండ్ 25 పరుగులుమాత్రమే జోడించి ఆలౌట్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ టెస్టుల్లో ఐదు వికెట్లు తీసి 35వ సారి రికార్డుసాధించాడు. కుంబ్లేతో సమంగా నిలిచాడు. అశ్విన్ 99 మ్యాచ్‌లోనే సాధిస్తే కుంబ్లే 132 టెస్టుల్లో సాధించాడు. భారత్ వేదికగా టెస్టుల్లో పర్యాటక జట్టు ఏదీ కూడా 200 కంటే తక్కువయిన టార్గెట్‌ను కాపాడుకుని గెలిచిన దాఖలాలులేవు. మూడుసార్లుడ్రాకాగా 29 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసారు. కెప్టెన్ రోహిత్‌శర్మ టెస్టుల్లో నాలుగువేలకుపైగా పరుగులుచేసిన ఆటగాడిగా నిలిచాడు. 58 టెస్టుల్లో ఈరికార్డుసాధించాడు.

# ఆశిష్ వివాహ వేడుకలో విజయ్ దేవరకొండ సందడి

స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు సోదరుని కుమారుడు ఆశిష్‌రెడ్డి,అద్వితరెడ్డి వివాహ రిసెప్షన్‌లో టాప్ టాలీవుడ్ సెలబ్రిటీలు సందడి చేశారు.. దీనికి సంబంధించినఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ వేడుకలో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రత్యేక అతిథిగా పాల్గొనగా,



విజయ్, రష్మిత తదితరులు స్పెషల్ అప్పియరెన్స్‌లు వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.. కాగా అగ్రహీరోలు నాగార్జున అక్కినేని, నాగచైతన్య, రామ్ పోతినేని సహా చాలా పాల్గొన్నారు. అయితే 'గీతగోవిందం' పెయిర్ విజయ్ దేవరకొండ, రష్మికలు పెద్ద సందడే చేశారు.

# రోజురోజుకీ పెరుగుతున్న 'కన్నప్ప' క్రేజ్

మంచు విష్ణు టైటిల్ రోల్‌లో భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియస్థాయిలో రూపుదిద్దు కుంటున్న చిత్రం 'కన్నప్ప'.. మంచు మోహన్‌బాబు సమర్పణలో మంచు విష్ణు స్వయంగా నిర్మిస్తున్నారు. ఇది తన డ్రీం ప్రాజెక్టు అని ఆయన పలు సందర్భాల్లో ప్రస్తావించారు కూడా.



ఈసినిమా ముఖేష్ కుమార్‌సింగ్ దర్శక త్వంలో ఈ మూవీ సిద్ధమవుతోంది.. ఇప్పటికే అధిగ భాగం షూటింగ్ జరుపుకుంది.. కాగా, కన్నప్ప క్యారెక్టర్‌కు సంబంధించి పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమాపై హైప్‌క్రియేట్ చేశారు.. ఈమూవీలో మహాశివుడిగా డార్లింగ్ ప్రభాస్ కన్పించబోతునాననరు. ఆయన పక్కన పార్వతిగా కంగనా రనౌత్ ఉంటుందనే టాక్ విన్పిస్తోంది. అంతేకాదు మలయాళీస్టార్ మోహన్‌లాల్ కీలకపాత్రలో నటిస్తు న్నారు. ఇలా పెద్ద స్టార్స్ అందరూ ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈచిత్రంలో శివుడి పాత్రకు సంబంధించి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రెడీ చేశారని తెలిసింది.. .మహాశివ రాత్రి కానుకగా ప్రేక్షకులకు ఈ పోస్టర్‌ను అందంచనున్నట్టు తెలుస్తోంది. పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ప్రాజెక్టు కావటంతో ప్రతి అప్‌డేట్ ఆసక్తికరంగా మారింది.. ఈ ఏడాదిలోనే ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'క్వీన్' సీక్వెల్ గ్యారెంటీ..!

బాలీవుడ్ స్టార్ నటి కంగనా రనౌత్ లీడ్‌రోల్‌లో నటించిన చిత్రం 'క్వీన్'.ఈచిత్రానికి వికాస్ బహ్ల్ దర్శకత్వం వహించారు.. ఈ చిత్రం ఎలాంటి సంచలనాలు సృష్టి చిందో తెలిసిందే. పదేళ్ల క్రితం రూ.23 కోట్ల బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు.. అంతేకాదు ఈచిత్రం బాక్సాఫీసు వద్ద రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టుకుంది.. కంగన కెరీర్‌లోనే ఒక గొప్ప చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈవిజయంతో కంగన పేరు 'క్వీన్' కంగనా..గామారిందనే సంగతి విదితమే.. అంతేకాదు ఆమె మార్కెట్‌ను భారీగా రెట్టింపు చేసింది చిత్రం..ఈ సినిమాకు సీక్వెల్‌గా క్వీన్2 కూడ ఉంటుం దనే ప్రచారం ఇపుడు మొద లైంది.. అయితే ఈ విషయాన్ని



కంగన కొట్టిపారయేకుండా అంతే బజ్ క్రియేట్ చేసింది.. అయితే ఇప్పటిదాకా ఈ సీక్వెల్ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన రాలేదు.. అయితే ఓ ఇంటర్వ్యూలో 'క్వీన్'కు సీక్వెల్ ఉంటుందని దర్శకుడు వికాస్ రివీల్ చేశారు.. దీనిపై అభిమానులు స్పందిస్తూ ఈ ప్రాజెక్టు వీలైనంత త్వరగా ప్రారంభంకావాలని కోరుకుంటున్నారు.

## బాలీవుడ్ భామలకు ఏమాత్రం తీసిపోని ...

# 'ఆంధ్రాప్యారిస్' తెనాలి అందం!

తెలుగందం శోభితా ధూళిపాళ్ల .. .పుట్టింది, పెరిగింది ఆంధ్రా ప్యారిస్ తెనాలిలో .. ఎంత మంది తెలుగు హీరోయిన్లు ఉన్నా, శోభిత మాత్రం టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కు దూసు కెళ్లింది.. ఎప్పటికపుడు ట్రెండ్‌కు తగ్గట్టుగా తనను తాను మలచుకుంటూ నార్త్ బ్యూటీలకు ఏమాత్రం తీసిపోని విధంగా తన కెరీర్‌ను కొనసాగిస్తోంది. ఆమె రేంజ్‌కు తగ్గట్టుగానే మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది.. మోడ్రన్ కల్చర్‌తో నిరంతరం హైలెట్ అవుతూనే ఉంది.. ఆమె ఫ్యాషన్, పాత్రల ఎంపికలు ఆమె మరింత ఇంకాస్త ముందుకు తీసుకెళ్తున్నాయని అంటున్నారు. తాజాగా ఈ భామ కొత్త డిజైన్‌లో ఇన్‌స్టాలోకి వచ్చేసింది. షోల్డర్‌లెస్ డిజైనర్‌లో మెరిసి పోయింది. కుర్చీలో కూర్చొని ఫొటోలకు ఫోజు లిచ్చింది.. అంతేకాదు టాప్ బ్లాక్ పీస్ ధరించి కుర్రాలను మైకంలో పడేసిందనే కామెంట్లు విన్పిస్తున్నాయి..



# 'గీతాంజలి మళ్లీ వచ్చింది' పెద్ద హిట్ అవ్వాలి..

అందాల నటి అంజలి టైటిల్ పాత్రలోనటిస్తున్న హారర్ ఎంటర్‌టైనర్ గీతాంజలి మళ్లీ వచ్చింది.. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయం అందుకున్న 'గీతాంజలి' చిత్రానికి ఇది సీక్వెల్‌గా రాబోతోంది.. కోన ఫిల్మ్స్ కార్పొరేషన్,ఎంవివి సినిమాస్ బ్యానర్లపై కోన వెంకట్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శివ తుర్లపాటి ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో టీజర్‌ను విడుదల చేశారు. వేడుకలో దర్శకుడు బుచ్చిబాబు, బాబీ, గోపీచంద్‌మలినేని, హీరో శ్రీ విష్ణు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ, కోన వెంకట్‌గారితో గత ఏడాది నుంచి పనిచేస్తున్నానని అన్నారు. త్వరలో ఆయనతో ఓ చిత్రాన్ని చేస్తున్నట్టు తెలిపారు.. కాగా గీతాంజలి మళ్లీ వచ్చింది.. చిత్రం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంజలిగారు యాభై సినిమాలు చేయటం అంటే మామూలు విషయం కాదన్నారు. ఓ తెలుగు గమ్మాయి ఇన్ని సినిమాలు చేస్తూ సక్సెస్ సాధించటం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ అంజలి మాట్లాడుతూ, ఈచిత్రం తనకు చాలా ప్రత్యేకమన్నారు. ఇది నాకు 50వ సినిమా అని తెలిపారు. నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది అని అన్నారు. ఈచిత్రం మరింత ఎక్కువగా నవ్విస్తుందని, భయపెడు




తుందన్నారు.. ప్రేక్షకులు థియేటర్లలో మంచి అనుభూతి పొందుతారని తెలిపారు. దర్శకుడు శివకు మంచి భవిష్యత్ ఉందన్నారు.. కార్యక్రమంలో కోన వెంకట్, దర్శకుడు శివ తుర్లపాటి, బుచ్చిబాబు, దర్శకుడు బాబీ, గోపీచంద్ మలినేని, సత్యం రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

vaartha.com



# నిర్మాతగా సక్సెస్ ఆనందంలో బాలీవుడ్ బ్యూటీ


బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ నిర్మాతగా రాణిస్తున్న సంగతి విదితమే.. గత ఏడాది డార్లింగ్స్‌తో నిర్మాతగా పరిచయమైంది.. ఆలియా తొలి ప్రయత్నంతోనే సక్సెస్ అందుకుంది.. నెట్‌ప్లిక్స్‌లో రిలీజ్ అయిన చిత్రానికి మంచి స్పందన వచ్చింది.. తాజాగా వెబ్‌సిరీస్ నిర్మాణంలో ఆలియా సక్సెస్‌ను సొంతం చేసుకుంది.. అమెజాన్‌తో కలిసి అమ్ముడు పోచర్ అనే వెబ్‌సిరీస్ నిర్మించింది.. గత ఫిబ్రవరి 23న ఈసిరీస్ అన్నిభాషల్లోనూ అమెజాన్‌లో అందుబాటులోకి వచ్చింది.. మంచి ఆదరణ పొందింది.. అంతేకాదు రిలీజ్ రోజునే ఇండియాలోనే అత్యధికంగా వీక్షించిన సిరీస్‌గా రికార్డు క్రిమేట్ చేసింది.. ఈసందర్భంగా ఆలియాభట్ సోషల్ మీడియా వేదికగా సంతోషం వ్యక్తం చేసింది.. మంచి




స్పందన ఎంతో ఆనందాన్నిస్తోందని చెప్పింది.. ఇది చూడరు వారు తప్పకుండా చూడాలని కోరింది.. మంచి కంటెంట్‌ను ఎపుడూ ప్రేక్షకులు ఆదరిస్తారు అనే విషయం మరోసారి నా విషయంలోనూ రుజువైందని తెలిపింది.. 2015 బ్యాక్‌డ్రాప్‌లో సాగే వెబ్‌సిరీస్ అని,,తండ్రి చేసినపాపాలకు పరిహారంగా అడవిలోని వన్యమృగాల్ని రక్షించాలనుకునే పాత్ర ఆకట్టుకుందని తెలిపింది. ఏనుగు దంతాల కోసం 18 ఏనుగుల్ని చంపేశారు..అన్న వార్త బయటకు రావటంతో మాల షాక్ అవుతుందని, ఇది మూల కథ అని, అక్కడ నుంచి కథ ఎలా సాగింది అన్నది ఆసక్తికరంగా ఉంటుందని చెప్పింది..

# కవర్‌పేజీ కెక్కిన 'ఆపరేషన్ వాలెంటైన్' జోడీ

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్.,. తాజా పాన్ ఇండియా మూవీ 'ఆపరేషన్ వాలెంటైన్' త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో తెరకెక్కిన ఈచిత్రం మార్చి1న ప్రేక్షకులను అలరించనుందని మేకర్స్ తెలిపారు.. ఈచిత్రంలో బాలీవుడ్ బ్యూటీ మానుషీ చిల్లర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ లో వరుణ్‌తేజ్ బిజీగా ఉన్నారు.







ఎన్నడూలేని విధంగా ఈసినిమాను ఆయన ప్రమోట్ చేస్తున్నారు. ఇటీవల ముంబయిలో పలు ఇంటర్వ్యూలు కూడ ఇచ్చారాయన.. అంతేకాదు పుల్వామా ప్రాంతానికి వెళ్లి అమరులైన సిఆర్పీఎఫ్ జవాన్లకు వరుణ్ నివాళులర్పించారు.. ఇక ఇపుడు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా, తాజాగా వరుణ్‌తేజ్, మానుషిలు జోడీగా ప్రముఖ మ్యాగజైన్ కవర్‌పేజీపై దర్శనమివ్వటం అభిమానుల్లో ఎంతో ఉత్సాహం నింపింది.. . ఆయా కవర్‌పేజీల ఫొటోలను మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. కవర్‌పేజీపై 'ఆపరేషన్ వాలెంటైన్' జోడీ మంత్రముగ్ధులను చేస్తోందంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈమూవీతో మానుషీ చిల్లర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుండగా, వరుణ్‌తేజ్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. పవర్ ఫుల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారి రుద్ర పాత్రలో వరుణ్ నటిస్తుండా, రాడార్ ఆఫీసర్ పాత్రలో మానుషి కనువిందు చేయనుంది. దర్శకుడు శక్తిప్రతాప్ సింగ్ హుడా తెరకెక్కించారు.. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది..

# 'క్రూ' టీజర్ రిలీజ్

విమానం హైజాగ్ కథతో ఎన్నో సినిమాలు వచ్చాయనే సంగతి తెలిసిందే.. వైమానిక సిబ్బంది ఇక్కట్లు, అల్లరి నేపథ్యంలో పూర్తిగా భిన్నంగా ఉండే సినిమా ఒకటి రాబోతోంది.. విమానంలో ప్రయాణికులతో కమ్యూనికేట్ చేస్తూ కీలకపాత్ర పోషించే ఓ అందగత్తె అయిన ఎయిర్‌హోస్టెస్‌ల కథ ఇది.. 'ది క్రూ' అనే టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది.. టబు, కరీనాకపూర్ ఖాన్, కృతిసనన్ ఇందులో ఎయిర్ హోస్టెస్‌లుగా కన్పించనున్నారు. కథలోకి వెళితే ముంబయికి చెందిన ముగ్గురు సాధారణ ఎయిర్‌హోస్టెస్‌లు తమ కలలను నిజం చేసుకోవటానికి ప్రయాణం మొదలెట్టాక ఏం జరిగింది? అనేది సినిమా.. ఊహించని దురదృష్టం వారిని వెంటాడినతర్వాత ఎలాంటి మలుపులు తిరిగిందో అనే విషయం ఈచిత్రం తెలియజేస్తుంది.. రాజేష్ కృష్ణన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం మార్చి 29న విడుదల కాబోతోంది.. మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. ఇది ఎంతో ఆకట్టుకుంటోంది. క్రూ చిత్రం పూర్తి వినోదాత్మకంగా ఉంటుందని తెలిపారు..



ఎయిర్ హోస్టెస్‌లుగా ఉన్న ముగ్గురు అందగత్తెలు ఎలాంటి అల్లరి చేశారని తెరపై అందంగా కన్పిస్తుందన్నారు. కేవలం టైటిల్‌తోనే ఈచిత్రంపై అంచనాలు పెంచేశారు.. టీజర్ మొత్తం నాన్ స్టాప్ కామెడీ అందిస్తోందని అన్నారు.అసంతృప్తిగా ఉన్న ముగ్గురు ఎయిర్ హోస్టెస్‌లుతమ జీవితాల్లో కొత్త ఎత్తులకు ఎదగాలను కుంటారు.. ఈ ముగ్గురులో యుక్తవయస్కురాలి పాత్రలో కృతి ఆడంబరాలకు వెళ్తుంది.. టబు ముగ్గురిలో పెద్ద అమ్మాయి.. చాలా తెలివైనది... పైగా ప్రశాంతంగా ఉంటుంది... కాగా కరీనా డ్రమిటిక్ గాళ్‌గా కన్పింస్తుంది. ఈ ముగ్గురూ విమాన సంస్థల నుంచి వస్తువులు దొంగిలిస్తుంటారు. ఈ చోరీలు బోలెడంత హాస్యాన్ని క్రియేట్ చేయనున్నాయి.. వీరి సరదా, గందరగోళం నుంచి హాస్యం పుట్టిస్తుంది.. అయితే అందంలో మాత్రం ఒకరికిఒకరు పోటీ పడుతుంటారు.. వీరి నటన గురించి చెప్పాలంటే ఏముంటుంది. ఈ ముగ్గురూ జాతీయ అవార్డులు పొందినవారే.. ప్రముఖ హాస్యనటుడు కపిల్‌శర్మ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నారు. బాలాజీ మోషన్ పిక్చర్స్, టిప్స్ అఫీషియల్, ఎఎఫ్‌కెసిఎన్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఇది పూర్తి వినోదాత్మకంగా ఉంటుందని థియేటర్లలో ప్రేక్షకులు హాయిగా నవ్వుకునేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# ఎస్ఎస్ఎంబీ 29...ప్రత్యేకాలు!

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తొలిపాన్ ఇండియా మూవీ కోసం కొన్ని నెలలుగా సన్నద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల జర్మనీలో ఇందుకు అవసరమైన ట్రైనింగ్‌ను కూడ పూర్తిచే శారట... త్వరలో సినిమాకు సంబంధించిన వర్క్ షాప్స్ కూడ స్టార్ట్ కానున్నాయని సమాచారం. ఈమేరకు ప్రముఖ దర్శ కుడు ఎస్ఎస్ రాజమౌళి సిద్ధం అవుతున్నారని తెలిసింది. నాలుగైదు నెలలుపాటు సాగే ఈ వర్క్‌షాప్‌లో మహేష్‌తో పాటు ఆయన కూతురు సితార కూడ



పాల్గొనుందని విశ్వసనీయ సమాచారం.. దీంతో సినిమాలో సితార కూడ నటిస్తుందా? అన్న హింట్ లీకైందని తెలుస్తోంది.. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగేలా రాజమౌళి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దబోతున్నారని టాక్ ఉంది.. అడ్వంచర్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఉంటుందని అంటున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ జానర్‌లో, పాన్ ఇండియాను దాటి పాన్ వరల్డ్‌నే షేక్ చేసేలా బిహైండ్ ఐడియాతో రంగంలోకి యూనిట్ దిగబోతోందని సమాచారం.. ఇదిలా ఉంటే సితార లాంచింగ్‌కు ఇదే మంచి సమయమని అభిమానులు ఒకింత భావిస్తున్నారు. సితార ఎంటీ విషయంపై పూర్తి క్లారిటీ కోసం వీరంతా వెయిట్ చేస్తున్నారు.

# నాని, సుజీత్ మూవీ అనౌన్స్‌మెంట్

వరుస హిట్స్‌తో దూసుకెళ్తున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం డివివి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్ పై రూపొందుతున్న 'సరిపో దా శనివారం' చిత్రంలో నటిస్తు న్నారు. నాని బర్త్‌డే స్పెషల్‌గా టీజర్‌ను విడుదలచేసిన ప్రొడక్షన్ హౌస్ మరో సర్‌ప్రైజ్ అందించింది.. నానిపుట్టినరోజున డబుల్ ట్రీట్‌ను అందిస్తూ బ్యానర్‌లో నాని 32ని ప్రకటించారు.. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మించనున్న కొత్త చిత్రానికి దర్శకుడు సుజీత్ దర్శకత్వం వహించ నున్నారు.. సరిపోదా శనివారం షూటింగ్ పూర్తయిన తర్వాత ఇది ఫ్లోర్స్ పైకి వెళ్లనుంది... ఇది సుజీత్ సినిమా. పవర్ తర్వాత లవర్ వస్తాడు.. నాని32అని నాని ట్వీట్ చేశారు.. అద్భుతమైన యాక్షన్ రైడ్‌గా రూపొందించబడిన ఈ చిత్రం కాన్సెప్ట్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు. ఒక హింసాత్మక వ్యక్తి అహింసాత్మకంగా మారినపుడు అతని ప్రపంచం తలక్రిందులుగా మారుతుంది.. ఇది సినిమా బేసిక్ లైన్ స్టోరీ, ఇది యూనిక్ , ఇంట్రెస్టింగా ఉంటుందని తెలిపారు. ఈచిత్రం 2025లో విడుదల కానుంది. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.



# శుభ్రతపై అవగాహన కల్పించడం..

**నెలసరి.. అమ్మాయి జీవితంలో సహజమైన ప్రక్రియ! కానీ దీనికారణంగా ఏటా 2 కోట్ల మందికిపైగా అమ్మాయిలు చదువు మానేస్తున్నారని తెలుసా? అపోహలు, సౌకర్యలేమి..** ఇలా దీనికి దారితీస్తున్న కారణాలు బోలెడు. దీన్ని మార్చాలన్న ఉద్దేశంతో తీసుకొచ్చిందే 'ఉజాస్'. అదిత్యా బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ప్రోగ్రామ్‌ని అద్వైతేషా బిర్లా మొదలుపెట్టాంది. దేశంలో నెలసరి ఆరోగ్యం. శుభ్రతపై అవగాహన కల్పించడం ఈ ప్రోగ్రామ్ ఉద్దేశం. దేశం నలు మూలలకీ ఈ సమాచారం చేరాలని 'ఉజాస్ మెన్‌స్ట్రువల్ హెల్‌నత ఎక్స్‌ప్రెస్'ని తీసుకొచ్చింది అద్వైతేష.



ఈ వ్యాను దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలు. 106 నగరాల్లో లక్ష కి.మీ ప్రయాణించనుంది. స్థానిక ఎన్‌జిఒలతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతోంది. ప్రజలకు అర్థమయ్యేలా నెలసరి. దానిపై కొనసాగుతున్న అపోహలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వగైరా అంశాల గురించి తెలియజేస్తున్నారు. ఉచిత శానిటరీ



న్యాప్కిన్లనూ అందిస్తున్నారు. ఇది వ్యాను కాదు. మార్పుకు పిలుపు. ఎందుకంటే నెలసరి నాలుగు రోజుల సమస్య కాదు. ఆ సమయంలో చేసే నిర్లక్ష్యం ఎన్నో అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఆ సమయంలో ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన జీవితం ప్రతి అమ్మాయి హక్కు. దాన్ని కల్పించే ప్రయత్నమే ఇది' అనేఅద్వైతేష.. శానిటరీ ప్యాడ్లను స్వయంగా తయారుచేయిస్తోంది. దీని కోసం పాతిక మంది ఆడవాళ్లకు ప్రత్యేక శిక్షణా ఇప్పించింది. వస్త్రంతో తయారైన వీటిని తిరిగివాడుకునేలా చూస్తోంది. ఆమె ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ !

# వివక్షను దాటి రక్షణ రంగంలో..



**అమ్మాయిలు రక్షణ రంగంలో అడుగుపెట్టి.. త్రివిధ దళాల్లో తమ సత్తా చాటుతున్నారు. కదనరంగంలో కర్తవ్య నిర్వహణలో ముందుకు సాగుతున్నారు. తవ ుద్దైన యుద్ధ విన్యాసాలతో, శత్రుదేశాలపై గర్జిస్తున్నారు.** మొన్న కర్తవ్యపథ్‌లో ప్రతిభచాటిన ఈ వీరనారీమణులు.. ఇప్పుడు సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరుగుతోన్న వరల్డ్ డిఫెన్స్ షో-2024లో తమ శక్తిని ప్రపంచానికి చాటనున్నారు. దేశ రక్షణలో మహిళలు మగవారికి ఏ మాత్రం తీసిపోరని చాటి చెప్పే సందర్భాలెన్నో ఇటీవలి కాలంలో ఆవిష్కృతమవుతూనే ఉన్నాయి. తాజాగా సౌదీ అరేబియా రాజధాని రియాద్ ఇందుకు వేదిక అయ్యింది. ఈ మధ్య జరిగిన వరల్డ్ డిఫెన్స్ షోలో ఇండియా తరఫున ఆరత వైమానిక దళానికి చెందిన స్క్వాడ్రన్ లీడర్ భావనాకాంత్, ఆర్మీకి చెందిన కల్నల్ పొనుంగ్ డోమింగ్, నేవీ లెఫ్టినెంట్ అన్ను ప్రకాష్‌లు పాల్గొంటున్నారు. రక్షణ రంగలో వస్తోన్న మార్పులనూ, విజ్ఞానాన్నీ, కొత్త ఆలోచనల్నీ, సామర్థ్యాలను అన్వేషించడానికి ఉన్న దారుల్నీ ఇక్కడ చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి పలు దేశాల అత్యున్నత స్థాయి సైనికాధిపతులు, ప్రభుత్వో అధికారులు, రక్షణ రంగంలోని కీలక విభాగాధికారులు హాజరు కానున్నారు.

**యుద్ధవిమానాలు నడిపేస్తూ...**2016లో భారత వైమానిక దళంలో ఫైటర్ ఫైలట్‌గా చేరిన మొదటి ముగ్గురు మహిళల్లో భావనాకాంత్ ఒకరు. బిహార్‌లోని దర్భంగా జిల్లా బెగుసురాయ్ ఆమె స్వస్థలం. మధ్యతరగతి కుటుంబం. ఖోఖో, బ్యాడ్మింటన్‌ల్లో ప్రతిభ చూపుతోన్న ఆమెను చూసి అంతా క్రీడాకారిణి అవుతుందనుకున్నారు. కానీ, సవాళ్లను సాధించడమంటే ఇష్టమున్న భావన ఫైలట్ కావాలని కలలు కన్నారు. 2014లో ఇంజినీరింగ్ పూర్తిచేసి కొన్నాళ్లు ఓ ఎంఎన్‌సి కంపెనీలో చేరారు. తర్వాత తన లక్ష్యం దిశగా అడుగులు వేస్తూ ఎఎఫ్‌సిఎటి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి హైదరాబాద్ లోని ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో శిక్షణలో చేరారు. కఠోర దశలన్నీ అవలీలగా దాటేసి 2017లో ఫైటర్ స్క్వాడ్రన్‌లో చేరారు. అంబాలా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి మిగ్ 21 బైసన్ యుద్ధ విమానాన్ని 1400 గంటల పాటు ఒక్కరే నడిపి రికార్డు సృష్టించారు. ప్రస్తుతం భావన ఐఎఫ్‌కు చెందిన సుఖోయ్ ఎస్‌యూ-30 ఫ్లీట్‌లో ఫైలట్‌గా పనిచేస్తున్నారు. నేడు జరిగే చర్చల్లో రక్షణ రంగంలో లింగ వైవిధ్యం, మహిళల ప్రాతినిధ్యం వంటి విషయాలతో పాటు కంబాట్ ఏవియేషన్‌లో లింగ భేదాన్ని తగ్గించడంలో భారతవైమానిక దళ కృషిని వివరించనున్నారు.

**ఇంజినీరింగ్‌అద్భుతాలు చేస్తూ...**

పొనుంగ్ డోమింగ్‌ది అరుణాచల్‌ప్రదేశ్. భారతసైన్యంలో కల్నల్ స్థాయి పదోన్నతి అందుకున్న ఆ రాష్ట్ర మొదటి మహిళాధికారి. 2008లో భారతసైన్యంలో లెఫ్టినెంట్‌గా నియమితులయ్యారామె. నాలుగున్నరేళ్లలోనే మేజనర్ స్థాయికి ఎదిగారు. 2014లో డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో యునైటెడ్ నేషన్స్ పిస్ కీపింగ్ ఫోర్స్ మిషన్‌లో పనిచేశారు. 2019లో లెఫ్టినెంట్ కల్నల్ స్థాయికి పదోన్నతి పొందారు. పొనుంగ్ మహారాష్ట్రలోని వాల్ చంద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుంచి సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆర్మీలో చేరక ముందు కొంత కాలం ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేశారు. ఆమె నాయకత్వం వహిస్తోన్న యూనిట్ ప్రస్తుతం లాద్దాఖ్‌లోని డెమ్‌చోక్ సెక్టార్‌లో హై ఆల్టిట్యూడ్ రోడ్‌ని నిర్మిస్తోంది. దీనిద్వారా సుదూర ఔట్‌పోస్టుల్లో ఒకటైన పుక్చేకు కనెక్టివిటీని అందించనున్నారు. ఇది అతి సున్నితమైన ప్రాంతంలో వాస్తవ నియంత్రణ రేఖకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. అంతేకాదు, తూర్పు లద్దాఖ్‌లోని ఎల్‌ఎసి సమీపంలో ఉన్న అధునాతన ల్యాండింగ్ గ్రౌండ్‌ను యుద్ధ కార్యకలాపాలకోసం పూర్తి స్థాయిలో అప్‌గ్రేడ్ చేసే కీలక ప్రాజెక్టుకు కూడా నాయకత్వం వహిస్తున్నారు. ఈ కార్యనరకమంలో సైనిక కార్యకలాపాల్లో మౌలిక సదునాయాల అభివృద్ధి, ఇంజినీరింగ్ పోషించే కీలకపాత్ర వంటి విషయాలను ఈ సమావేశాల్లో ప్రస్తావించనున్నారు.

**యుద్ధనౌకలో సేవలందిస్తూ...** ఇక అన్ను ప్రకాష్ నావికావైమానిక కార్యకలాపాల అబ్జర్వర్. ఐఎన్‌ఎస్ కొచ్చి అనే ఫ్రంట్ లైన్ డిస్ట్రాయర్‌లో పనిచేస్తోన్న మొదటి మహిళాధికారుల్లో ఒకరు. భారతనౌకాదళంలో యుద్ధనౌకలో సేవలందిస్తోనన మహిళల ప్రాతినిధ్యం, దేశ సముద్ర రక్షణ సామర్థ్యాల గురించి ఇక్కడ చర్చించనున్నారు.

**చెలి చిట్కా**

❍. మజ్జిగపై పేరిననీళ్లను వృథాగా పారపోయకుండా చపాతీల పిండిలో పోసి కలపండి. రుచిగా ఉంటాయి.

❍. మైదాపిండికీ గోధుమపిండికీ పురుగుపట్టకుండా ఉండాలంటే నాలుగు చెమ్చాల ఉప్పును శుభ్రమైన బట్టలో మూటకట్టి పిండి డబ్బాలో వేయండి.

# నేలపై కూర్చోవడంలో ప్రయోజనాలు



తినేటప్పుడూ, టివి చూసేటప్పుడూ కుర్చీల మీదో, మంచాలమీదో కూర్చుని తినేస్తుంటారు. గంటల తరబడి సోఫాలపై వాలిపోతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో వెన్ను, నడుము, తుంటిలో నొప్పి వంటివి తలెత్తుతాయి. అదే సమయంలో నేలమీద కూర్చోవడం వల్ల బోలెడు ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటంటే..

★. నేలమీద కూర్చొని తినడం వల్ల.. ముందుకు వంగి తినాల్సి వస్తుంది. అలా చేసే క్రమంలో పొట్ట కండరాలు కదులుంటాయి. దీనివల్ల జీర్ణ ప్రక్రియ సజావుగా సాగడానికి సాయపడే రసాలు విడుదలవుతాయి.

★. గంటల తరబడి సోఫాల్లో కూర్చోవద్దు. ఆ అలవాటుని మానుకోలేకపోతుంటే గోడవారగా చాపవేసి కింద కూర్చుని వీపుని నిటారుగా ఉంచి, కాళ్లను చాచండి. దీనివల్ల నడుము కండరాలు బలపడతాయి. తరచూ కింద నుంచి లేవడం, కూర్చోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు తగ్గుతుంది. ఆకలి అదుపులో ఉంటుంది. అలసట, శరీర బలహీనతలూ తగ్గుతాయి.

★. నేలమీద పద్మాసనంలో కూర్చోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. నడుము చుట్టూ ఉన్న కండరాల నొప్పి తగ్గుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేయటం వల్ల మిమ్మల్ని మీరు దృఢంగా మార్చుకోవచ్చు.

# అన్నంతో దోసె

**తయారీకి కావల్సినవి :...** అన్నం - 2 కప్పులు, పుల్లని పెరుగు, రవ్వ, గోధుమపిండి- 1 కప్పు చొప్పున ఉప్పు-రుచికి సరిపడా, వంటసోడా - 1 టీస్పూన్, నీళ్లు - తగినన్ని.



**తయారీ :** ముందుగా మిక్సీలో అన్నం, పెరుగు వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. అనంతరం అందులో రవ్వ, గోధుమపిండి, వంటసోడా ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని, కొద్దిగా నీళ్లు పోసుకుని.. ఒక బౌల్లోకి తీసుకోవాలి. తర్వాత తగినంత ఉప్పువేసుకుని బాగా కలుపుకొని దోసెల్లా వేసుకోవాలి. అభిరుచిని బట్టి ఉల్లిపాయముక్కలు, క్యారెట్ తురుము వంటివి వేసుకుని గార్నిష్ చేసుకోవచ్చు.

# ముచ్చటైన వంకాయ రూపాలు





వంకాయలు చూడచక్కటి రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి. ఇక రుచి గురించి చెప్పాల్సిందేముంది. అద్భుతమే. అందుకే శాకాహారుల్లో చాలామందికి నచ్చే కూర ఇది. అంత ముచ్చటైన వంకాయలకు..చీమ నుంచి పెంగ్విన్ వరకూ అనేక రూపాలిచ్చేశారు. భలే ఉన్నాయి కదూ!







# మెనోపాజ్ దశలో బరువు..



**చాలామంది మహిళలు మెనోపాజ్ దశలో బరువు పెరగడం సహజం. శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల స్థాయులు తగ్గిపోవడం, వయసు పెరిగే కొద్దీ కండరాల దారుఢ్యం తగ్గి.. శరీరంలో కొవ్వు పేరుకుపోవడం మొదలైన కారణాలే ఈ సమస్యకు కారణమవుతా యంటున్నారు నిపుణులు. అలాగే వయసు పైబడే కొద్దీ శరీరంల జీవక్రియల రేటు మందగించడం వల్ల క్యాలరీలు కరిగించే శక్తి కూడా రోజు రోజుకీ క్షీణిస్తుంది. అయినప్పఇకీ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరైన ఆహార నియమాలు పాటించడం.. వంటి వాటి వల్ల బరువు తగ్గే అవకాశం ఉంది. ఈ క్రమంలో మెనోపాజ్ దశలో బరువు తగ్గాలంగే ఎలంటి విషయాలు దృష్టిలో ఉంచుకోవాలో తెలుసుకుందాం..**

**సమతులాహారం..** మెనోపాజ్ దశలోకి చేరిన మహిళలు బరువు పెరగకుండా ఉండాంటే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడంతో పాటు సమతులాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. దీనికోసం తాజా పండ్లు, కూరగాయలు, వంటి పోషకాలు ఎక్కువగా లభించే ఆహార పదార్థాల్ని తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే సంబంధత నిపుణులను సంప్రదించి వాళ్ల సలహా మేరకు ఆహారంలో మార్పులు చేసుకుంటే మెరుగైన ఫలితాలు పొందచ్చు.





**వ్యాయామం...** వయసు పైబడే కొద్దీ రకరకాల ఆరోగ్య సమస్యలతోసపాటు బరువు పెరగడం కూడా ఒక పెద్ద సమస్యగా మారుతుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలోకి చేరిన మహిళల విషయంలో పెరిగే బరువుతో పాటు పలు అనారోగ్యాలూ వేధిస్తాయి. వీటి నుంచి విముక్తి పొందాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఓ మార్గం. ఇంట్లో రోజువారీ పనులతో పాటు ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయడం, నిపుణుల సలహాతో జిమ్‌లో చేరడం, పలు వ్యాయామాలు చేయడం అవసరం. దీనివల్ల బరువు తగ్గడం మాత్రమే కాదు.. ఆరోగ్య సమస్యలకూ చెక్ పెట్టచ్చు.

**ఒత్తిడి నుంచి విముక్తికి ...** మెనోపాజ్ దశలో చాలామందికి ఎదురయ్యే రకరకాల ఒత్తిళ్ల వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. ఫలితంగా ఈ సమస్యలు బరువు పెరగడానికి దారితీస్తాయి. మరి దీన్నుంచి విముక్తి పొందాలంటే మెడిటేషన్, యోగా.. వంటి శిక్షణ తరగతుల్లో చేరడం ఉత్తమం. దీనివల్ల అటు ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత సొంతమవుతుంది. ఇటు రాత్రుళ్లు నిద్ర కూడా బాగా పడుతుంది. ఫలితంగా బరువు తగ్గచ్చు.

**సంకోచం వద్దు...** కొంతమంది మహిళలు కొన్ని రకాల ఆరోగ్య సమస్యల గురించి డాక్టర్ వద్ద చెప్పడానికి వెనకాడుతుంటారు. మెనోపాజ్ తర్వాత వచ్చే సమస్యల విషయంలోనూ అలాగే చేస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. మీ సమస్యలన్నింటినీ ఎటాంటి సంకోచం లేకుండా చెప్పగలిగినప్పుడే, ఒకవేళ ఈ దశలో అవసరమైతే.. హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ బ్యాలన్సింగ్ థెరపీ.. లాంటి చికిత్సల గుఇరంచి వైద్యులు సూచించే అవకశం ఉటుంది. ఆయా చికిత్సల వల్ల కూడా మెనోపాజ్ దశలో బరువు పెరగడాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

# దయాస్వరూపిణి



కోల్‌కత్తా సమీపంలోని ఆ ఊరు కరవుకాటకాలతో విలవిల్లాడు తోంది. గ్రామస్థుల ఆకలి బాధలు చూసి పల్లెలోని రామచంద్రముఖర్జీ, శ్యామసుందరీదేవి దంపతులు చలించి పోయారు. రామభక్తులైన వాళ్లిద్దరూ తమకు పండిన ధాన్యంతో అన్నార్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. వేడివేడిగా పులగం వండి కుటుంబసభ్యులతో కలసి వడ్డించసాగారు. గ్రామస్థులు ఆవురావురుమంటూ విస్తళ్ల వద్దకు వచ్చారు. ఆకలితో నకనకలాడుతూ ఉండటంతో పులగం వడ్డించిన వెంటనే గబగబా తినబోయారు. కానీ అది చాలా వేడిగా ఉండటంతో తినటం ఇబ్బందిగా ఉంది. వాళ్ల పరిస్థితిని రామచంద్ర పదేళ్ల కూతురు దూరం నుంచి గమనించింది. పరుగున లోనికెళ్లి విసనకర్ర తెచ్చి, పదార్థాలు చల్లబడేందుకు విసరసాగింది. అది చూసి అంతా ఉద్విగ్రతకు లోనయ్యారు. చిన్ననాటి నుంచే ఇలా తన మాతృ హృదయాన్ని, కరుణాంతరంగాన్ని ఆవిష్కరించిన ఆ దయామయి మరెవరో కాదు. రామకృష్ణపరమహంస ధర్మపత్ని, రామకృష్ణ సంఘజనని అయిన శారదాదేవి. పరుల కష్టాన్ని తన కష్టంగా భావించి పరితపించే సానుభూతి ఆధ్యాత్మిక జీవనానికి ప్రథమ అర్హత అని పసివయసులోనే నిరూపించారామె. తదనంతర కాలంలో ఆమె అన్నపూర్ణాదేవి అయ్యారు. పరమహంస శిష్యుల క్షుద్బాధనే కాదు. ఆధ్యాత్మిక పిపాసను కూడా తీర్చారు. స్థాయీ భేదం లేకుండా అందరూ శారదాదేవి మాతృప్రేమను ఆస్వాదించినవారే! ఎందరో విదేశీయులు కూడా ఆ ప్రేమమూర్తికి ప్రియశిష్యులయ్యారు. ఎవరు తనను ఆశ్రయించినా నీకొక అమ్మ ఉండని గుర్తుంచుకో! అమ్మను నేనుండగా.. ఇక భయమెందుకు? మంచివాళ్లే కాదు, తెలిసీ తెలియక చెడు నడత నడిచినవాళ్లు కూడా నా బిడ్డలే. పిల్లవాడు బట్టల్ని మురికి చేసుకుంటే. తల్లి దూరం పెడుతుందా? అంటూ అమిత ఆదరణతో అందరికీ సాంత్వననిచ్చేవారు. అందుకే రామకృష్ణ పరమహంస ప్రత్యక్ష శిష్యుడు స్వామి అభేదానంద శారదాదేవిని. శరణన్న ఆర్తుల దుఃఖాలను ఉపశమింపజేసే తల్లి, యోగీంద్రుడైన రామకృష్ణులతో పూజలందుకున్న జగజ్జనని, యుగధర్మాన్ని ఆవిష్కరించిన తల్లి, భక్తి విజ్ఞానాలను ప్రసాదించే దయాస్వరూపిణి అయిన శారదాదేవికి నిత్యం నమస్కరిస్తున్నాను అంటూ కీర్తించారు.

ఆధ్యాత్మికం

# చర్మ సంరక్షణకు బొగ్గు పొడి

**చర్మాన్ని సంరక్షించే మాస్క్ ! బొగ్గు పొడితో (యాక్టివేటెడ్ చార్‌కోల్) తయారుచేసిన కొన్ని పూతలు చర్మాన్ని తాజాగా ఉంచు తాయంటు న్నారు నిపుణులు.**



◆ కాలమేదైనా చాలామందిని జిడ్డు చర్మం ఇబ్బంది పెడుతుంటుంది. ఇలాంటి వారు యాక్టివేటెడ్ చార్‌కోల్‌తో తయారుచేసిన మాస్క్ క్లెన్సర్‌ని వాడితే అతిగా విడుదలయ్యే నూనెలు తొగిపోతాయి. చర్మం మృదువుగానూ మారుతుంది. అలాగే ఈ మాస్క్ క్లెన్సర్ చర్మం సహజ నూనెల్ని కోల్పోకుండా చేస్తుంది.

◆. వాతావరణంలో ఉండే దుమ్మూ-ధూళి చర్మంపై చేరడం వల్ల స్వేద రంధ్రాలు మూసుకుపోయే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో కొద్ది బొగ్గుపొడి కలిసిన ఫేస్ మాస్క్ ఉపయోగిస్తే అది మృతకణాలను తొలగిస్తుంది. మురికి బయటకు వచ్చేలా చేస్తుంది. అయితే ఈ మాస్కులు వాడే విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల సలహా మేరకు చర్మతత్వాన్ని బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది.

# కుంగుబాటుని గుర్తించాలి !



వెనుక పడు తుంటారు. అలసట, ఇతరత్రా ఆందోళనలు అన్నీ **సాధారణమే అని కొట్టిపారేస్తుంటారు. కానీ, దీన్ని నియంత్రించకపోతే మరెన్నో అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు మానసిక నిపుణులు. మరి దీన్నెలా గుర్తించాలో తెలుసా?**

◆. ఒక్కోసారి కంటిమీదకు కనుకురాదు. వచ్చినా కలత నిద్రే. మరోసారి ఏడెనిమిది గంటలు నిద్రపోయాక కూడా అలసటగానే అనిపిస్తుంది. ఈ అలసట మనసునే కాదు.. శరీరాన్నీ ప్రభావితం చేస్తుంది. దాంతో ఒళ్లునొప్పులూ, తలనొప్పి వంటివి సహజంగానే ఇబ్బంది పెడతాయి. వీటికి ఒత్తిడీ, కుంగుబాటే కారణం కావొచ్చట. మరి ఇలాంటి లక్షణాలు తరచూ కనిపిస్తుంటే చికిత్స తీసుకోవడానికి వెనుకాడొద్దు!

◆ చిన్నచిన్న విషయాలు గుర్తుండవు. తెలియని దిగులు వెంటాడుతుంది. దేనిమీదా ఏకాగ్రత ఉండదు. అప్పటికప్పుడు భావోద్వేగాల్లో తీవ్ర మార్పులు కనిపిస్తాయి. చిన్న విషయానికే ఏడవడం, తీవ్రమైన కోపం, అపరాధభావం వంటివన్నీ కలగలపి కనిపిస్తుంటాయి.

◆. లైంగికవాంఛలు తగ్గడం కూడా కుంగుబాటు లక్షణమే. మెదడులోని అనేక విషయాలు అలజడి రేపడమే ఇందుకు కారణం. ఎక్కువ రోజులు భాగస్వామికి దూరంగా ఉండటానికి యత్నిస్తుంటే ఓసారి వైద్యులను సంప్రదించడమే మేలు.

వస్త్ర మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

Bharat tex 2024
Global Textile Expo
New Delhi | Feb 26-29

TEXTILES
FASHION
SUSTAINABILITY



భారత్‌దేశంలోని ప్రపంచస్థాయి అతి పెద్దదైన
మహా వస్త్ర పరిశ్రమ వేడుక

శుభ ప్రారంభోత్సవం

భారత్ టెక్స్ 2024

శ్రీ నరేంద్ర మోదీ గారిచే
గౌ॥ భారత ప్రధాని

26వ ఫిబ్రవరి, 2024 ఉ॥ 10: 30 గం॥

భారత్ మండపం, న్యూఢిల్లీ

10,000+ జౌళి పరిశ్రమ ఉత్పత్తులు
3,000+ విదేశీ కొనుగోలుదారులు
50+ సభా సమావేశాలు & చర్చా వేదికలు
3,500+ బ్రాండ్‌ల ప్రదర్శనల

భారత ప్రధాని దార్శనిక నాయకత్వంలో
పరివర్తనా పరిణామాలకు కొత్తచొరవలు

- PM మిత్రా పార్క్ పథకం క్రింద మౌళిక సదుపాయాల పటిష్టతతో రూ. 70,000 కోట్ల పెటుబడి ఆకర్షించి 20 లక్షల అదనపు ఉద్యోగాల కల్పన
- సమర్థ పథకం క్రింద 87% మహిళా లబ్ధిదారులకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉద్యోగ అవకాశాలు
- జాతీయ సాంకేతిక జౌళి పరిశ్రమ మిషన్- భారత దేశంలో వస్త్రపరిశ్రమ సాంకేతిక పటిష్టతకు రూ. 1,480 కోట్లు అంచనా వ్యయం
- నేతపనివారికి మరియు వృత్తి కళాకారులకు 65 లక్షల ఆధార్ ఆధారిత గుర్తింపు కార్డులు
- రాష్ట్ర మరియు కేంద్ర పన్నులు & లెవీలు రిబేటును (RoSCTL) మార్చి 2026 వరకు పొడిగింపు
- 2.5 లక్షల కొత్త ఉద్యోగాల కల్పనకు రూ. 25,000 కోట్లు పెట్టుబడి ఆకర్షించి M&MF మరియు టెక్నికల్ టెక్స్టైల్స్ పురోగతికి ఉత్పత్తి సంధాన ప్రోత్సాహక పథకం (PLI)

DD న్యూస్ పై ప్రత్యక్ష ప్రసారం

జౌళి ఉత్పత్తుల ఎగుమతి పురోభివృద్ధి మండలి యొక్క సమాక్య (EPCs)

ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు QR స్కాన్ చేయండి

cbc 05125/15/0029/2324


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.